UNIVERSAL LIBRARY
OU_204262
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 84·2/R19B Accession No. GT. 240

Author రంగారావు. N.

Title బాలభారతము: 1926.

This book should be returned on or before the date last marked below.

BALABHARATAM.

N. RANGA RAO,
RAJAHMUNDRY.

పీఠిక.

మనభాషయం దిదివఱకుం గల భారతసంగ్రహము లుం గొన్ని యతివ్యాప్తము లగుటవలనను గొన్ని తిసంగ్రహము లగుటవలనను యువజనులకంత హృదయ ంకములు గాకున్నవి. ఈలోపముం బాపందలంచి యీబా రతము రచించితిని.

శ్రీ మహాభారతము ప్రపంచమందు జనించిన యితిహా ములంనెల్ల వరిష్ఠమని పాశ్చాత్యులు గూడం నొప్పెదరు. నిం గవిత్రయమువారు తెనిఁగించి మిగుల మేలొనరించిరి. గ్రంథమునందుం గొంతం జవిఁగలిగింప దీనం బ్రయత్నించి ి.

ఈగ్రంథమంతయుం దుదముట్టవిని యందందుం జాఱిన షపదముల సూచించి నన్నానందింపం జేసినందులకు నా గ్రవర్యులు జనమంచి వేంకట్రామయ్యగారి కెంతయుం గృ ఁడను.

ఇన్నీసుపేట
రాజమహేంద్రవరము
28-5-1922

ఇట్లు
బుధజనవిధేయుండు
ధేరం వేంకటాచలపతిగారు బి. ఏ. ఎల్. టి.

ధుభి జ్యేష్ఠశు ౨ ఆదిత్య.

పాలించెను. ఆకారణముననె మనదేశము నేఁడును భరతఖండ మనుచున్నారు మఱియు భరతునివంశమును వర్ణించిన లోకో త్తరగ్రంథమునకు మహాభారతమని పేరు పైనఁ జెప్పినవారలే కాక మఱియును నేకు లిందప్రసిద్ధులు దపశ్శాలురునగుభూ పాలు రీవంశమునఁ బుట్టిరి.

ఇట్టిభరతవంశమునందు, శంతనుఁడను నొకానొక రాజు కలఁడు. మహిమయందాతఁడుఁ దనపూర్వులకుఁ దీసిపోవు వాఁడు కాఁడు. ఒకనాఁడాతఁడు గంగాతీరమున విహరించుచుం డెను. గంగయు మానవస్త్రీరూపమున నచ్చటకు వచ్చెను. రా జాయసమానలావణ్యరాశినిఁ గాంచి, మోహపరవశుఁడ య్యెను. గంగయు శంతనుఁజూచి యనురాగముఁ బొందెను. ఇటు లఁ బరస్పరము ననురాగభరితులైనవారలు గాంధర్వవిధాన మున వివాహము చేసికొనిరి. వారి కెనమండుగురు కుమారులు జన్మించిరి. ఎంతమందిపుట్టిననేమి ? తుదకు వారి కడగొట్టు కొడుకు భీష్ముఁడనువాఁడుమాత్రము మిగిలెను. అతఁడు బహు బలశాలి యయ్యెను. ధర్మశాస్త్రములు వేదములు బాగుగ నభ్యసించెను. పరశురాముని సేవించి యతనియొద్ద ధనుర్వేద ముఁజెప్పుకొనెను. యౌవనమునాఁటికి భీష్మునకుఁ జాలి వహాఁ డొకఁడు లేఁడని ప్రజలు చెప్పుకొనిరి.

ఇటులుండ శంతనునకు బ్రియమభార్యలోకాంతరగతయై నందుకు మరలవివాహమాడవలయునని కోరికకలిగెను. దాశ రాజునకు సత్యవతియనుకొమార్తె యుండెను. ఆమెమిగుల సౌం

సత్యవతి. ఆమెఁ బెండ్లాడఁదలఁచి శంతనుఁ డామెజనకునకుఁ దనయభిప్రాయ మెఱిఁగించెను. అంత దాశరాజు "రాజా ! మీరు చెప్పినది మంచిమాటయె మీతో సంబంధముఁ జేయుట కన్న మాకు గౌరవముఁ గలదా. ఐననొకటి చెప్పెదను. మీకు భీష్ముఁడు పెద్దకొడుకు కలఁడు. రాజ్యము వానికిఁ బోవును. నామనుమ లాతని నాశ్రయించి బ్రతుకవలసివచ్చును. ఇది నాకిష్టము లేదు" అని చెప్పెను. శంతనునికోరిక నెరవేఱదయ్యెను. మనోవిచారమున నాతఁడు నానాటికి దిగనారుచుండెను. తండ్రిహృదయవ్యథ భీష్ముఁడు గ్రహించి దాశరాజుం బిలిచి పెద్దలసమక్షమున "నాజనకునిహితముఁగోరి నేను రాజ్యము వదలుకొనుచున్నాను. నాకు సంతానముగలుగక యుండునట్లు శాశ్వతబ్రహ్మచర్యము చేసెదను. కావున దాశరాజా ! సత్యవతిని మాజనకులకు వివాహముచేయు" మని చెప్పెను. దాశరాజును బెంగవదలి కూఁతుని శంతనునకిచ్చెను. శంతనుఁడు కుమారుని యౌదార్యమునకు మెచ్చి "నాయనా! నీకు స్వచ్ఛందమరణముకలుగును. నీయిష్టము లేనిదె నిన్నెవ్వరుఁ జంపలేరు" అని వరమిచ్చెను.

సత్యవతికిఁ జిత్రాంగద విచిత్రవీర్యు లనునిద్దఱుపుత్రులు గలిగిరి. చిత్రాంగదుఁడు చిన్నతనముననె కాలధర్మమునొందె నందున శంతనునితఱువాత విచిత్రవీర్యుఁడు రాజయ్యెను.

భీష్ముఁడు తనతమ్మునకు తిలోకవైభవము నడపుచుండెను. భీష్మునివలన రాజులందఱు బెదరి విచిత్రవీర్యునితో స్నేహముచేసిరి. కాశీరాజు తనకూఁతులకు స్వయంవరము

పాలించెను. ఆకారణమునను మనదేశము నేఁడును భరతఖండ మనుచున్నారు మఱియు భరతునివంశమును వర్ణించిన లోకో త్తరగ్రంథమునకు మహాభారతమని పేరు వైనఁ జెప్పినవారలే కాక మఱియునేకు లింద్రప్రదార్థులుఁ దపశ్శాలురునగుభూ పాలు రీవంశమునఁ బుట్టిరి.

ఇట్టిభరతవంశమునందు, శంతనుఁడను నొకానొక రాజు కలఁడు. మహిమయందాతఁడుఁ దనపూర్వులకుఁ దీసిపోవు వాఁడు కాఁడు. ఒకనాఁడాతఁడు గంగాతీరమున విహారించుచుం డెను. గంగయు మానవస్త్రీరూపమున నచ్చటికి వచ్చెను. రా జాయసమానలావణ్యరాశినిఁ గాంచి, మోహపరవశుఁడ య్యెను. గంగయు శంతనుఁజూచి యనురాగముఁ బొందెను. ఇటు లఁ బరస్పరము ననురాగభరితులైనవారలు గాంధర్వవిధాన మున వివాహము చేసికొనిరి. వారి కెనమండుగురు కుమారులు జన్మించిరి. ఎంతమందిపుట్టిన నేమి? తుదకు వారి కడగొట్టు కొడుకు భీష్ముఁడనువాఁడుమాత్రము మిగిలెను. అతఁడు బహు బలశాలి యయ్యెను. ధర్మశాస్త్రములు వేదములు బాగుగ నభ్యసించెను. పరశురాముని సేవించి యతనియొద్ద ధనుర్వేద ముఁ జెప్పుకొనెను. యావనమునాఁటికి భీష్మునకుఁ జాలి వహాఁ డొకఁడు లేఁడని ప్రజలు చెప్పుకొనిరి.

ఇటులుండ శంతనునకు బ్రథమభార్యలోకాంతరగతయై నందుకు మరలవివాహమాడవలయునని కోరికకలిగెను. దాశ రాజునకు సత్యవతియనుకొమార్తె యుండెను. ఆమెమిగుల సౌం

దత్యవతి. ఆమెఁ బెండ్లాడఁదలఁచి శంతనుఁడా మెజనకునకుఁ దనయభిప్రాయ మెఱిఁగించెను. అంత దాశరాజు "రాజా! మీరు చెప్పునది మంచిమాటయె మీతో సంబంధముఁ జేయుట కన్న మాకుగౌరవముఁగలదా. ఐననొకటి చెప్పెదను. మీకు భీష్ముడు పెద్దకొడుకుకలఁడు. రాజ్యము వానికిఁబోవును. నామనుమ లాతని నాశ్రయించి బ్రతుకవలసివచ్చును. ఇది నాకిష్ట ములేదు" అని చెప్పెను. శంతనునికోరిక నెరవేఱదయ్యెను. మనోవిచారమున నాతఁడు నానాటికి దిగనారుచుండెను. తండ్రిహృదయవ్యథ భీష్ముడు గ్రహించి దాశరాజుం బిలిచి పెద్దలసమక్షమున "నాజనకునిహితముఁగోరి నేను రాజ్యము వదలుకొనుచున్నాను. నాకు సంతానముగలుగక యుండునట్లు శాశ్వతబ్రహ్మచర్యము చేసెదను. కావున దాశరాజా! సత్యవతిని మాజనకులకు వివాహముచేయు" మని చెప్పెను. దాశరాజును బెంగవదలి కూఁతునిచ్చి శంతనునకిచ్చెను. శంతనుఁడు కుమారుని ఔదార్యమునకు మెచ్చి "నాయనా! నీకు స్వచ్ఛందమరణముకలుగును. నీయిష్టము లేనిదె నిన్నెవ్వరుఁ జంపలేరు" అని వరమిచ్చెను.

సత్యవతికిఁ జిత్రాంగద విచిత్రవీర్యు లనునిద్దఱుపుత్రులు గలిగిరి. చిత్రాంగదుఁడు చిన్నతనముననె కాలధర్మమునొందె నందున శంతనునితరువాత విచిత్రవీర్యుఁడు రాజయ్యెను.

భీష్ముఁడు తనతమ్మునకతిలోకమైన భవము నడపుచుండెను. భీష్మునివలన రాజులందఱు బెదరి విచిత్రవీర్యునితో స్నేహముచేసిరి. కాశీరాజు తనకూఁతులకు స్వయంవరము

చాటింప భీష్ముఁడును బోయి రాజులందఱుఁ జూచుచుండ నం బికాంబాలిక యను కన్యకలను రథముపై నెక్కించుకొని యడ్డమువచ్చిన రాజులనందఱ నోర్చి తెచ్చి విచిత్రవీర్యునకు వివాహముచేసెను.

అంబికాంబాలికలు బహుసౌందర్యవతులు. విచిత్రవీ ర్యుఁడు వారియందమున మోహపరవశుఁడై రాజ్యముమఱచి వారలతో నుద్యానవనములందును, నదీతీరములందును విహ రించుచుండెను. ఆశౌల్యమువలన నతనిశరీరము దుర్బలమై యనతికాలమున నాతఁడుమృతినొందెను. ఆహా! భరతవంశ మున కెట్టిగతిపట్టినది! భీష్ముఁడు శాశ్వతబ్రహ్మచర్యవ్రతముఁ బూనెఁగదా! విచిత్రవీర్యునకు సంతతిలేదు. చిరప్రఖ్యాతమగు నాచంద్రవంశ మంతమగునటుల దోఁచెను. అప్పుడు సత్యవతి భీష్మునిఁబిలిచి "తండ్రీ! నేనొకమాటచెప్పెద వినుము. దేవర న్యాయమున నీమఱఁదండ్రయందు సంతానముఁగలిగింపుము. ఇది ధర్మశాస్త్రము లొప్పినపద్ధతి" యనెను. భీష్ముఁడు తల్లి చెప్పినను బ్రహ్మచర్యవ్రతమును జెఱపికొననిష్టపడక "తల్లీ యటులుగాదు. ఉత్తమ క్షత్రియక్షేత్రములందు బ్రాహ్మ ణులవలనఁబుట్టి వంశకరులైన రాజులనేకులుగలరు.

"క. కావునని యుతాత్ముఁ జగ
త్పావను ధర్మస్వరూపు బ్రాహ్మణుఁ బడయం
గావలయువాఁడు సంతతిఁ
గావించు విచిత్రవీర్యు క్షేత్రములన్."

అని చెప్పెను సత్యవతియు నిదియె యుక్తమని తలఁచి వేదములను విభాగించిన మేధాశాలియు, సకలధర్మార్థవేదియు మునిశ్రేష్ఠుఁడునగు వ్యాసునిఁ బిలిపించి తనయభిప్రాయము కోడండ్రతోఁ జెప్పెను. అందుఁ బెద్దదియగు నంబిక మునీశ్వరుని జడలు, బిరుసుగడ్డము నారబట్టలుఁ జూచి భయపడి కనులుమూసికొని యాతనిదగ్గఱకుఁబోయెను. అందుచే నామెకుఁ బుట్టినకుమారుఁడు గ్రుడ్డివాఁడయ్యెను. సత్యవతి మిగుల విచారించి యంబాలికను నియోగింప నామెయు ఋషిమొగమును జూచి తెల్లఁబోయెను. అందుచే దానికి జనించిన పుత్రుఁడు పాండురోగివలెఁ దెల్లనై యుండెను. సత్యవతి దుఃఖించి యంబికను మరల ఋషిదగ్గఱకుఁ బొమ్మనెను. అందుల కామె యిష్టపడక తనదాసినలంకరించిపంపెను. దానికి విదురుఁడను నొకకుమారుఁడు పుట్టెను. అంబికాకుమారునకు ధృతరాష్ట్రుఁడనియు, నంబాలికాసూనునకుఁ బాండుఁడనియు నామకరణమొనరించిరి. వ్యాసుఁడును "వీరు ధర్మవేత్తలును, శౌర్యవంతులు నీతివిశారదులగుదురు. ఈకుమారుల బాగుగ రక్షింపుఁడని" నియమించి తనతపోవనమునకుఁ బోయెను. నాఁటినుండియు వ్యాసునకీవంశమున నభిమానము కుదిరెను.

రెండవప్రకరణము.

పాండవజననము.

పాండుధృతరాష్ట్రులు పెద్దవారగువఱకు భీష్ముఁడే పరిపాలనఁ జేయుచుండెను. అతనిరాచఱికమున దేశము సుభిక్షముగ నుండెను. ప్రజలును సుఖముగ నుండిరి. వాస్తవమునకు భీష్మునిఁబోలిన నీతిశాలి లేఁడు. న్యాయపరుఁడును లేఁడు.

ఇటులుండ రాజకుమారులకు యౌవనము వచ్చెను. వారికి వివాహముఁ జేయవలయు నని భీష్ముఁ డాలోచించు చుండెను. గాంధారదేశాధీశుఁడగు సుబలునకు గుణవతియగు నొక కూఁతురు గలదు. దానిం దెచ్చి ధృతరాష్ట్రున కాతఁడు వివాహము చేసెను. మఱియు నామెతోఁ బుట్టువులగు మఱి పదిమందికన్యల నొకముహూర్తమున నే యాతని కిచ్చి పెండ్లి చేసిరి. రెండవవాఁడగు పాండువునకు వివాహమునకుఁ దగిన సంబంధమునకై నిరీక్షించుచుండఁ గుంతిభోజుఁ డనురాజు తన కుమారికి స్వయంవరము చాటించెను. కుంతిభోజునకుఁ గొమార్తెలు లేనందున యాదవరాజగుశూరసేనుని కూఁతు నాతఁడు పెంచికొనెను. ఈస్వయంవర మామెదే. ఆమె పేరు కుంతి. ఆకన్యను స్వయంవరసమయమున నంబికాం బాలికలఁ దెచ్చినటులె తెచ్చి భీష్ముఁడు పాండునకుఁ బెండ్లి

చేసెను. ఈవివాహ మైనతరువాతఁ బాండురాజు మద్రరాజు కుమారి మాద్రి యనుదాని నింకొక తెనుఁ గూడఁ బెండ్లియాడెను. ధృతరాష్ట్రుడు పెద్దవాఁడైనను జాత్యంధుఁ డగుట వలన రాజ్యార్హుఁడు కాకపోయెను. కావునఁ బాండుఁడు రాజయ్యెను. అయిన నతనికి సోదరునందుఁ గల యభిమానముచేఁ బాలనమంతయు ధృతరాష్ట్రుని పేరనె చేయుచుండెను. మఱియు,

"చ. వినుతియశుండు పాండునృపవీరుఁడు దిగ్విజయంబుఁ జేసి వెం
పునఁ గొనివచ్చి యిచ్చినయపూర్వమహాధనరాశి పేర్మి వా
రనివిభవంబుతోడ ధృతరాష్ట్రుఁడు సేసె శతాశ్వమేధముల్
దనరఁగ భూమిదేవులకు దక్షిణ లిచ్చి యథోచితంబుగన్."

ఆ పాండురాజొకనాఁడు వేటకుఁ బోయెను. వానితోఁ గుంతియు మాద్రియు వెళ్ళిరి. పాప మా రాజరణ్యమంతయుఁ దిరిగెను. కాని యొక్క మృగమైన వానికిఁ జిక్కినది కాదు. తుదకొకచోట విహరించుచున్న మృగమిథునముఁ జూచి దానిపైఁ దన బాణము వదలెను. ఆశరము తాఁకినతోడ నవి నేలఁ గూలెను. పాండురాజును వానిం గొనిపోవఁ దలఁచి దగ్గఱకుఁ జనినంత నందు మగలేడి మనుష్యవాక్యములతో నిట్లనెను. రాజా! మేము మునిదంపతులము. మృగములవలె సంచరింపఁ గుతూహలము కలిగి యిటు లుంటిమి. రాజులకు మృగములను వేటాడి చంపుట న్యాయమె యైనను సుఖప

రవశత నున్న వానిఁ జంపకు. ఇట్టి యధర్మముఁ జేసితివి కావున నీవునుఁ గామాతానవమాగను మైనపుడు చచ్చెదవని శపించి ప్రాణములు వదలెను.

ఎంతపని జరిగినది! నిష్కారణము ప్రాణినధమైనది. అందును మునిదంపతులు! పాండురాజునకుఁ బ్రాణము నొచ్చెను. ఇంత మహాపాపముచేసి రాజ్యమేలుట యేల? సర్వభోగములను వదలి యాతఁడు బ్రాహ్మణులతోఁ గలసి తప మొనరింప నెంచెను. అతనిభార్యలును సమస్తభూషణము లుజ్జగించి నారచీరలుగట్టి తమపతి ననుసరించిరి. ఈసమాచార ము భీష్మవిదుర ధృతరాష్ట్రులకుఁ దెలియఁజేసి పాండురాజును భార్యలు నుత్తరాభిముఖులై నడచిరి. క్రమక్రమముగ వారు హిమాలయము దాటి గంధ దనమును వదలి మఱియు నావల శతశృంగమునకుఁ బోయిరి.

శతశృంగమున నున్న సమయమునందు భూపతికి సం తానము లేకపోయె నను విచారము పుట్టెను. తుదకాతఁడు కుంతిం బిలిచి 'దేవీ! సంతానము లేనివారలకుఁ బితలోణము తీరదు. అందుచే ముక్తి లేదు. నావలన సంతానము కలు గదుకదా. కావున, నీవు దేవరన్యాయమునఁ గుమారులఁ బడయు' మని నియమించెను. కుంతి యందులకు సమ్మతింపక 'నాథా! యాదవముఖ్యుఁ డగు వసుదేవుని చెలియలనై మీకుభార్యనై పరునకు సంతానముఁ గనుటకు నాకిష్టము

లేదు. దేవతల నారాధించి వారలవలన వరములు పొంది సంతతిఁ గనెదననెను. అటులనె యామెయు యమునివలన యుధిష్ఠిరుఁడును, వాయుదేవునివలన భీముఁడు, నింద్రునిచే నర్జునుఁడుఁ గలిగిరి. మాద్రి యశ్వినులఁ బ్రార్థింప నకులసహదేవులు పుట్టిరి. పాండురాజు తపోవనమునకుఁ జనిన వెనుక ధృతరాష్ట్రుఁడు రాజుగా దేశము భీష్ముఁడు పాలించుచుండెను. ధృతరాష్ట్రునకును భీముఁడు పుట్టిననాఁడె యొకకుమారుఁడు జనించెను. వానిపేరు దుర్యోధనుఁడు. అటుపైనా యంధనృపతికి మఱి తొంబదితొమ్మండ్రు కుమారులు నొక కొమార్తెయుఁ బుట్టిరి.

ఇటులుండ నట శతశృంగమున నొకసంవత్సరము పాండురాజు బ్రాహ్మణసంతర్పణము చేయఁదలఁచెను. కుంతియు నాప్రయత్నమున నుండెను. అప్పుడు వసంతకాలము భృంగగీతములతోఁ గోయిల కూతలతో శీతలవాతపోతములతో వనమంతయు నూతనజీవముతోఁ గలకలలాడుచుండెను. మాద్రియు సుందరపుష్పమంజరుల నలంకరించుకొని యతనిఁ జేరవనుండెను. నాఁడు పాండురాజునకు మాద్రియందమ్ము డెందము గదలించెను. ఆమెను మొదట వివాహసమయమున గాంచినప్పటి యనురాగము కొంత యుప్పొంగి యాతఁడు తటాలున లేచి యామెను ముట్టుకొనెను. మాద్రి భయపడి «నాథా ! వలదు వలదు మునిశాపము" అని యతని

చెను. అంతలో నాతఁడు నేలఁ గూలెను. ఇఁక నేమున్నది!
పాండురాజు చనిపోయెను !

కుంతియు బ్రాహ్మణులును వచ్చి మిగుల శోకించిరి. మాద్రి సహగమనమునకు సిద్ధమయ్యెను. కుంతియుఁ బతి ననుగమింపఁబోవ ఋషులు "తల్లీ ! నీ వీతలంపుమానుము! నీవు పోయిన బిడ్డలఁ జూచువా రెవరు?" అని వారించిరి.

మూఁడవప్రకరణము.

హాస్తినాపురవాసము.

శతశృంగమునఁ దపస్సు చేయుచున్న మునులకందఱకుఁ బాండుభూపాలునియందు విశేషమగు తాత్పర్యము కలదు. మహారాజైనను భోగములవిడచి తమతోఁబాటు వనమునందు నివసించిన యాతనియందు వారికి గౌరవముండుట న్యాయమే కదా. మఱియు నాతఁడు చనిపోయినందునఁ దమయనురాగ మంతయు నతని నందనులయందుఁ జేర్చిరి. వారికి విద్యాబుద్ధులు గఱపిరి. ఉపనయనము చేసిరి. వేదాధ్యయనము చేయుంచిరి. పాండవులందఱఁ బెద్దవాఁడగు యుధిష్ఠిరునకుఁ బదునాఱు వత్సరములు వచ్చెను. ఇఁక వీరిని హాస్తినాపురమునకుఁ గొనిపోయి బంధువుల కొప్పగించుటయె మంచిదని తలంచి వారు కుమారులను గుంతిని దోడ్కొని ధృతరాష్ట్రుని మందిరమునకు వచ్చిరి.

అప్పు డాభూసురులు పాండవుల జన్మప్రకారమును పాండుభూవరునిర్యాణమును ధృతరాష్ట్రునకుఁ దెలియఁజెప్పి కుమారుల సంరక్షించుకొన నాజ్ఞాపించి తమ యాశ్రమము లకుఁ జనిరి.

ధృతరాష్ట్రునికుమారులును పెద్దవారగుచుండిరి. దుర్యోధనుఁడు పదునైదుసంవత్సరముల వయస్సుగలవాఁ డయ్యెను. అప్పటికే వానిచర్యలవలన భీష్ముఁడు విదురుఁడు మొదలగువారు వానిని గంటకముగాఁ గొనుచుండిరి.

కుంతియుఁ బాండవులును వచ్చిరని తెలిసి వ్యాసుఁడు వారిని జూడవచ్చెను, ఆసమయమున నామునిసత్తముఁడు సత్యవతింగాంచి “యమ్మా! దుర్యోధనుఁడు దమ్ములు మిగుల దుర్మతులు. పాండవులును వచ్చిరి. గృహకలహములు నింకఁ బెరుగును. మీరిఁక నాశ్రమవాసము చేయవచ్చు” నని చెప్పెను. సత్యవతి యామాటను విని యాతనితోఁ దపోవన మునకరిగెను. అంబికయు నంబాలికయు వారి వెంట నేఁగిరి. ధృతరాష్ట్రుఁడు తనకుమారులను బాండునందనులను జూచి మహానందమునఁ గాలముఁ గడపుచుండెను. వారలకు రాజోచితవిద్యలఁ జెప్పించుచుండెను. భరద్వాజమహర్షి కుమారుఁడగు ద్రోణాచార్యుఁడు బాలుర కస్త్రశస్త్రసాధనములు తెలుపుచుండెను. కౌరవకుమారులతోఁ బాటుగ భరతఖండమందలి నృపనందనులనేకులు వచ్చి ద్రోణుని చెంతఁ జదువుచుండిరి. పాండుకుమారులు నానాఁటికి విద్యాభ్యాసంగమున నద్వితీయులగు

చుండిరి. అదియుఁగాక యాటలయందు సైతము దుర్యోధనాది ధార్తరాష్ట్రులు వారిసాటి గాకుండిరి ఇదియంతయుఁ జూడఁ జూడ దుర్యోధను చిత్తము వ్యాకులమగుచుండెను. అందును భీముఁడనిన నాతనికి నసూయ చాలఁ బెరుగుచుండెను.

ఎట్లయిన భీముని జంపవలయునని యాతఁడు ప్రయత్నించెను కాలుసేతులుఁ గట్టించి గంగలోఁ బడవైచెను. పాములఁ దెప్పించి కఱపించెను. విష మన్నమునఁ గలిపి పెట్టించెను. ఎన్ని చేసిన నవి వ్యర్థములయ్యెను. నీటిలోఁ బడవేయించినపుడు కట్టుత్రాళ్లు త్రెంచుకొని వాఁడీఁదుకొని వచ్చెను. పాములు వాని చర్మమునైన గీఱలేకపోయెను. విషము జీర్ణమయ్యెను! ఇఁక నేమి చేయఁగలఁడు.

ఉత్తముఁడును గుణములుఁ జూచుకొనుచుఁ జనుచుండెను. అతని విద్యాగ్రహణశక్తియు, బుద్ధితీక్ష్ణతయుఁ ద్రోణుఁడు చాల సంతోషించి వానినిఁ దనప్రియశిష్యునిఁ జేసికొనియెను. కొలఁది కాలములోనె సృపసాదనులందుఁ బురందరనందనునితో సమానుఁ డగు విలుకాఁడు లేఁడనిపించెను.

ద్రోణుఁడు తనశిష్యుల విద్యాప్రభావము పెద్దలకుఁ జూపవలయునని కుతూహలము పుట్టి తనకోరిక ధృతరాష్ట్రునితోఁ జెప్పెను. ధృతరాష్ట్రుఁడును సంతోషించెను. కుమారుల యస్త్రవిద్యాప్రకటనమునకుఁ దగునట్టుల పెద్దరంగస్థలము సిద్ధము చేయించెను. అందుఁజూడవచ్చిన వారలకు స్థలము నంతఃపురజనులకు ప్రత్యేక భాగమును మంత్రిహిత బాంధవులు

పవేష్టింపననుకూలముగు మంచములను నిర్మించిరి. తోరణములుగట్టిరి. పూవులు చల్లిరి. భవనమున నందందు కనకకందుకములు వ్రేలఁగట్టిరి.

అంత నొకశుభదినమున "నేఁడు కుమారుల శస్త్రవిద్యానైపుణ్యము చూపెదరని" నగరమునఁ జాటించిరి. ఆనాఁడు రంగప్రదేశమంతయు జనులతో నిండియుండెను. భీష్మాదివృద్ధులు మంత్రులుఁ దమతమ తావులఁ గూర్చుండిరి. ధృతరాష్ట్రుఁడు గాంధారితో సింహాసనమునధిష్ఠించెను. అంతఃపురకాంతలు వచ్చి తమప్రత్యేకపార్శ్వముల నిలిచిరి. కుంతియుఁ దన కుమారుల విద్యాప్రదర్శనకుఁ జూడవచ్చెను. ద్రోణుఁడు తన శిష్యులతో వచ్చి రంగమధ్యమున నిలిచి యొకని వెనుక నొకనిఁ బంపి వారినొక్కొక్క శస్త్రవిశేషమునఁ బ్రదర్శనము గావింప నాజ్ఞాపించుచుండెను. ఆ విధమున రాజకుమారులు కొందఱు కత్తితోను గొందఱు గదలతోడను గొందఱు విండ్లతోడను శస్త్రప్రయోగములు చూపించిరి. కొందఱు మల్లయుద్ధమున నేర్పు చూపించిరి. రాజకుమారులందఱు నేగిన వెనుక నర్జునుఁడు రంగమధ్యమునకు వచ్చెను. ముందుగా ద్రోణునకు నమస్కరించి పిమ్మటఁ బెద్దల యనుమతిఁబడసి యాతఁడు శరలాఘవముఁ జూపమొదలుపెట్టెను. బహుశరముల నొక లక్ష్యముఁగొట్టుటయు నొక్క పర్యాయమె యనేకబాణములు బహులక్ష్యములయందుఁ బ్రయోగించుటయు మొదలగు చిత్రముల నాతఁడు చూపించెను.

మఱియు నాతనియస్త్రముల మహిమవలన రంగమందలి జను లకంధకారమును నాయంధకారము తొలఁగి మిఱుమిట్లు గొలుపు వెలుఁగును, వెలుఁగును మఱుఁగుపఱచు మేఘములును, మేఘములనుఁ జెదరఁగొట్టు ఝంఝానిలముఁ గానిపించుచు రంగమంతయుఁ జిత్రపరంపరలచే దరంగితమగుచుండెను.

ద్రోణుని శిష్యులలోఁ గర్ణుఁ డను సూతసుతుఁడొకఁ డుగలఁడు. వానినందఱు సూతపుత్త్రుఁ డనుకొనిరి. నిజముగ వాఁడు రాజకుమారుఁడె. కుంతీదేవి వివాహమునకుఁ బూర్వము చిన్నతనమునఁ దెలియక తనకొక కుమారునిమ్మని సూర్యునిఁ బ్రార్థించెను. ఆమె కోర్కెం దీర్ప సూర్యుఁ డంతరిక్షమునుండి దిగివచ్చి యామెకొక కుమారు ననుగ్రహించె. కన్యకకుఁ గుమారుఁడు కలిగెనని సజ్జనులపహసింతురను భయమున నాబాలునామె యొక గంపలో నుంచి గంగలో వదలెను. ప్రవాహమునఁ గొట్టుకొని పోవుచున్న యాగంపనొక సూతుఁడు తీసి యందలి పిల్లవానినింటికిఁ దెచ్చి పెంచికొనెను. ఈరహస్య మెవరికిఁ దెలియక కర్ణుఁడు శూద్రుఁడని చెప్పుకొనుచుందురు. కర్ణుఁడును ద్రోణాచార్యుఁడు తనకస్త్రోపదేశము చేయుననినందునఁ బరశురాము నాశ్రయించి ధనుర్వేదము నభ్యసించెను. వాఁ డిప్పుడువచ్చి రంగమున నిలిచి యర్జునా! నీవే గొప్పవాఁడవనుకొకుము నీవు చూపిన చిత్రములు కొన్ని మేమును జూపఁగల' మని యధిక్షేపించి యర్జునుని ద్వంద్వయుద్ధమునకుఁ బిలిచెను. అప్పుడు భీష్మాదిగురువృద్ధు "లర్జునుఁడు క్షత్రియుఁడు. నీకులగోత్రములు తెలియనిదే నీతోఁ ద్వంద్వయుద్ధము చేయఁ"డనిరి.

కర్ణునిఁ జూచినతోడనే దుర్యోధనునకుఁ బ్రాణములు లేచివచ్చెను. వీనితో స్నేహము చేసిన నర్జునుని నెదిరింపవచ్చునుగదా! అంత దుర్యోధనుఁడు లేచి "కర్ణుఁడు మహాపరాక్రమశాలి. అందుచే రాజతుల్యుఁడు. అదియుఁగాక వీనికంగరాజ్యమిచ్చి రాజుఁ జేసితి" నని యప్పుడే జలము దెప్పించి వానికంగరాజ్యాభిషేకము చేసెను. కుమారునకుఁ బ్రాపించిన వైభవమునకు సంతోషము పట్టఁజాలక సూతుఁడు పరుగెత్తి వచ్చి కర్ణుని గౌఁగిలించుకొనెను. అప్పుడు భీముఁడు నవ్వుచు "నీకులమిప్పుడు తెలిసినది. చబుకుపట్టి రథముతోలఁదగిన వాఁడవు నీవు! నీకంగరాజ్యమేమి" యనెను. ఆమాటలువిని కర్ణుఁడు సమాధానము చెప్పఁజాలక నిట్టూర్పువిడిచి నిలుచుండెను. అందుపై దుర్యోధనుఁడడ్డమువచ్చి "భీమసేన! నీవిటులనవచ్చునా! గొప్పవారల జన్మము నేటులడఁగనుఁ జెప్పఁగలమా? ద్రోణాచార్యుని జన్మమెట్టిది? మీ యన్నదమ్ముల జన్మమెట్టిది?" అని భీముని మందలించి కర్ణునిఁ దోడ్కొనిపోయెను. మఱునాఁడు ద్రోణుఁడు శిష్యులందఱఁ బిలిచి "కుమారులారా! మీకు విద్యాసమాప్తియైనది. నాగురుదక్షిణ యీయవలయును. పూర్వమొకానొకసమయమునఁ బాంచాలభూపాలుఁడగు ద్రుపదుఁడు నన్నవమానించి మాటలాడినాఁడు. వానిఁబట్టి తేవలయును. ఇదే నాకు దక్షిణ" యని చెప్పెను. ధార్తరాష్ట్రులందఱు దెల్లవోయి నిలుచుండిరి. అప్పుడర్జునుఁడు "నేను ద్రుపదునోడించి తెచ్చెద" నని చెప్పెను. తరువాతఁ గౌరవబలముతోఁ బాంచాలముపై దాడి

వెడలి యర్జునుఁడు ద్రుపదుని బంధించి ద్రోణునకొప్పగించెను. ద్రోణుఁడు ద్రుపదుఁజూచి "రాజా! యిప్పుడైన మేము మీ స్మరణకు వచ్చితిమా? గర్వముపనికిరా" దని బుద్ధిచెప్పి వదలి పెట్టెను. ద్రుపదుఁడు తన దేశమునకుఁబోయి ద్రోణుని జంపఁ గలిగిన కుమారునొకని నర్జునుని వివాహమాడఁగల కుమారి నొక్కతెను గోరి యజ్ఞము చేసెను. ఆహోమకుండము నందు నీలశ్యామ యగునొక సుందరియు సహజకవచకుండలు డగు నొక కుమారుఁడునుఁ బుట్టిరి. ఆ బాలికకుఁ గృష్ణయనియు బాలునకు ధృష్టద్యుమ్నుఁడనియుఁ బేర్లు వెట్టిరి.

ఇచ్చట హస్తినాపురమున భీష్ముఁడు విదురుఁడును ధృతరాష్ట్రునితో "రాజా! యుధిష్ఠిరుఁడు నీకుమారులందఱి లోఁ బెద్దవాఁడు; సుగుణవంతుఁడు. కావున నాతని యువరాజుఁ జేయుమనిరి" వారియాదేశమున నాతఁడు యుధిష్ఠిరునకు బట్టాభిషేకము చేసెను. దీనితో దుర్యోధనుని మనోవికారము దుర్భరమయ్యెను. తనదుఃఖముఁ బట్టజాలక వాఁడు తండ్రి యొద్దకుఁబోయి "నాయనా! నీవు వెనుకముందు లాలోచింపవు. పూర్వము పాండురాజు రాజ్యము చేసెను. ఇప్పుడు ధర్మజునకు యౌవరాజ్యాభిషేకము చేసినాఁడవు. దీనివలన పాండవులనినఁ బ్రజలకు ననురాగము గలుగును. వారలకుఁ బాండవులె రాజ్యము చేయవలయునని యుండును. మేమును మాసంతతివారును ముందుముందు రాజ్యహీనులమగుదుము. ముసలివారిమాటలు విని మోసపోతి" రనిచెను. ధృతరాష్ట్రుఁడు స్వ

గోడుకుమాటలు విని "తండ్రీ! నీవు చెప్పిన సంగతులె నేను నాలోచించుచున్నాను. పాండురాజునాయందుఁజాలభక్తిగలవాఁడు. వాని కుమారునకు యౌవరాజ్యాభిషేకము చేసినమనిష వలనుగాదన లేక పోతిని. ఇప్పుడేమి చేయవలయు" ననెను. దుర్యోధనుఁడును దండ్రి త్రోవకు వచ్చుచున్నాఁడని తెలిసికొని "ఏమియులేదు. కుంతిని గుమారులను గొంతకాలము వారణావతమునకుఁ బంపుము. వారినచ్చట బ్రాహ్మణసంతర్పణలతో నుత్సవములతోఁ గాలక్షేపముచేసి కొంతకాలముండి రమ్మనుమని చెప్పెను. ధృతరాష్ట్రుఁడు నటులె చేసెదనని చెప్పి వానిని బంపెను.

పిమ్మట నాయంధభూపతి కుంతిం బాండవులనుఁ బిలిచి వారిని వారణావతమునఁ గొంతకాలముండి రమ్మనిచెప్పెను దుర్యోధనుఁ డింతలో వారణావతిసౌందర్యమును నచ్చటనున్న విశ్వేశ్వరు మాహాత్మ్యమునుఁ గుంతికిఁ గుమారులకు వర్ణించిచెప్పటకై కొందఱ నియమించెను. వారివర్ణనల విని కుంతియుఁ గుమారు లదివఱకె వారణావత సందర్శనాభిలాషనుండిరి.

ఫాల్గుణశుద్ధాష్టమినాఁటికిఁ బాండవులు వారణావతమునకు వచ్చెదరని యచటఁ బ్రకటించిరి. వారికొఱ కొకదివ్యభవనముఁ గట్టవలయునని పురోచనుఁడను నొకశిల్పకారుని నియమించిరి. వాఁడు వారణావతమునకుఁ బోవనున్న సమయమున దుర్యోధనుఁడు వానిని బిలిపించి "పురోచనా!

నాకు నీకంటె విశ్వసనీయుఁ డింకొకఁడు లేఁడు. నీకు నే నపారధన మిచ్చెదను. నీవు గట్టునిల్లు లక్కయు, నూనెయు గలిపి పూతఁబెట్టినదారువున గట్టుము. సమయముఁ గని పెట్టి పాండవు లాయింటిలోఁ జచ్చునట్లుగ జేసితివేని నీకు లాభము గలుగకపో దని చెప్పి పంపెను. పురోచనుఁడును దుర్యోధనునిమాటమనమున నుంచుకొని వారణావతమునకుఁబోయి చక్కని నిగనిగలాడు చేవపలకలతో నతిసుందరముగ మందిరము నిర్మించెను. బల్లలన్నియు లక్కపూతఁ బెట్టెను.

పాండవుల ప్రయాణసన్నాహావసరము లందు దుర్యోధనుఁ డతికుతూహలముగఁ బనిచేసెను. విదురుఁ డది చూచి యోహో! ఇది యంతయు నీతితంత్రమువలె నున్నదనుకొనెను. ప్రయాణదినము వచ్చెను. పాండవులు సిద్ధముగ నుండిరి. బంధువు లందఱడగ్గఱ సెలవుతీసికొని రథము లెక్కిరి. పురజనులందఱు వారినిర్గమునకు విచారించుచుఁ గొంతదూరము సాగనంపి మరలివచ్చిరి. విదురుఁడు ధర్మజునితోఁ "గొంతదవ్వరిగి నేను పోయివచ్చెద. ధృతరాష్ట్రుఁ డీవిధమునఁ బ్రియము గనిపింప మిమ్మంపుచున్నను ముందుముందు మీకపకారము చేయును. విషాగ్నుల విషయమున నేమఱక యుండు"డని చెప్పి పోయెను.

పాండవులు వారణావతమునకుఁ బోయి యొకసుముహూర్తమున నూతనగృహప్రవేశము చేసిరి. యుధిష్ఠిరుఁ డిల్లంతయుఁ బరీక్షించి చూచి తన తమ్మునితో "భీమసేనా

ఇల్లంతయు లక్కతోడను గట్టితోడను గట్టియున్నది. నూనె వాసన వేయుచున్నది. విదురుని మాటలుగూడ నీయర్థమునే సూచించుచున్నవి. ఇది మనలను మోసముచేయుటకుఁ గట్టించినటులున్నది" యని చెప్పెను. భీముఁ డది విని యటులైనఁ దక్షణమే పురోచనుఁ జంపి యిల్లుగాల్చి హస్తినాపురమునకు వెళ్ళెదమనెను. యుధిష్ఠిరుఁడు చాలఁ దెలివిగలవాఁడు. మనము తొందరపడరాదు. ఇది తెలిసిన భీష్మవిదురులకుఁ గోపము వచ్చును. కులప్రళయముఁ గలుగును. మనము జాగరూకులమై యుండుట మంచిదని చెప్పెను. లాక్షాగృహమునకుఁ జెంత నాయుధాగారము గలదు. పురోచనుఁడు తనపరివారముతో నందు నివసించుచుండెను

ఇచ్చట హస్తినాపురమున విదురుఁడు పాండవులనే తనమనస్సునఁ బెట్టుకొని దుర్యోధనువర్తనమంతయు మెలకువగాఁ దెలిసికొనుచుఁ గనిపెట్టుచుండెను. పురోచనునకు దుర్యోధనునకు నుత్తరప్రత్యుత్తరములు నడచుచుండెను. శ్రావణబహుళచతుర్దశినాఁడు పాండవులు నిద్రించుసమయముఁ జూచి లక్కయిల్లు తగులబెట్టవలయునని దుర్యోధనుఁడు వానికిఁ దెలియఁబఱచెను. విదురుఁడు నిది చారులవలన గ్రహించి యొకఖనకునిఁ బాండవులదగ్గఱకుఁ బంపెను. పాండవులిది యెఱుఁగక పగలు నిత్యసంతర్పణములు రాత్రుల నుత్సవములు చేయుచుఁ గాలక్షేపము చేయుచుండిరి.

విదురుఁడుపంపన ఖనకుఁడువచ్చి యుధిష్ఠిరునకుఁ దాను వచ్చినకారణము చెప్పి యాతనిసేవకునివలె నింటనుండెను. పగలంతయు నింటిపనులుచేయుచు రాత్రియింటిమధ్యభాగము నుండి యాసమీపమునన్న యడవిలోనికి వచ్చులాగున నొకసురంగము త్రవ్వుచుండెను. కృష్ణచతుర్దశినాటికి సురంగముఁ బూర్తియయ్యెను.

నాఁడు వాడుకచొప్పున నె సాయంకాలమునఁ బ్రాహ్మణులు భోజనములుచేయుచుండిరి. రాత్రి పొద్దుపోవుదనుక హరికథాకాలక్షేపమయ్యెను. అప్పుడు పురోచనుఁ డాయుధాగారమున నేమియునెఱుఁగనట్లు నిద్రించెను. లక్కయింటివాకిట దాసియు దానికుమారులు నైదుగురుఁ బరుండిరి. అందఱును బాగుగ నిద్దురపట్టినతరువాత భీముఁడు పురోచనుని లోన నుంచి యాయుధాగారము మూసి దానినంటించెను. పిమ్మట వేగముగావచ్చి తల్లిని సోదరులను సురంగములోనికిఁ బంపి లక్కయిల్లంటించిఁ ఖనకునకుఁ దమక్షేమముఁ దెల్పి తానునుఁ జనెను. పాపము! పురోచనుఁ డెప్పుడో యేవో చేయుదమనుకొనెను. సురంగామార్గమునఁ బాండవు లాసమీపారణ్యముఁ జేరి గంగానదిదాఁటి దక్షిణముగఁ బోయిరి. పురోచనుఁ డచ్చెను లక్కయింట నిద్రించుచున్న దాసియుదానిపుత్రులైదుగురును గాలిరి.

మఱునాఁడుపురవాసులులేచి చూచునంత లక్కయిల్లు గాలియుండెను, అందఱిబూదిబరికింపఁ గాలిన్నవారు లాఱు

కనఁబడెను. అదిచూచి కుంతియుఁ గుమారులు నందుఁ జచ్చిరని వారనుకొనిరి. ఇదంతయు ధృతరాష్ట్రుఁడొనరించెననితలచిరి. అతనిని శపించిరి, పాండవుల గుణములు స్తుతించిరి, అయినను నిజమెంత కాలము దాఁగును? క్రమక్రమముగా నీపని దుర్యోధనుఁడు చేయించెనని తెలియవచ్చెను. పిమ్మటఁ బురవాసులు కొందఱు పాండవులను గుంతియుఁ జనిపోయిరని ధృతరాష్ట్రునకుఁ దెలియఁజేసిరి. ఆవృద్ధరాజదివిని మిగుల విలపించెను.

"ఉ. బాధితశత్రువర్గులగు పాండుకుమారుల దుఃఖవార్త మ
ర్యాధముఁడైన సౌబల దినాధపసూనులయొద్దనప్డు దు
ర్యోధనులాదిగాఁగ సుతులున్నసభన్ విని దుఃఖితాత్ముఁడై
యాధృతరాష్ట్రుఁ డావలఁబిసల్లఁబడెఁ వివిధప్రలాపుఁడై."

గాంధారి మొదలుగాఁగల దేవీజనుల యాక్రందనధ్వనుల నంతఃపురమంతయు సంక్షోభించెను. భీష్మాదిహితబంధువులు మిక్కిలి దుఃఖించిరి. విదురుఁడును దెలియనివానివలె నందఱుఁగలసి కన్నీళ్లు విడిచెను. దుర్యోధనుఁడును వానిస్నేహితులును దమపూనికకొనసాగినదని మనోవికాసము చెందిరి.

Where ever you go
I am there.

నాల్గవ ప్రకరణము.

బక హిడింబులు.

గంగానదిదాఁటి పాండవులు దక్షిణముగఁ బోయిరి. పోవుకొలఁది నరణ్యము దట్టమయ్యెను. తరుశాఖలొండొంటితోనల్లుకొని పగలు సూర్యుఁడును, రాత్రి నక్షత్రములును గనిపింపకుండెను. క్రింద ముండ్లపొద లొత్తుగ నుండెను. కొంతదూర మేఁగునప్పటికందఱు నలసిపోయిరి. భీముఁ డప్పుడు వారినందఱఁ దన భుజములమీఁద నెక్కించుకొని నడవసాగెను. ఆరాత్రియంతయు, నడచి నడచి మఱునాఁటి సాయంకాలమునకు వారొక పెద్దమఱ్ఱిచెట్టు దగ్గఱకు వచ్చెను. అచ్చటఁ దల్లినిఁ దోబుట్టువులను దింపి కొంచెము సేపు నిలిచెను. మధ్యాహ్నమునుండియుఁ గుంతి దాహమనుచుండెను. ఆసమీపమున నెందైన నుదకము దొరకునేమో యని యంతఁ డామఱ్ఱిచెట్టెక్కి చూచెను. అటులఁ జూడగ నచ్చటకుఁ గొంచెము దూరమునఁ గొంగలు మొదలగు జలపక్షులు గనిపించినందున నందొక చెఱువుగలదని నిశ్చయించి నీళ్ళు తెచ్చుట కచ్చటకుఁ బోయెను. అతఁడు వెడలిన కొంచెము సేపటికి మార్గాయాసమున నలసియున్నందున నందఱు నచ్చటి యాకులపై నొఱగి గాఢముగ నిద్రించిరి. భీముఁడును చెఱువునకుఁ బోయి తామరాకులు దొన్నెలుకుట్టి వానిలో నీళ్ళు తెచ్చెను.

భీముఁడువచ్చి వారు నిద్రలేచువఱకు నిరీక్షించుచుం డెను. ఆవనమున హిడింబుఁడను నొకమానవాశనుఁడు కలఁడు. వాఁడుసమీపమున మనుష్యులున్నట్లు పసిపట్టి తిన్నఁగఁబోయి చూచిరమ్మని హిడి౦బియను తన చెలియలిఁబంపెను. అదియు వచ్చి నిద్రించుచున్న వారిని గాపాడుచున్న భీమునిఁ జూచెను. అది యిది వఱకెంత తిరిగినను వానివంటివానిఁ జూచియుండలేదు. వానిఁగని నంతనె యామెకాతనియందు ననురాగముగలిగెను. అది తన రాక్షసరూపమును వదలి, కామరూపకావున నందమగు మానవ భామినియై భీమునిసమీపించి తనహృదయ మతనికిఁ దేటపడ నిట్లనెను. ‘‘అయ్యా! యిది హిడింబునివనము. ఇచ్చటకెవ్వ రురారు. వచ్చినవారినందఱ నాతఁడు మ్రింగుచుండును. మీరు వచ్చిరని కనిపెట్టిచూచిరమ్మని నన్నుఁబంపినాఁడు. మిమ్ముఁ జూడ నాకనురాగము కలిగినది. నన్ను వివాహమయితిరేని మీ కుపకారము చేసెదను. భీముఁడు నవ్వి ‘‘చాలు నీమాటలు! నీయన్నకుజడిసి ప్రాణములుదక్కునని నిన్నుఁ బెండ్లాడదనా.

క. వినుబేల యెట్టికష్టుఁడుఁ
దనపురుషగుణంబు సెడఁగఁదల్లి నిఁ దోఁబు
ట్టినవారి విడిచి రాగం
బునఁజపలస్త్రీసుఖంబు వొందునె చెపుమా?’’

అని దానివిన్నపముఁ ద్రోసిపుచ్చెను అయినను నది మోహమున ‘‘ మాయన్నవచ్చుగావున మిమ్మందఱ నింకొక

చోటకుఁ దీసికొనిపోయెదను. నాయందు దయఁజూపుఁ" డని ప్రతిమాలుకొనెను.

అంతలో హిడింబుఁడును, దన చెల్లెలింతయాలస్యము చేసిన దేమి కారణమో యని వెదకికొనుచువచ్చి యది భీమునితో సరసములాడుచుండుటఁ జూచి కోపమున "ఓసీ! దుర్మార్గురాల! నిన్ను నేమిచేసెద" నని హుంకరించుచు భీముపైఁ బడెను. భీముఁడును వానితో మల్లయుద్ధమునకుఁ దలపడెను. వారిద్దఱుఁ బోరాడునప్పు డగుచప్పుడు లనఁ దనవారికి నిద్ర చెడునను భయమున భీముఁడా రాక్షసుని దూరముగ నీడ్చుకొనిపోయెను. తెల్లవాఱుజామునఁ గుంతియుఁ దక్కినవారును లేచిరి. ఓహో! వారి యాశ్చర్యమేమనవచ్చును. వారిముందఱ నప్సరసలాగున నున్న హిడింబికనఁబడెను. ఆమెయుఁ గుంతికి నమస్కరింప దనకును భీమునకు నడచిన వృత్తాంతమంతయుఁ జెప్పి కొంచెము దూరమునఁ బోరాడుచున్న భీమునిఁ దనయన్ననుఁ జూపెను. కుంతియు దానికభయమిచ్చి యూఱడించెను.

హిడింబునితోఁ బోరుచున్న తనయన్నను గాంచి యర్జునుఁడు హెచ్చరించుచు, "వీనినింకేమి బాధపెట్టెదవు? చంపు" మనెను. భీముఁడును బలమంతయుఁ బూన్చి యా రాక్షసుని వీపువిఱిచి చంపెను

అరుణోదయమయ్యెను. వారచ్చటనుండి యింకొక స్థలమునకుఁ బోవఁదలఁచిరి. వారితో హిడింబియును బయలుదేరెను పాపమా హిడింబి "నేను మీతో డవచ్చెదను భీముఁడె

నాకుగతి'' యని కుంతీదేవినిఁ గరుణామయుఁగఁ జూచెను, కుంతియు దానిసరళభావమునకు సంతోషించి "భీమసేనా ! దీనియందు రాక్షసబుద్ధి లేదు. ఒకకుమారుఁడు కలుగు దనుక దీనితో గాపురము చేయుమని భీము నాజ్ఞాపించెను. భీముఁ డప్పుడాయువతిని గాంధర్వమున వివాహమయ్యెను.

భీముఁడును హిడింబియుఁ బవలెల్ల వనమున విహరించుచు రాత్రి దమవారినిఁ గాచుచు సుఖముగఁ గాలముఁ గడపుచుండిరి. అంతఁ గొంతకాలమునకు వారికొక కుమారుఁడు జనించెను. వానికి ఘటోత్కచుఁడని పేరుపెట్టిరి కుమారోదయమైనతరువాతఁ దల్లియాజ్ఞప్రకారము భీముఁడా హిడింబిని దాని నెలవునకుఁ బంపెను. ఆమెయు భీమునివదల నిష్టము లేక యొటులో వదలి యవసరమైనపుడు తలఁచిన వచ్చెదనని చెప్పి తన నెలవునకుఁ బోయెను.

పాండవు లావనమున నున్నప్పుడు శాలిహోత్రుఁడను నొకమునిని సందర్శించి యాతనివలన ననేకధర్మముల నుపదేశములు పొందిరి పిమ్మట నచ్చటనుండి కదలి యింకను దక్షిణముగఁ బోయి మత్స్యత్రిగర్తకీచకదేశములు దాఁటి యేకచక్రపురమను నగ్రహారము చేరిరి. అచ్చట వారు బ్రాహ్మణవేషములు దాల్చి వేదాధ్యయనము చేయుచు, బిచ్చమెత్తుచు నొక బ్రాహ్మణునియింటఁ గాలముఁ గడపుచుండిరి.

అంతఁ గొంతకాలమున కొకనాఁడు వారు కాఁపురమున్న బ్రాహ్మణునింట నందఱు నొక్కపెట్టున నేడ్వసాగిన

'ఇది యేమివిపరీతమో' యని కుంతి లోనికిఁ జని, మీకువచ్చిన యాపదయేమని యాబ్రాహ్మణు నడిగెను. అతఁడు "ఈ యగ్రహారమున కామడదూరమున బకుఁడను నొక రాక్షసుఁడు గలఁడు. వాఁడీపట్టణముఁ గాపాడుచుండెను. వానికై మేము వానికింటివంతునగఁ బ్రతిదినము నొకమనుష్యుని రెండుదున్నలఁగట్టిన బండెడన్నమునుఁ బంపుకొనవలయును. నేఁడు మాకు వంతువచ్చిన" దని చెప్పెను. కుంతియు బ్రాహ్మణుఁడు తనకిదివఱకుఁ జేసిన మేలునకు మాఱుమేలు చేయఁదగుసమయము వచ్చినదని తనలో సంతోషించి, "అయ్యా, నాకైదుగురు కుమారులుగలరు. వారిలో నొక్కనిఁ బంపెద" నని చెప్పెను. ఆమాటలువిని బ్రాహ్మణుఁడు మఱిపడి "తల్లీ! యెంతమాట!. నాయింటికివచ్చి తలదాఁచుకొన్న మిమ్ము నరక్షించుటకు బదులుగ నాకొఱకు మిమ్ముఁ జావనిచ్చెదనా!" యనెను. కుంతియంతట వినువక భీముని జూపి, "అయ్యా! వీఁడీవఱకెందఱనో రాక్షసులఁ జంపినాఁడు బకునిఁ గూడ జంపును. అదియెఱిగియే వీనినిఁ బంపెదననుచున్నా" నని యొప్పించెను. భీముఁడునుఁ దనకుఁ జేతులతీఁటపోవునటులఁ బోరుదొరకెనని సంతోషించి బ్రాహ్మణునిఁ గాంచి "మీరు నాకు ముందుగాఁ గడుపునిండ భోజనము పెట్టవలయును. తరువాత రాక్షసునిఁ జంపెద" నని చెప్పెను. ఆబ్రాహ్మణుఁడును సంతోషించి భీమునకుఁ బిండివంటలతో సంతుష్టిగ భోజనముఁ బెట్టించెను.

సాయంకాలమగునప్పటికి బకాసురునకుఁ బంపవలయునన్న శకటము సిద్ధముచేసిరి. పాలబండినిండ నన్నము నైచిరి భీముఁడు బండితోలుకొని బకాసురుని గుహదగ్గఱకుఁ బోయి వానిం బేరుపెట్టి పిలిచి వాఁడు వచ్చులోపున బండిలోని యన్నముం దినుచుఁ గూర్చుండెను. రాక్షసుఁడును వచ్చి బండి మీఁద నన్నములేఁడను మున్న భీమునిం జూచి కోపించి ప్రక్కనున్న పెనుకచెట్టుం బెఱికి భీమునింగొట్టంబోయెను భీముఁడును భయములేక, సమీపమునున్న సాలవృక్షముఁ బెల్లగించి పట్టి బకాసురు నెదిరించెను. సరిసమ విధముగఁ జెట్లతోఁ బోరాడ నచ్చటి చెట్లన్నియు నాశనమయ్యెను. తుదకు వారొకరి నొకరు తలపడి ముష్టియుద్ధమునకుం జొచ్చిరి. నేలయంతయు నలిగెను. తుదకు రాక్షసునిబలము చెడెను. అదిగ్రహించి భీముఁడు వానివీపునుఁ బిడికిటఁ బొడిచెను. ఆపోటున రాక్షసుని వీపు విఱిగెను. నవరంధ్రములనుండియు రుధిరధారలు వెడలెను. దానితో గట్టిగ నఱచుచు నేలఁ గూలి వాఁడు చచ్చెను. వానియఱ్ఱు విని యందందు గిరికందరములనున్న వాని బంధువులు వచ్చి భీమునిఁ దాఁకిరి కాని వానిముందట నిలువలేక పాఱిపోయిరి. భీముఁడును వారినేకచక్రపురముచెక్కెప్పుడు రావలదని శాసించి బకాసురుని శవము నీడ్చి తెచ్చి యందఱుం జూచునటులఁ బురద్వారమునఁ బడవైచెను. అది చూచి పురవాసులందఱు భీమునిపరాక్రమముఁ బొగడి వానికి సాష్టాంగనమస్కృతులు గావించి తమయిండ్లకుఁ బోయిరి.

బకాసురసంహారానంతరమునఁ బాండవు లేకచక్రపురమున సుఖముగఁ గొంతకాలముండిరి. తొల్లి పాంచాలభూవల్లభుఁ డగ్నిముఖమున నొకకుమారిని గాంచెనని వినియుం డెనుగదా! ఆకుమారి కిప్పుడు పెండ్లియీడు వచ్చినందున ద్రుపదుఁడు స్వయంవరముఁ జాటించెను. పాపమతఁ డా కన్య నర్జునున కీయఁదలచెను. కాని పాండవులు లాక్షాగృహమున మృతిఁబొందిరని వినినందున నెంతయు శోకించెను. ఆతని విచారముఁజూచి యాతనిపురోహితుఁడు "రాజా! శోకింపకుము. నీకుమారి నర్జునునిమిత్తమే దేవతలు సృజించిరి కావున నిజముగాఁ బాండవులు గతింపలేదు. ధనుర్విద్యయందర్జునునకు సరివచ్చువారు లేరని వింటిమి. కావున నపూర్వ లక్ష్యమొకటి నిర్మించి స్వయంవరాగత భూపతుల దానిం గొట్టనియమింపుము" అనిచెప్పెను. ద్రుపదుఁడు నాతని మాటలు విని యొప్పుకొనెను.

అర్జునున కీస్వయంవరమునకుఁ బోవలయునని కుతూహలముగలిగెను. కుంతి యది గ్రహించి యొకనాఁడు తనతనయులఁ బిలిచి "నాయనలారా! మనమిచ్చటఁజిరకాలము నిలిచినారము. ఇందువలన మనకు లాభమేమి? అదియుఁ గాక మనగ్రామానికి బరులుంచఁ గొంతకాలము వసింపరాదు. పాంచాలదేశము సుభిక్షమనియు నచ్చటిరాజు న్యాయపరుఁడనియుఁ జెప్పుదురు. మనమచ్చటికిఁబోవుద" మనెను. తల్లిమాటలు విని కుమారులునుఁ జాల సంతోషించిరి.

మఱునాఁడు పాండవులు బయలుదేరి పాంచాలాభిముఖముగఁ జనిరి. మార్గమునందు మఱికొందఱు బ్రాహ్మణులు వీరిని గలిసికొనిరి. వారితో వీరును సహవాసముగఁ గొంతవఱకు నరిగినతరువాతఁ బాండవులు వారిని "మీ రెచ్చటికేగెదరని" యడుగ వారు "రేపు పుష్యబహుళపంచమినాఁడు పాంచాలరాజు కూఁతునకు స్వయంవరము. కావున మేము కాంపిల్యమునకుఁ బోవుచున్నాము. స్వయంవరమునకు వచ్చిన రాజులు బ్రాహ్మణులకు మంచిబహుమానము లిచ్చెదర"ని చెప్పిరి. పాండవులును వారితో "మేము నచ్చటికే వచ్చుచున్నా"మనిరి. అటుల వారు బ్రాహ్మణులతోఁ గలసి కొన్నిదినములు నడచి తుదకుఁ గాంపిల్యనగరముఁ జేరిరి. అంతకుఁ బూర్వమే స్వయంవరమునకు వచ్చిన రాజబృందములతోడను, వారి పరివారములతోడను, వారి కరితురంగనికరబృంహితహేషితములతోడను, పురమంతయు మహాసంరంభమునఁ బొదలి యుండెను.

పాండవులును నెమ్మదిగ నగరములోనికిఁ జని, యొక కుమ్మరివానియింటఁ బేదబాపలటుల, నివురుగ్రమ్మిన నిప్పులవలెఁ బ్రచ్ఛన్నులై యుండిరి.

అయిదవ ప్రకరణము.

ద్రౌపదీస్వయంవరము.

పుష్యబహుళపంచమి వచ్చెను. కాంపిల్యపురవాసులందఱు ద్రౌపదీ వివాహమహోత్సవాలోకన కుతూహలాయత్తులై యుండిరి. నగరమతిరమణీయముగ నలంకరింపఁబడెను మంగళవాద్యములు మిన్నుముట్టెను.

ద్రుపదుఁడును నగరసన్నాహము చేసెను. శిల్పకారులు పట్టణమున కీశాన్యభాగమున విశాలమగు శాలనొకటి నిర్మించిరి. దానికిసమున్నతమగు ప్రాకారముఁగట్టిరి. చుట్టును నిర్మలజల పూరితమగు కందక మొకటి యమర్చిరి. లోపలమందిర మంతయుఁ బుష్పములతోఁ దోరణములతో నలంకరించిరి. నేల యందంతటఁ బన్నీరుచల్లి గంధముతో నలికిరి సహస్ర వరుస నృపకుమారులు కూర్చుండుటకు మంచెలు రచించిరి ఈమంచెలకుఁబోవు మార్గములయందు విచిత్రవర్ణ భాసురములైన జమకాణములఁ బరచిరి. శ్వేతవితానములు, సువర్ణతోరణములు, స్తంభ స్తంభాగ్రస్థిత ముక్తాహారములు నతిరమణీయములై యుండెను.

స్వయంవరసమయమునకుఁ బూర్వమే నృపకుమారులందఱు వచ్చి మంచెలపైవసించిరి. దుర్యోధనాది ధార్తరాష్ట్రులు, శ్రీకృష్ణ బలరామ ప్రభృతియాదవులును వచ్చిరి.

ప్రేక్షకసంఘముల సమ్మర్దము హెచ్చయ్యెను. పాండవులును వచ్చి బ్రాహ్మణులతోఁ గలసి కూర్చుండిరి. ద్రుపదుఁడు సభామండపము జొచ్చి బ్రాహ్మణులకు నమస్కరించి నిలిచెను. అతని పురోహితుండగ్నిని బ్రజ్వరిల్లఁజేసి వేల్చి, స్వయంవరార్థము వచ్చిన క్షత్రియులకును బ్రాహ్మణులకును వైశ్యులకుఁ బూజించి మీఁదటి కార్యమునకు సిద్ధముగనుండెను. మహావాద్యము ఘోషించెను. రాజలోకమంతయు ద్రౌపది యెప్పుడు వచ్చునాయని యూర్ధ్వముఖులై వినయమున సమాహితచిత్తులై నిరీక్షించుచుండిరి. అంత ద్రౌపది తెల్లని చీరఁగట్టి తెల్లని పూవులఁ జుట్టి, స్వయంవరమునకు సల్లక్షణకాంతాభరణాయమానమగు శ్వేతపుష్పమయ దామము కరద్వయమునఁ గీలించి ధృష్టద్యుమ్నునితో సభామధ్యమునకు వచ్చెను. అందఱు నొక్కమాఱు ఆలతాంగి సుకుమారాకారముం గాంచి కృతార్థులైరి.

సభయందు సందడి యడఁగిన వెనుక ధృష్టద్యుమ్నుఁడీ తెఱఁగున నుపన్యసించెను. "రాజపుత్రులారా! ఇదిగో నాచెల్లెలు, కృష్ణ! దీనికొఱకు స్వయంవరముఁ జాటితిమి. ఈసభామధ్యమునన్నున్న స్తంభాగ్రమున మత్స్యాకృతి యొకటి సునిశితసూత్రమున వ్రేలుచున్నది. దానిని గ్రిందనున్న యద్దమునఁ జూచి యీమహాధనుస్సున నైదుబాణములతో నేవీరుఁడు కొట్టునో యతఁడే దీనికిఁదగినవరుఁడు. దీనికి సమ్మతించినవారు శరాసనముఁ దీసికొని యంత్రముఁ నేయఁ బ్రయత్నింపవచ్చు"

బకాసురసంహారానంతరమునఁ బాండవు లేకచక్రపురమున సుఖముగఁ గొంతకాలముండిరి. తొల్లి పాంచాలభూవల్లభుఁ డగ్నిముఖమున నొకకుమారిని గాంచెనని వినియున్నాముకదా! ఆకుమారి కిప్పుడు పెండ్లియీడు వచ్చినందున ద్రుపదుఁడు స్వయంవరముఁ జాటించెను. పాపమతఁ డా కన్య నర్జునున కీయఁదలచెను. కాని పాండవులు లాక్షాగృహమున మృతిఁబొందిరని వినినందున నెంతయు శోకించెను. ఆతని విచారముఁజూచి యాతనిపురోహితుఁడు "రాజా! శోకింపకుము. నీకుమారి నర్జునునిమిత్తమే దేవతలు సృజించిరి కావున నిజముగాఁ బాండవులు గతింపలేరు. ధనుర్విద్యయం దర్జునునకు సరివచ్చువాఁడు లేరని విందుము. కావున నపూర్వలక్ష్యమొకటి నిర్మించి స్వయంవరాగత భూపతుల దానిం గొట్టనియమింపుము" అనిచెప్పెను. ద్రుపదుఁడు నాతని మాటలు విని యట్లొనర్చెను.

అర్జునున కీస్వయంవరమునకుఁ బోవలయునని కుతూహలముగలిగెను. కుంతి యది గ్రహించి యొకనాఁడు తనతనయులఁ బిలిచి "నాయనలారా! మనమిచ్చటఁ జిరకాలము నిలిచినారము. ఇదువలన మనకు లాభ మేమి? అదియుఁ గాక మగవానికి బరులపంచఁ జిరకాలము వసింపరాదు. పాంచాలదేశము సుభిక్షమనియు నచ్చటి రాజు న్యాయపరుఁడనియుఁ జెప్పుదురు, మనమచ్చటికిఁ బోవుద" మనెను. తల్లిమాటలు విని కుమారులుసుఁ జాల సంతోషించి.

మఱునాఁడు వారందఱు బయలుదేరి పాంచాలాభిముఖముగఁ జనిరి. **మా**ర్గమునందు మఱికొందఱు బ్రాహ్మణులు వీరిని గలిసికొనిరి. వారితో వీరును సహవాసముగఁ గొంతవఱకు నరిగినతరువాతఁ బాండవులు వారిని "మీ రెచ్చటికేగెదరని" యడుగ వారు "రేపు పుష్యబహుళపంచమినాఁడు పాంచాలరాజు కూఁతునకు స్వయంవరము. కావున మేము కాంపిల్యమునకుఁ బోవుచున్నాము. స్వయంవరమునకు వచ్చినరాజులు బ్రాహ్మణులకు మంచిబహుమానము లిచ్చెదర"ని చెప్పిరి. పాండవులును వారితో "మేమునచ్చటికే వచ్చుచున్నా" మనిరి అటుల వారు బ్రాహ్మణులతోఁగలసి కొన్నిదినములు నడచి తుదకుఁ గాంపిల్యనగరముఁ జేరిరి అంతకుఁబూర్వమె స్వయంవరమునకు వచ్చిన రాజబృందములతోడను, వారి పరివారములతోడను, నంతె కరితురంగనికరబృంహితహేషితములతోడను, బురమంతయు మహాసంరంభమునఁ బొదలి యుండెను.

పాండవులును నెమ్మదిగ నగరములోనికిఁ జని, యొక కుమ్మరివానియింటఁ బేదబాపలటుల, నివురుగప్పిన నిప్పుల వలెఁ బ్రచ్ఛన్నులై యుండిరి.

ధృష్టద్యుమ్ను పలుకులాలించి నృపకుమారు లొకరి వెనుక నొకరు వచ్చి విల్లు చేసిరి. కొందఱది వంపనే లేకపోయిరి. కొందఱువంచినను నారినెక్కిడ లేకపోయిరి. కర్ణుఁడు సైతము విల్లెక్కిడఁజాలక మరలెను. ఏమి? దేశమున నిండఱు రాజు లున్నను ద్రౌపదికిఁ దగినవరుఁడె వారిలోఁ గుదురకపోయెను.

ఆసమయమున బ్రాహ్మణులలోనున్న యర్జునుఁడు ధర్మజుననుమతిఁ జేకొని నిలిచి విల్లు తెమ్మనెను. రాజులందఱు నవ్విరి. కాని ద్రుపదుఁడు "బ్రాహ్మణుఁడు క్షత్రియకాంతల వివాహముగావచ్చుఁ గావున నాతఁడు బ్రయత్నింపవచ్చు" ననెను. అప్పుడర్జునుఁడులేచి యాగ్నికిఁ బ్రదక్షిణముఁ జేసి పెద్దలకు నమస్కరించి తన ప్రాఁతవింటిని వంచినట్లవలీలనావిల్లును వంచి గుణమెక్కించి, యతిసూక్ష్మముగ మత్స్యయంత్రముఁ దెగనేసెను. బ్రాహ్మణులందఱు దమకులమితనివలన వన్నె కెక్కెనని కేకలువేయుచు, దర్భాసనము లెగురవేయుచుఁ జప్పటులఁజఱచుచు మహోత్సాహముఁ జూపిరి.

అప్పుడు ద్రౌపది తనచేతిలోని పూలదండఁ దెచ్చి యర్జునున కెదురుగనిలిచి యాతనిఁ దనసంపూర్ణదృష్టులఁ జూచుచు దానినతనికంఠమున నుంచెను. ఆవీక్షణముతోనే వారలహృదయములు శాశ్వతముగఁ గలిసికొనెను.

ఈవైభవమంతయు బ్రాహ్మణునకుఁబట్టినదని క్షత్రియులకు గన్నెఱ్ఱయయ్యెను. కొందఱు బ్రాహ్మణబాలునిఁ

బట్టుఁడనిరి. కొందఱు బ్రాహ్మణుని దేమితప్పు. ద్రుపదునకు బుద్ధిచెప్పవలయును మనల నందఱరప్పించి యవమానము చేయు నా? యనిరి. అంత ద్రుపదుఁడు భయపడి బ్రాహ్మణసంఘమున దాఁగెను. అర్జునుఁడు రాజునకభయమిచ్చెను. భీముఁడు వచ్చి తమ్మునిప్రక్క నిలచెను. బ్రాహ్మణులందఱుఁ దలపాగ లఁదీసి చెంబులుకట్టి గిరగిరఁద్రిప్పుచు రాజులపైఁబడిరి. అర్జునుఁడు వారినందఱవారించి తనశరపరంపరలచే ధరావరుల, ధారాధరములు జలధారలచే శరజాతములఁ వాల్చునటులఁ జిందఱవందఱఁ చేయుచుండెను. కర్ణుఁ డర్జును నెదిరించెను. శల్యుఁడు భీమునిఁ దాఁకెను. కొంతవఱకుఁబోరునప్పటికిఁ గర్ణునకుఁ దలమున్కలై “అయ్యా! నీవు బ్రాహ్మణుఁడవు. బ్రహ్మ తేజము నోర్వఁజాలుదునే!” యని విరమించెను. శల్యుఁడును భీమునిముందఱ ద్వంద్వయుద్ధమున నిలువలేక క్రిందపడిలేచి దుమ్ముదులిపికొనుచుఁ జల్లజల్లగ దాఁటెను. తక్కినరాజులందఱుఁ దమతమ దేశములకుఁ బోయిరి.

అప్పటఁ గుంభకారునింటఁ గుంతి తనకుమారు లింత ప్రొద్దెక్కియు నేలరాలేదని చింతించుచుండెను. అంతలో నర్జునుఁడు వీథిలోనుండి నవ్వుమొగముతో “అమ్మా! మాకీ నాఁడు మంచిభిక్షదొరికిన”దని యఱచెను. కుంతియునదినిజ మని తలఁచి “నాయనా! మీరందఱు దానినిసమానముగఁ బంచికొను” డనెను. అంతలోనర్జునుఁడు ద్రౌపదిని దల్లిముందఱకుఁదెచ్చి నిలిపెను. కుంతి తెల్లఁబోయెను. తనయాజ్ఞావచన

మసందర్భమని తెలిసి నిశ్చేష్టయయ్యెను. ద్రౌపది నైదుగురు కుమారులకుఁ బెండ్లియాడవలయునను టెంతవిరుద్ధము. అంతనర్జు నుఁడు "తల్లీ నీవు చెప్పినటుల మేమైదుగురము దీనిని వివాహ మయ్యెద"మనెను. ధర్మరా "జర్జునా! నీవు స్వశక్తివలన దీనినిఁ దెచ్చితివి నీవె పరిణయమగుట న్యాయ"మనెను. కాని యర్జు నుఁడు మాత్రము తల్లిమాట నిల్పెదనని పట్టుపట్టెను.

కుంతీదేవి తనకోడలికి భిక్షాపాత్రనిచ్చి యందలియన్న ములో సగము భీమునకుఁ బెట్టుమని చెప్పి తక్కినది మిగిలిన యేలుగురకుఁ బంచిపెట్టించెను. భోజనానంతరము ద్రౌపది దర్భలువిరిచ్చి శయ్యలుపఱచి పాండవులందఱు శయనింపఁ దాను వారిపాదములవైపున నడ్డముగఁ బరుండెను. ఆహా యామెహృదయ మెంతయుదారము.

ఆ. కటికదర్భ పూరిపఱుపులు భిక్షాన్న
మశన మట్టివారినతిముదమున
నాదరించెఁ బ్రీతి నాదిగర్భేశ్వరి
యయ్యు సేవగింపదయ్యెఁ గృష్ణ.

వీరిప్రవర్తనమంతయు రహస్యమున ధృష్టద్యుమ్నుఁడు చూచి తనతండ్రికిఁ జెప్పెను. వీరెవరైనదింకనుఁ దెలియదు కదా.

ద్రుపదుఁ డీసంశయముఁ దీర్చుకొనదలఁచి నిపుణవచో రచనావిశారదుఁడగు తనపురోహితుని వారిదగ్గఱకుఁ బంపెను. అతఁడు ధర్మరాజుఁ దమచరిత్రమడుగ నాతఁ "డయ్యా!

మీరాజు చెప్పినపని చేసితిమి. ఇఁక నేమి కావలయు. మే మెవర మైన నేమి ? అల్పులట్టిపనిఁ జేయఁగలరా ?" యనెను. పురోహితుఁడు ద్రుపదున కీమాటలు చెప్పిన నతఁడు చాతుర్వర్ణ్యోపయోగార్హములైన రథములను వారియొద్దకుఁ బంపి వారలఁ గొనిరమ్మని ధృష్టద్యుమ్నునిఁ బంపెను. అప్పుడు పాండవులు కుంతియు నా రథముల నెక్కి ద్రుపదు నాస్థానమునకుఁ జనిరి, అచ్చట ధర్మరాజు తమయథార్థస్వరూపముఁ జెప్పెను. ద్రుపదుఁడు సంతోషించి యర్జునునకుఁ దనకూఁతు నిచ్చి వివాహము జేసెద ననెను. కాని ధర్మజుఁడు "రాజా ! మాతృనియోగమున దీని నందఱము పెండ్లి చేసికొనవలయు" ననెను. ద్రుపదుఁ డది యాచారము గాదని నిరాకరించెను. వారి యదృష్టవశమున నచ్చటి కప్పుడు వ్యాసుఁడు వచ్చి యుధిష్ఠిరుని మాటలు ద్రుపదుని వాదము విని యాచారవిరుద్ధమైనను నది మాతృనియోగము గావున ద్రౌపది నైదుగురకుఁ బరిణయము చేయవలయునని నిశ్చయించెను. అంత నొక సుముహూర్తమున నామెను వరుసగ నైదుగురికి నిచ్చి వివాహము చేసిరి.

ఈవివాహము జరిగినతరువాత శ్రీకృష్ణుఁడు తనమేనత్తయు, మఱఁదులు వారణావతమున మృతి బొందలేదని విని వారిని జూడఁ గాంపిల్యమునకు వచ్చెను. ఇటుల సమస్తబంధుసమేతుఁడయి ద్రుపదుఁడు మహానందమున నోలలాడుచుండెను. పాండవులును స్వస్థచిత్తులైరి.

ఆఱవ ప్రకరణము.

ఇంద్రప్రస్థము.

పాండవులు వారణావతమునఁ జావలేదని ధృతరాష్ట్రుని సభయందును దెలిసెను. కురువృద్ధు లానందముఁ బొందిరి. దుర్యోధనునకు మరలవిచారము వచ్చెను. వాఁడొకనాఁడు తండ్రిదగ్గఱకుఁ బోయి "నాయనా! వింటివా? ఇది నాదురదృష్టము. పాండవులవలని బాధతీరినదనుకొనుచుండ వారింకను జీవించియున్నట్లు వినుచున్నాను. అంతేకాక పాంచాలునితో సంబంధమువలన వారు మఱింతబలవంతులైరి. ఎట్లైన వారిని బాంచాలునుండి విడఁదీయుటయె మంచిదనెను. ధృతరాష్ట్రుఁడును విని "నేను నదియే యూహించుచున్నాననెను. కర్ణుఁడు పాంచాలముపై దాడివెడలి పాంచాలునిఁ బాండవులనుఁ జెఱపట్టుట మంచిదని" చెప్పెను.

భీష్మవిదురు లీదుర్మంత్రమంతయుఁ దెలిసికొని ధృతరాష్ట్రునిఁ జేరి యతనితో "నీవలనను నీకుమారులవలనను కౌరవవంశమంతరించును. పదుమూఁడుసంవత్సరములు నీపిల్లలతోఁ బెరిగినవారిని వారణావతమునకుఁ బంపి చంపఁదలచితిరి. నేఁడు వారికపాయము జేయఁజూచుచున్నారు. వారితండ్రి పాలించిన రాజ్యము వారికేల యీయరాదు? ఇట్టిపిచ్చిచేష్టలుమాని పాండవులఁ బిలిపించి వారికర్ధరాజ్యమిమ్మని మందలించిరి.

ద్రోణుఁడు నటులె చెప్పెను. తక్కిన పెద్దలు వారణావతమున వారిని గష్టపెట్టిన పాపము దీనిచేఁ బోవునని చెప్పిరి.

ధృతరాష్ట్రుఁడును విదురునిఁబంపి శ్రీకృష్ణసహితంబుగ పాండవులను హస్తినాపురమునకుఁ బిలిపించెను. వారువచ్చిన తరువాత నందఱముందఱ వారలకర్ధరాజ్యమిచ్చెదనని వాగ్దానము చేసెను. పాండవులు గష్టమంతయు మఱచి ధార్తరాష్ట్రులఁ గలసిమెలసి యుండిరి. ఈవిధముగ నైదుసంవత్సరములు గడచెను. అంతనొకనాఁడు శ్రీకృష్ణభీష్మవిదురవికర్ణచిత్రసేనాదులందఱునున్నసభయందతఁడు ధర్మజున కర్ధరాజ్యాభిషేకము చేసెను. మఱికొన్ని దినములకు ఖాండవప్రస్థమున నింద్రప్రస్థమను పట్టణముఁ గట్టించి దానిఁ బాండవులకు రాజధానియని యేర్పఱిచి వారి నచ్చటకుఁ బంపె. యుధిష్ఠిరుడు వైభవమున నందు రాజ్యము చేయుచుండెను.

ఏడవ ప్రకరణము.

అర్జును నభ్యుదయము.

ధర్మరా జింద్రప్రస్థమునఁ జల్లఁగ రాజ్యముచేయుచుండెను. ఆతని ప్రజలందఱు సుఖముగనుండిరి. ఎచ్చటఁజూచిన నుత్సవములె. ఎచ్చటఁజూచిన సంతర్పణములె. ఎవ్వరుచూచిన ధర్మపరులె. యుధిష్ఠిరుఁడును ధర్మకార్యములయందాసక్తితోఁ బ్రవర్తించుచుండెను.

ఒకనాఁడింద్రప్రస్థమున దస్యుసమూహములు చొరఁబడి యొక బ్రాహ్మణుని పశువులఁ గొలుకొనిపోయిరి. ఆ బ్రాహ్మణుఁ డతిశోకమునవచ్చి యుధిష్ఠిరుని మందిరమున మొఱపెట్టుకొనెను. ఆసమయమున రాజాంతఃపురమున నుండెను. అర్జునుఁడా బ్రాహ్మణుని విలాపముల వినఁజాలక యంతఃపురమునకుఁబోయి తన ధనుర్బాణములఁ దెచ్చుకొని శీఘ్రముగఁ జోరుల వెంబడించి యాపశువుల విడిపించెను. బ్రాహ్మణుఁడును జాల సంతోషించి తన యింటి కేగెను.

బ్రాహ్మణుఁడు వెళ్లినంత నర్జునుఁడన్నగారి దగ్గఱకుఁ బోయి తాను చేసిన పంతయుఁజెప్పెను. గోరక్షణమహాపుణ్య మర్జునునకు దొరకినను, వానికొక నియమభంగము సంభవించెను. ద్రౌపది వివాహానంతరము పాండవులు, తమలోఁ దామొక సమయము చేసికొనిరి. ద్రౌపదితో నొకఁడభ్యంతరమందిరమున నుండఁగ నింకొకఁడచ్చటకుఁబోయెనేని నట్టివాఁ డొక యేఁడు దేశాటనమును బ్రహ్మచర్యము జేయవలయును. కావున నర్జునుఁడు తీర్థయాత్రకుఁ బోవననుజ్ఞయిమ్మని యన్నగారిని వేఁడుకొనెను. ధర్మరాజుఁడు తమ్మునియందు దోషము లేదని యెఱుఁగుంగావున "నర్జునా; నీవు దురుద్దేశముతో రాలేదుకదా! బ్రాహ్మణరక్షణపరుఁడవై వచ్చినందున నీ కేనియమభంగము లేదు. నీవెచ్చటికిం బోవనవసరము లేదనెను. అర్జునుఁడు దానిఁ బెడచెవినిఁబెట్టి "ధర్మరక్షకులమైన మనమె యవ

కాశము దొరకినదని నియమవ్యతిక్రమణము చేయవచ్చునా? ఏమైనసరె నేను తీర్థయాత్ర చేసెద' నని బయలుదేరెను. అతనికి సాహాయ్యముగఁ గొందఱు బ్రాహ్మణులునుఁ జనిరి.

కొంతకాలమున కాతఁడట్లు చనిచని గంగాద్వారమునకు వచ్చెను. అచ్చటి నాశ్రమములందు బ్రాహ్మణులతోఁ గాలక్షేపము చేయుచుండెను. ఒకనాఁడాతఁడు ప్రాతః స్నానము చేసి నదిలోనుండి యీవలకు రాఁబోవుచుండ నందుండి యనన్యసామాన్య లావణ్యాగణ్యయైన నాగకన్య యొకర్తు తన మృణాళబాహుపాశమున నతనిఁ బట్టికొని లోనికిఁ గొనిపోయెను. అట్లుఁ గొనిపోయి జలాంతరాళమున నిజమందిరాంతర శీతలవాతాయనమున నుంచి యతఁడు తెప్పిఱిలి స్పృహవచ్చినతోడనె తేనవ్వువెన్నెల నిండార "నర్జునా! నేను నాగకన్యను. నాపే రులూపి. నీదివ్యసుందరవిగ్రహముఁగాంచి మోహమున, నిన్నిచ్చటకుఁ దెచ్చుకొంటి" ననెను. అర్జునుఁ డామెయం దాదరము గలుగఁ "గాంతా! నేనిప్పుడు బ్రహ్మచర్యము చేయుచున్నాను. ఇది సమయము గాద" నెను. ఉలూచి యంతటఁ జనక మఱియు మఱియుఁ బ్రార్థించినందున నాతఁడచ్చటఁ గొంతకాల మాఁగెను. వారి కిరావంతుఁడను కుమారుఁడుపుట్టెను. పిమ్మట నులూచినివదలి యర్జునుఁడు తనయాత్రల బయలువెడలెను.

క్షేత్రమునుండి క్షేత్రమునకుఁ బోవుచుఁ, బదమూఁడు మాసముల కతఁడు మణిపురమునకు వచ్చెను. ఆపట్టణముఁ జి

త్రవాహనుఁడను రాజు పాలించుచుండెను. వానికిఁ జిత్రాంగదయను నొక కుమారికలదు. ఆమె చాలసుందరి. అర్జునునకామెయం దనురాగము కలిగెను. చిత్రవాహనుఁడది గ్రహించి తనకొమార్తె నాతనికిచ్చి వివాహముచేసెను. కొంతకాలమునకు వారికొక బాలుఁడు జనించెను. చిత్రవాహనునకుఁ బురుషసంతతి లేనందున నాబాలునతఁడు పెంచుకొనఁగోరి యర్జునునను మతిఁబొంది తన మనుమనిఁ గూఁతునిఁ దనయింటనే యుంచుకొనెను. అర్జునుఁడు నత్తవారియింటనుండి యచ్చటకుఁ జేరువనున్న పుణ్యభూములఁ జూచుచు సంతోషముగనుండెను.

మణిపుర సమీపమున సౌభద్రతీర్థమను నొక కొలను గలదు. ఎవ్వరు నచ్చటికిఁ బోవరనియుఁ బోయినయెడల స్నానము చేయరనియు, స్నానము చేసిరేని నాసీటఁగల మహాగ్రాహములు పట్టుకొనఁజచ్చెదరనియు నతఁడువినెను. యీవినగర్వమున నెవరు చెప్పినను వినక యాతఁడచ్చటికిఁ బోయి స్నానముచేయ నీటిలోనికి దిగెను. కాలుపెట్టినంతనె యొకపెద్ద మొసలివచ్చి యాతనిఁ బట్టుకొనెను. అర్జునుఁడుఁ జటాలున దాని నీడ్చి గట్టుపైకి విసరి చంపఁబోయెను. అంతలో నెంతయద్భుతము! వాని ముందట నొకదివ్యాంగన కానిపించెను. ఆమె యాతనిని సాదరకటాక్ష వీక్షణములఁజూచి "రాజవర్యా! నే నొక నాగకన్యను. నేనును నాచెల్లెండ్రునుఁ బూర్వమిచ్చట దపమొనరించుచున్న యొకమునీశ్వరుని జూచి యాతని తపము జెఱుపఁదలఁచి యాతనిచెంత ననేకవిలాసములు చూపితిమి.

ఆతఁడెంతయుం జెదరనందునఁ దుదకు మేమతనిపైఁ బడితిమి. ముని కంతఁ గోపమువచ్చి మమ్ము మొసళ్లమై యుండ శపించెను. నా చెల్లెండ్రు నల్లురై యీచెఱువులఁ గలరు. వారినిఁ గూడ విడిపింపుమని ప్రార్థించెను. అర్జునుఁడును వారి సంచఱిఁ జెఱువులనుండి లాగి శాపమును దీర్చెను. అంత నాదివ్యాంగన లాతని నభినందించి నాగలోకమునకుఁ బోయిరి.

సౌభద్రతీర్థమునుండి యర్జునుఁ డపరవారాశితీరమున నున్న ప్రభాసతీర్థమునకుఁ బోయెను. శ్రీకృష్ణనివాసస్థానమగు ద్వారక యచ్చటికెంతయో దూరమున లేదు. అర్జునుఁ డచ్చటనున్నాఁడని విని శ్రీకృష్ణుఁడతనిఁ జూడవచ్చెను. అర్జునుఁడుఁ గృష్ణుని కెదురేగి తీసికొనివచ్చెను. వారిద్దఱుఁ బరస్పర కుశలప్రశ్నములు చేసికొనిరి. ఈసందర్భమున నర్జునునకు సుభద్రయం దనురాగము కలదని కృష్ణుఁడు కనిపట్టెను. సుభద్ర కృష్ణుని చెల్లెలు.

శ్రీకృష్ణుఁ డర్జునుని యభీష్టముఁ దీర్పఁదలచి «యర్జునా! నీవు నాతో ద్వారకకు రమ్ము. అచ్చటఁ గొన్నాళ్లు గడపి పోవచ్చు» ననెను. అర్జునుఁడు సన్యాసివేషమున ద్వారకకు వచ్చెను. శ్రీకృష్ణుఁడతనిం బురబాహ్యమున రైవతకాద్రికందరమున నొకచోనుంచెను. అంతఁ దానొకఁడె యింటికివచ్చి మఱునాఁడు రైవతకోత్సవ మని యందఱకుఁ జెప్పెను.

ద్వారకాపురవాసులందఱు రైవతకోత్సవమునకు వచ్చిరి. యాదవాన్వయముఖ్యు లద్రిపూజఁ జేయ బయలుదేరిరి.

అంతఃపురకాంతలును సుభద్రాసహితముగ నమూల్యమాల్యభూషణాంబరముల ధరించి యుత్సవముఁ జూడవచ్చిరి. అంతకుమున్నే శ్రీకృష్ణుఁడర్జునునొద్దకు వచ్చెను. యాదవులను మునులకును భక్తివిశ్వాసములు మెండు. అర్జునుఁ డొకయతి యనుకొని యతనికందఱుఁ గాంతాసమేతులై నమస్కరించిరి. సుభద్రయు నతనికి వందన మొనరించెను. అప్పుడాయువతీమణిం జూడ నతనికవకాశము దొరకెను.

ఉత్సవానంతర మందఱింటికిఁ బోవునపుడు బలరామాదు లర్జునునిఁ జాతుర్మాస్యదీక్ష దమయింటం దీర్చుకొనఁ బ్రార్థించిరి. ఆతఁడును వారితో ద్వారకకు వచ్చెను. వా రాతనికొక యుద్యానమున విడిది యేర్పఱచి, భోజనాద్యుపచారములు చేయ సుభద్రను నియమించిరి. కొంతకాలమున కాకుమారీమణి యాయతి యర్జునుఁడని తెలిసికొనెను. సుభద్రయు నిదివఱకె యర్జునునందు బద్ధానురాగయై యుండెను. క్రమక్రమముగా వారికింకను మోహము పెరిగెను.

బలరామాదు లామెను వేఱొకచో వివాహప్రయత్నములు చేయుచుండిరి. శ్రీకృష్ణుఁడు వీరిం గలుపు టెటులో యని యాలోచించెను. తనయభిప్రాయమాతఁడు రుక్మిణీసుభద్రలకుఁ జెప్పి బలరామాది యాదవులను దూరముగఁ బంపునుపాయము జేయఁదలఁచి «యంతర్ద్వీపమున శివోత్సవమని" చాటించెను. అందఱు నుత్సవమునకుఁ బోయిరి. ఆసమయమున

నర్జునుఁడు దనప్రియురాలి రథమునం దిడికొని పురపాలకుల నవలీలఁ బాఱఁదోలి సముద్రమునీఁది, యావలిగట్టునఁ గృష్ణు డుంచిన భటులతో నింద్రప్రస్థమునకుఁ బరుగెత్తెను.

దుర్గపాలకు లంతర్ద్వీపమునకు వచ్చి సుభద్ర నెవ్వరో కొనిపోయిరని చెప్పిరి. యాదవబలములన్నియు నర్జునుని వెంబడించెను. వారు వచ్చిచూడ రథమునందున్నవాఁ డర్జునుఁడని తెలిసినతోడనె వారందఱు వెనుకకుఁబోయిరి. సుభద్రకర్జునుని కంటె నెక్కుడుపురుషుఁ దెచ్చెదరా ?

అర్జునుఁ డింద్రప్రస్థసమీపమున నిల్చెను. ద్రౌపదికతని యందు దనురాగ మధికము. తా నింకొకతెనుఁ బరిణయమయ్యె నని యెఱిఁగిన నామె తన్నుం దనభార్యను శపించు నేమోయని యాతఁడు భయపడెను. కావున నీవుముందుగాఁ గోపబాలికల తోఁ బోయి ద్రౌపదికి నమస్కరింపుము. దాన నామె నీ యందు దయగలదగును. నేను వెనుకనుండి వచ్చెదనని సుభద్రకుఁ జెప్పిపంపెను.

సుభద్రయు నంతఃపురమునకుఁ బోయి ద్రౌపదికి నమస్కరించెను. ద్రౌపది సంతోషించి «నీభర్త శత్రువులను జయించుఁగాక. నీవు వీరమాతవగుదువుగాక'' యని దీవించెను. పదపడి నామె కుంతికిని పెద్దలకు నమస్కరించి యాశీర్వాదము లందెను. అర్జునుఁడు నింటికివచ్చి తనచరిత్రమంతయుఁ జెప్పి యందఱకు నానందముఁ గలిగించెను. శ్రీకృష్ణబలరాములును

దిమ మఱఁదినిఁ జెల్లెలంజూడవచ్చిరిఁ యుధిష్ఠిరుఁడు వారల నెంతయు గారవించెనుఁ

ఉ. ఆనకదుందుభిప్రభృతియాదవులున్ గురుముఖ్యులున్ మృదం
గానకదుందుభుల్ సెలఁగ సత్యనురాగముతో నిరంతర
శ్రీనుతు లొప్పనుత్సవము సేసిరి సప్తదినంబు లిష్టస
న్మానములన్ మహీసురసమాజ సమీహితపూజనంబులన్ఁ"

సుభద్రార్జునుల వివాహానంతరము శ్రీకృష్ణ బలరాములు చెల్లెలికి మఱఁదికి నమూల్యవస్తువాహనము లిచ్చిరి. పిమ్మట బలరామాదియాదవులు ద్వారకకుఁ జనిరి. శ్రీకృష్ణుఁడు మాత్రము మఱఁదితోఁ గొన్నాళ్ళు గడపఁ దలఁచి యింద్రప్రస్థమున నిల్చెను.

ఎనిమిదవ ప్రకరణము.

ఖాండవదహనము.

శ్రీకృష్ణార్జును లింద్రప్రస్థమున మనోహరవిహారములఁ గాలముఁ గడపుచుండిరి. ఇంతలో వేసవికాలము వచ్చెను. ఎండలు తీక్ష్ణము లయ్యెను. జనులకు శీతలజలములందుఁ జలువపందిరులందు సన్నచీరలందును జక్కెరపానకములందును హృదయాహ్లాదమయ్యెను.

బావమఱఁదు లాయెండలలో యమునాజలముల నీఁదుచు, నదీతీరనికుంజముల మెలఁగుచు వినోదముననుండిరి వా రొకనాఁడు వేఁటాడి స్నానముచేసి యొకపొదరింటఁ ర్చున్నవేళ వారిదగ్గఱ కొకముసలిబ్రాహ్మణుఁ డేతెం రాల వానితల వడఁకుచుండెను. తొక్కులు వ్రేలాడుచుండె ములతో యో దుర్భరవ్యాధిబాధచే వానిమొగము దానవవిశ్వ నుండెను. ప్రాణ కృశ

వానిఁ జూచి వారు లేచి నమస్కరించి “అయ్యా! మీ రేలయిచ్చటికువచ్చితిరని యడిగిరి. ఆమాటవిని, యతఁడు “నృపకుమారులారా! నాకుఁ జాలనాఁకలి యగుచున్నది. భోజనము పెట్టింపుఁడని” యడిగెను. వారును “అయ్యా! భోజనమునకు మీకిష్టమైనపదార్థము లేమి?” యని యడిగిరి. అంత నాబ్రాహ్మణుఁడు “నేనగ్నిదేవుఁడను. పూర్వము శ్వేతకియను భూపతిచేసిన దీర్ఘయాగమునఁ ద్రావిననేయి నాక గ్నిమాంద్యము చేసినది. బ్రహ్మనగ్గఱకుఁబోయి నాయవస్థఁ జెప్పుకొన నాతఁడు ఖాండవారణ్యమున మహౌషధుల నేకములున్నవి. వానిందినవేని నీవ్యాధి కుదురునని చెప్పినాఁడు. ఆవనము నింద్రుఁడు పాలించుచున్నాఁడు. అందాతనిభక్తుఁ డగు తక్షకుఁడున్నందున నేను దానిం దినఁబోవునపుడెల్ల మేఘములఁబంపి వర్షము గురియించుచుండును. మఱియు నింద్రవనపాలకులు నాకు విఘ్నముఁ గలిగించుచుందురు. మీ

రావనపాలకులు: బాఱఁదోలిన నేను నాయక్కఱఁదీర్చుకొనె
ని చెప్పెను. శ్రీకృష్ణార్జునులు హుతాశనునకు సాయము
ఁదలఁచిరి కాని వారి కాయుధములు లేనందున నప్పుడె
ముసకు రాఁజాలమనిరి. ఆమాటల కగ్నిదేవుఁడు
సందేహము వలదు. నేను వరుణునడిగి యొకదివ్యశరా
యతూణీరయుగ్మముం దెచ్చితిని. ఇవి యర్జునున
. ఇదె చక్రాయుధమును గదయు నీకిచ్చెదను" నా
ఁ వత్తృణమురండ" ని హెచ్చరించెను. అగ్నిదేవుఁడిచ్చిన యాదివ్యశరాసనమర్జునుఁ డెప్పుడు దనప్రాణపదముగఁ జూచుకొనుచుండువాఁడు. ఇదియె గాండీవమని మహాభారతమునఁ జెప్పబడినది.

ఈవిధముగ నాయుధములు సంపాదించి కృష్ణార్జునులగ్నిదేవునితో ఖాండవవనమునకుఁ జనిరి. వారచ్చట నిలిచి "దేవా! హవ్యవాహనా! మేము సిద్ధముగానున్నాము. నీపనిఁ దీర్చుకొను" మని మ్రొక్కిరి. అంతలోనె ఖాండవమంటుకొనెను. ఇంద్రునివనపాలకులు పరుగుపరుగున వచ్చిరి. వారినందఱఁ గృష్ణార్జునులు వెనుకకుఁ బాఱఁదోల వారేగి యింద్రునితోఁ జెప్పికొనిరి. ఇంద్రుఁ డుద్దండకోపఘూర్ణమానమానసుఁడగుచువచ్చి నానాదిశలనుండియు మేఘములఁ జేరఁదీసి కుంభవృష్టిఁ గురిపింపఁజొచ్చెను. అర్జునుఁ డక్షయతూణీరయుగ్మమున నొకచేయియు, గాండీవమున నొకచేయియు, నేచేయియెచ్చటనున్నదో విల్లెప్పుడువంగినదో తెలియకుండ

నట్లుంచుచు బాణములు విడుచుచుండ, పైకెగురునవియుఁ, క్రిందికిజాఱునవియు, నడ్డముగఁబరచునవియు నగుశరపరంపర ఖాండవమునకంతకు నొకకప్పుకప్పెను. వర్షమంతయు నాకప్పు పైనుండి క్రిందికిజాఱిపోయెనే కాని లోని కొకచినుకైన రాల లేదు. కృశానుఁడిష్టమువచ్చినట్లు నానాజంతుసంతానములతో వనమంతయు భక్షించెను. ఆజీవప్రళయమున దానవవిశ్వకర్మయైన మయుఁడు పాండవమధ్యముని శరణువేఁడి ప్రాణముఁ గాచుకొనెను. తక్షకు నింద్రుఁడు తప్పింప వాఁడు కురుక్షేత్రమునకుఁబోయెను. వీరిద్దఱుం దక్కఁ దక్కినవనమంతయు నశించెను.

తొమ్మిదవప్రకరణము.

యుధిష్ఠిరుని వైభవము.

ఖాండవదహనానంతరము శ్రీకృష్ణపార్థులు మయుం దోడ్కొని యింద్రప్రస్థమునకుఁ బోయిరి. వారు ధర్మరాజునకు మయునిఁ జూపించి వాఁడు తమకుదొరికినవిధమంతయుఁ దెలియఁజెప్పిరి.

కొన్నాళ్లైనవెనుక ధర్మరాజు కొలువున నిల్చి వాఁడు „రాజా! మీరు నాకుఁ బ్రాణదానము చేసితిరి. మీకు నేను ప్రత్యుపకారము చేయుపాటివాఁడఁ గాను. అయిన నాచేతి

లోనిది కావున మీకేదైన నొకయద్భుతశిల్పముఁ జేసెద నాజ్ఞా పు"డని విన్నవించెను. యుధిష్ఠిరుఁడు కొంతసేపాలోచించి యేమియుఁదోఁచక శ్రీకృష్ణునేదైన నపూర్వగృహరచనావసరముఁ గల్పింపుమని చెప్పెను. శ్రీకృష్ణుఁ డాలోచించి, "మయా! యుధిష్ఠిరునికై భవనమునకుఁ దగినసభ రచింపుమని" యాజ్ఞాపించెను. మయుఁ డాతనిమాటలు విని సంతోషముతో "మంచి మాట చెప్పినారు. పూర్వము వృషపర్వున కొకసభ చేయవలయునని నేననేకరత్నపరికరములు సమకూర్చి కారణాంతరముల చేఁ జేయలేక మైనాకపర్వతమున బిందుసరం బనుకాసారము నందవియన్నియుదాఁచియుంచితిని. వానితో నింద్రసమానుఁడైన యీ యమసూనున కొకవిమానము రచించెద"నని చెప్పెను.

పిమ్మట మైనాకపర్వతమున కేగి గేయింబవల్లెడ తెలిపి లేక కృషిఁ జేసి మయుఁ డపూర్వమగునొకవిమానముఁగట్టెను. వానినేప్పుమియో కాని గోడలయందలిచిత్తరువులు నేలమీఁదను, నేలమీఁదిచిత్తరువులు గోడలమీఁదను ప్రతిఫలించుచుండెను. దానియందు జలాశయములు పెట్టెనుగాని, వాలన్నియు మెఱుఁగుపెట్టినందున జలస్థలవిభాగములు తెలియఁబడకుండెను. ద్వారములేనిచోట ద్వారమును ద్వారముగలచోట గోడయుఁ గనిపించుచుఁ జూచువారలకు మతిభ్రమము చేయుచుండెను సభ పూర్తియైనంత మయుఁడు దానిని రాక్షసులచే మోపించి తెచ్చెను. అంతనొకసుముహూర్తమునఁ బాండవపురోహితుఁ

డైన ధౌమ్యునియాశీర్వాదములతో ధర్మనందనుఁడు సభామందిరప్రవేశముఁ జేసెను.

అంతనొకనాఁడు నారదుఁడు పాండవులఁ జూడవచ్చెను. పాండవులును ద్రౌపదియు నాదివ్యమునికి నమస్కరించి యుచితాసనమునందుంచి పూజలుచేసిరి. నారదుఁడు వారినందఱఁ బరమానందమునఁ జూచి యాశీర్వదించి యనేకనీతు లుపదేశించెను. ప్రసంగవశమున నతఁడు ,,యుధిష్ఠిరా! స్వర్గలోకమున నీతండ్రి సుఖముగ నున్నాఁడు. ఆయన నీవు రాజసూయము చేసిన బాగుండునని నాతో నొకప్పుడు చెప్పినాఁడు. రాజసూయమున నీకీర్తి నందఱుఁ జెప్పికొందురని'' చెప్పి తనత్రోవ నేగెను. నారదునిమాటలు వినఁగ ధర్మరాజునకు రాజసూయము చేయవలయునను కోరిక జనించెను. ఆయజ్ఞమునకుఁ దగిన ప్రయత్నములు చేయుచు నీలోన శ్రీకృష్ణుని రమ్మని వార్త నంపెను. శ్రీకృష్ణుఁడు వచ్చినంతనె యుధిష్ఠిరుఁడతనితోఁ దనపూనిక దెలియఁజెప్పెను. శ్రీకృష్ణుఁడును, ,,ధర్మరాజా! రాజసూయము చేయఁదగినదె. ఐనను రాజులందఱు నీయందాదరముగలవారనుకొనరాదు. మగధాధీశ్వరుఁడగు జరాసంధుఁడు చాల బలవంతుఁడు. వాఁడు రాజులనందఱ నోడించి తనరాజధానియైన గిరివ్రజమున బంధించి దినమునకొక్కని బలియిచ్చుచు భైరవపూజ చేయుచున్నాఁడు. వానిని జయించినఁ గాని నీవీయజ్ఞము చేయఁజాలవు'' అని చెప్పిన ధర్మరాజు ,,మనబలము లాతని జయింపఁజాలవా''యని యడిగెను. అంతఁ గృష్ణుడు

“వానినెవ్వరుజయింపలేరు. వానిపురద్వారమున మూడు భేరులు కలవు. శత్రువు లెవరైనఁ బట్టణములోనికిఁ బోవునప్పుడవి తమంతఁదామె మ్రోగును. వానిసేనానాయకులుం జాలనేర్పరులు. అయినను భీమార్జునులు నాతోవచ్చినయెడల వానిం జంపునుపాయము చెప్పెద” ననెను.

శ్రీకృష్ణునిమాటలు వినినతోడనె భీమార్జునులుత్సాహమునఁ బొంగి జరాసంధుని వధింపబయలుదేరిరి. అతిశీఘ్రముగ వారు గిరివ్రజమునకుఁబోయి పురబాహ్యముననున్న భేరులఁ జింపి తిన్నగ జరాసంధుని సౌధమున కేగిరి. అప్పటికర్ధరాత్రమయ్యెను. ఇంకను బ్రాహ్మణులు భోజనముచేయుచుండిరి. జరాసంధుఁడు దీక్షయందుండెను. అతిథు లింటికి వచ్చిరని యాతఁడు వే వేగవచ్చి వారికర్ఘ్యపాద్యములీయఁ బోయెను. వారవి నిరాకరించిరి. అప్పుడు శ్రీకృష్ణుఁడుగంభీరముగ, “ రాజా! మేము నీయింటికి భోజనమునకు రాలేదు. నీదుర్మార్గములన్నియుఁజూచి యిట్టియధర్మము దేశముననుండఁజూచుచున్నవారికి పాపమే కావున నీకుఁజెప్పవచ్చితిమి. భూతదయాపరుఁడవై సాత్త్వికపద్ధతి నీశ్వరునారాధించిన మోక్షము వచ్చును గాని ఘోరముగ మనుష్యుల బలియిచ్చి భైరవపూజఁ జేసినవచ్చునా? నీవు బలియిచ్చుటకై చెఱపట్టినరాజులను విడిచిపెట్టుము లేదా మాలోనొకనితో మల్లయుద్ధముచేయు” మని నిరోధించెను. జరాసంధుఁ డామాటలువిని భైరవార్చనకై పాఁచియుంచిన వీరిని నేను విడువను. మీరుకోరినటుల మీలోనొక

నితో యుద్ధము చేసెద’’నని చెప్పి భీమునాకృతిఁ జూచి యాతఁడు తనకుఁదగినవాఁడని తెల్పి యుద్ధమునకు సిద్ధపడెనుఁ వారిద్దఱుఁ దగిన సాధనములఁదాల్చి యుద్ధమునఁ నొండొరుఁ దలపడిరిఁ ఒకరి కొకరు దీసిపోవక పొడుచుచుఁ దప్పించుకొనుచుఁ ద్రోయుచు డాయుచు నేడహోరాత్రములు యుద్ధము చేసిరిఁ జరాసంధుఁడలసెనుఁ అది కనిపెట్టి శ్రీకృష్ణుఁడు వానికిఁ దెలిపి యీయవలదని భీమునికిఁ జెప్పి పెట్టెనుఁ భీముఁడా యేడవనాఁటి రాత్రి జరాసంధుని నిదురింపఁ బోనీక యలయించి యలయించి చంపెను. జరాసంధుఁడు చనిపోయినంత నతని రాజ్యమువీరికి స్వాధీనమయ్యెను. అయినను శ్రీకృష్ణుఁడు జరాసంధుని కుమారుఁడగు సహదేవుని సింహాసనంబెక్కించి, చెఱసాలలోనున్న రాజుల విడిపించెను. వారందఱు రాజసూయమునకు వచ్చెదమని వాగ్దానము చేసిరి.

జరాసంధుని మరణముతో రాజసూయ ప్రయత్నము సగమైనదని చెప్పవచ్చును. భరతఖండమునఁ గలుగు నితర భూపతులఁ దమకింకరులఁ జేయఁదలఁచి, ప్రబలసైన్యములతో నర్జునుఁడుత్తరమునకును, భీముఁడు తూర్పునకును, సహదేవుఁడు దక్షిణమునకును, నకులుఁడు పశ్చిమమునకును దాడయాత్రలు వెడలి భూపాలపాళి జయించి యపారధనముఁ దెచ్చిరి. రాజులందఱు రాజసూయమునకు వచ్చి ధర్మరాజునింటఁ బరిచర్య చేయ సమ్మతించిరి. ధృతరాష్ట్రునకుం దక్కిన పెద్దలకు

నాహ్వానపత్రికలం పి శ్రీకృష్ణుని రావించి, ధర్మరాజు యజ్ఞదీక్ష వహించెను

అమూలాగ్రోపాయనములం దెచ్చి రాజులనేకులుయజ్ఞముం జూడ వచ్చిరి. రాత్రులుం బవలు భోజనశాలలు నిండియుండెను. ఎన్నిలక్షలమందివచ్చిరో లెక్కలేదు. పూర్వము హరిశ్చంద్రుఁ డొనరించిన రాజసూయముగూడ దీనికి సరిపడదనిరి. ఆమహావసరమున సహదేవుఁడు వస్తుభాండారమును విడిదియిండ్లనుం బరీక్షించుచుండె. కృపాచార్యుఁడు బ్రాహ్మణ దక్షిణలయందు శ్రద్ధపట్టెను. భీష్మద్రోణులు కృతాకృతముల విచారించిరి. ఆయువ్యయములు విదురుఁడు సంరక్షించెను. దుర్యోధనుఁడు నానాదేశాధీశులుం దెచ్చిన మణికనకోపాయనము లందుకొనెను. భక్ష్యభోగ్యములం దుశ్శాసనుఁడు పాలించెను. ఇట్లు సర్వబంధుసమాదరణసంపద్విశేషముగ రాజసూయము నిర్విఘ్నముగాఁ బరిసమాప్తిఁ జెందెను.

"ఉ. సమ్మదమందిచూచిరి ప్రసన్నత భూజనులెల్ల బ్రహ్మతే
జమ్మును రాజతేజమును సద్బహుభూషణరత్నరాజితే
జమ్మును విస్తరించుచు నిజద్యుతియొప్పఁగ మూర్తమైనధ
ర్మమ్మనుఁబోలెనున్న గుణమండితుదీక్షితుధర్మనందనున్"

పదవప్రకరణము.

రాజ్యభంగము.

రాజసూయానంతరము ధర్మజుఁడు భూపాలునందఱి వారువారు తెచ్చిన కానుకలకు మించిన బహుమానములిచ్చి పంపెను. ధృతరాష్ట్రుఁడు మొదలగువారు కొన్నిదినములైన పిమ్మట సంతోషముతోఁ దమదమ యిండ్లకేగిరి. అయిన నందుఁ గొందఱు నొచ్చుకొనిన సందర్భములు లేకపోలేదు. దుర్యోధనుఁ డొకనాఁడు సభామందిరమునఁదిరుగుచు, ద్వారములేనిచోట ద్వారమున్నదని భ్రమించి యందుండిలోనికిఁ జోరఁ బ్రయత్నించినఁ బాపము! దెబ్బతగిలెను. అదియుఁగాక యీసమయమున నాతనియవస్థ మేడపైనుండి చూచి ద్రౌపది నవ్వెను. మఱియొకనాఁడు నీళ్లున్నచోట లేవనుకొని యాతఁడందు దిగఁబడినందున వాని బట్టలన్నియు దడిసెను. మఱియు రాజులు దెచ్చియిచ్చిన మాణిక్యాద్యుపాయనములు చూడ వాని కన్నులు మిఱుమిట్లుగ్రమ్మెను. వేయేల? ధర్మజువైభవమాతని కసూయాస్పదమయ్యెను.

మనోవ్యాకులతతో నానాఁటికి నాతఁడు కృశించెను. మొగము తెల్లఁబోయెను. కన్నులు కళాహీనములయ్యెను. ఎముకలు బయలుపడెను. వానిమేనమామ శకుని యిది యంతయుఁ జూచి, "వత్సా! నీహృదయమును బాధించుచున్న

విచారము నాకుఁ గొంతఁ జెప్పుము. చేతనైనసాయము చేసెద'' నని చల్లగ నడిగెను. దుర్యోధనుఁడు దీర్ఘనిశ్వాసముతో ''మామయ్యా! యింద్రప్రస్థమునఁ బాండవుల వైభవము జూచినప్పటినుండియు నామనసు కుదురు లేదు. ఆధనము! ఆనిత్యాన్నప్రదానము! నిరువదియేండ్లనుండి యవిచ్ఛిన్నముగ నడచుచున్నదే? మఱియెవరికైనఁ జెల్లినదా? నేను నొకరాజనై యిది యంతయుఁ జూచుచునిలువఁబడితినికదా'' యనెను. శకునియు వానివీపు నిమురుచు ''దీనికింత విచారమెందులకు? నాకు జూదమునఁ గల నేర్పు నీవెఱుఁగుదువుగదా! ధర్మరాజునకు జూదమన నాసక్తి మెండు. నేనతనితో జూదమాడి యతని రాజ్యమంతయు గెలిచి నీకిచ్చెదను. ముందర మీతండ్రిదగ్గఱకుఁ బోవుదము. ఆతనితోఁ జెప్పి ధర్మరాజుం దమ్ముల నిచ్చటకుఁ బిలిపించెద''మని చెప్పెను.

అంతశకుని తన మేనల్లుని వెంటఁబెట్టుకొని ధృతరాష్ట్రుని జేరి దుర్యోధనుని మనోవిచారమును, శరీరస్థితియుఁ జెప్పి ''బావా! నీవు దీనికిఁ దగినయుపాయము చేయవలయును. కుమారుఁడు పాడగుచున్నాఁ'' డని తెలిపెను. ధృతరాష్ట్రుఁడును కుమారుని శరీరమంతయుఁ దడవిచూచి యులికిపడి ''నాయనా! నీకింత విచారమేల. పాండవులకంటె నీవెక్కువ భాగ్యశాలివి. నీయిష్టము వచ్చిన దక్షిణలిచ్చి నీవును యజ్ఞము చేయు'' మనెను. దుర్యోధనుఁడూఱడిలక ''నాయనా! నాకది పనికిరాదు. పాండవుల సంపద నేను చూడలేను. శకుని ధర్మజునితో

జూదమాడి వారిసంపద నంతయుఁ గెల్చి నాకిచ్చును. దీనికి నీవు సమ్మతి నవలయును. అదియుఁగాక శత్రువుల గెలుచుట కు సూక్ష్మమార్గమున్నపుడది వదలుట తెలివిమాలినపని” యని బోధించెను. ధృతరాష్ట్రుఁడు కుమారుని యవస్థఁజూచి “నీయిష్టమువచ్చినట్లు చేయు’’ మనెను.

భీష్మవిదురులిది యెఱిఁగిరేనిఁ దన్నునిందింతురని తెలిసినవాఁడు కావున నతఁడు రహస్యమున నొకద్యూతగృహముఁ గట్టించెను. ద్యూతశాల యైనతరువాత మఱునాఁడు విదురునిఁ బిలిచి కుమారులందఱు స్నేహద్యూతమునఁ గాలముఁ గడపవలయునని కోరినారు. వారికొఱకేద్యూతశాల వేయించినాను. నీవింద్రప్రస్థమునకుఁజని పాండవులఁబిలిచి రమ్మని చెప్పెను. భీష్ముఁడిది తెలిసి వచ్చి,“దుర్యోధనుఁడు దుర్మార్గుఁడు. వానిహితులు దుర్మార్గులు. వీరిమూలమునఁ గులప్రళయము పుట్టును. అందును జూదము మహావ్యసనము. దుష్టవర్తనుఁడగు కుమారునొకని వదలి వంశమర్యాదఁ గాపాడు”మని ధృతరాష్ట్రుని మందలించెను అంత ధృతరాష్ట్రుఁడు “పెద్దలు మీరందఱుఁగలుగ నేయపాయమురాదు. నామాటవిని పాండవులఁ బిలువవని’’మనెను. విదురుఁ డింద్రప్రస్థమునకుఁ బోయి పాండవులఁ బిలిచితెచ్చెను. వారితో ద్రౌపదియు వచ్చెను.

మఱునాఁడందఱు భోజనములుచేసి కూరుచున్నసమయమున దుర్యోధనుఁ “డన్నా! కాలక్షేపమాటలేదు. కొంచెము సేపు జూదమైన నాడుదమా’’ యనెను. ధర్మరాజామాట

లు విని “జూదము సప్తవ్యసనములలోనిది. దానివలన మహాపకారమగును. కావున జూదమాడ రాదని చెప్పెను. అంత శకుని “బ్రాహ్మణునివలె మాటాడుచున్నావు. రాజులకు జూదము కూడదా?” యనెను. అంత ధర్మరాజు రోషపరవశుఁడై “బలవంతముగ జూదమునకుఁ బిలుచుచున్నావుగనుక నేనును వెనుకాడను. జూదమెవరాడెదరో రండ” నెను అంత దుర్యోధనుఁడు నేను నీతో నాడెదను. నాబదులు శకుని పాచికలఁ ద్రోయును. అతఁడు గెలిచిన నోడినవాడె” యని చెప్పెను.

శకునియు ధర్మరాజును జూదమాడఁజొచ్చిరి. ఒక పందెము తరువాత నొకటి ధర్మజుఁడోడిపోయెను. తనయాభరణములు, గుఱ్ఱములు ఏనుఁగులు, రథములు, కోశాగారములు, రాజ్యము నన్నియుఁ బోయెను. వరుసవరుసఁ దమ్ముల నైదుగురిఁగూడ నాతఁడొడ్డియోడిపోయెను ఇదియంతయుఁ జూచుచున్న భీష్మాదులందఱు వ్యాకులతఁగలంగిరి. ఇఁక నొడ్డుట కేమియుఁ గనఁబడక ధర్మరాజు తెల్లఁబోయి కూర్చుండెను. అంతశకుని నవ్వుచు “ధర్మరాజా! మఱచితివి, ధనములే కేమి! స్వయంవరమున దొరికినపాంచాలి కలదుకదా. దానినొడ్డు”మనెను. ధర్మజుఁ డావేశమున మతిమాలి పాంచాలిని గూడ నొడ్డెను. శకుని పాచికల నిష్టమువచ్చినటుల వేయఁగలఁడు. ఈపర్యాయమును ధర్మరాజె యోడిపోయెను. సభయంతయుఁ గోలాహలమయ్యెను. పాంచాలి దుర్యోధనుని దాసియనిరి.

మహాగర్వమున దుర్యోధనుఁడు పాంచాలిం దెచ్చి తన యిల్లు తుడిపింపుమనెను. దుశ్శాసనుఁ డంతఃపురమునకుఁబోయి ధర్మరాజు జూదమునందన్నోడ్డి యోడుటయు దుర్యోధను నాజ్ఞయు ద్రౌపదికిఁజెప్పెను. అప్పుడు ద్రౌపది „అయ్యా! ముందు నన్నోడెనో? లేక తన్నే యోడెనో?" చెప్పుమన దుశ్శాసనుఁడు నిశ్చయముఁజెప్పలేక మరలివచ్చి సభలో నామె మాటలు చెప్పెను. దుర్యోధనుఁడు మరలఁ బ్రాతికామిం బిలిచి యామెయడిగిన ప్రశ్నమిచ్చట సభయందు చెప్పెదరు సభకు రమ్మనుమని పంపెను.

ద్రౌపదియు విచారమునఁ గన్నీళ్లువిడుచుచు సభకు వచ్చి „సభాసదులారా! ముందు నాభర్త నన్నోడ్డెనో? తన్నే యొడ్డికొనెనో? చెప్పవలయును. నేను దుర్యోధనుని దాసి నైతినా నిశ్చయింపుఁడు"ని వేఁడెను. అందఱు ధర్మరాజె చెప్పవలయుఁగాని మఱెవ్వరికి ధర్మసూక్ష్మము తెలియదనిరి. ధర్మరాజు విచారమునను, సిగ్గుచేతను మాటాడలేకపోయెను. అంతవికర్ణుఁడులేచి, „ధర్మరాజునకు ద్రౌపదినొడ్డుట కధికారములేదు. ఆమె ధర్మరాజున కొక్కనికే కాదు భార్య!" యనెను. సభవారును వికర్ణుఁ డాడినది న్యాయమనిరి.

దుర్యోధనుఁ డామాటలు చెవినిఁబెట్టక, „ద్రౌపది నా దాసి దాని నిచ్చటకుఁ గొని తెమ్మను. ప్రాతికామికి భీముని జూచి నభయము. నీవుపోయి లాగికొనిరమ్ము"ని దుశ్శాసనునిఁబంపెను. దుశ్శాసనునిఁజూచి ద్రౌపది గాంధారి మేలుగునకుఁ

బోయి "నే నేకవస్త్రను నన్నుఁదాఁకవలద"నియేడ్చెను. కర్ణుఁ "డీమె యేకవస్త్రయైన నేమి? విగతవస్త్రయైన నేమి? అయిదు గురు మగలున్నదాని నెటులదెచ్చినఁ దేవచ్చు" ననెను. దుశ్శాసనుఁ డామె జుట్టుపట్టి యీడ్చికొనివచ్చెను.

దుర్యోధనుఁడు కర్ణునిమాట లుపశ్రుతిగ రాక్షసవృత్తి నుప్పొంగి "విప్పరా! దీనిబట్ట" యని యఱచెను. ద్రౌపది మహాదైన్యమున భగవంతునిఁదలఁచి దేవా! నన్నురక్షింపుము. నేను పతివ్రతనైతి నేని నామానము సంరక్షింపు మని ప్రార్థించెను. దుశ్శాసనుఁడు పుట్టమూడ్చునరికి మఱియొక పుట్ట మడుగునఁ గానిపించుచుండెను. విప్పినబట్టలన్నియుఁ బెద్దమేటి యయ్యెను. దుశ్శాసనుఁ డేమియుఁ జేయలేక నిలిచెను. ఇది యంతయుఁజూచి భీముఁడుగ్రమూర్తియై నాభార్య నిటు లవ మానించిన యీదురాత్మునిగుండెలు ప్రబద్దలుచేసి వేడినెత్తురు త్రాగెద"నని గర్జించెను. సభాసదులందఱు "భీమసేనా! యిదికోపమునకు సమయముకాదు. శాంతింపుము"ని యతని నాపిరి. భీమసేను నాటోపముఁజూచి దుర్యోధనుఁడు నవ్వుచు తనతొడఁగొట్టి ద్రౌపదినివచ్చియిచ్చటఁగూర్చుండు'మని పిలి చెను. భీముఁడుగ్రమూర్తియై నాభార్య నిటులఁ దొడపైఁగూ ర్చుండరమ్మని పిలిచిన వీనితొడలు విఱుగఁగొట్టి చంపెద నని యార్చెను. సభాజనులందఱు గొల్లుమనిరి. ధృతరాష్ట్రుని నిందించిరి. దుర్యోధనుని దిట్టిరి. భీష్మాదులను గూడఁ దూల నాడిరి. ఈవిధముగఁ గోలాహలములతో సభ ముగిసెను.

రాత్రి గాంధారికి నిద్దురపట్టలేదు. ఆమెకు దుస్స్వప్నము లెన్నియోవచ్చెను. పరమధార్మికులైన పాండవులను, వారికులాంగన నవమానించిన పాపమునఁ గులనాశనమగునని యామె గుండెలు దడదడలాడెను. ఆసాధ్వి ధృతరాష్ట్రునిఁ జేరి, "నాథా! పాండవులఁబిలిపించి, వారిరాజ్యము వారి కిమ్ము! ద్రౌపదిని సంతోషపెట్టుము. లేనిచో మనమందఱము నాశనమౌదు"మని హితముఁజెప్పెను. ధృతరాష్ట్రుఁడుం బశ్చాత్తాపముఁజెంది ద్రౌపదినిఁబిలిచి "యమ్మా! నాకుమారులు చిన్నవారు తెలియక నిన్నవమానించిరి. వారినిక్షమింపుము. నేను నీకేమైనవరమిచ్చెద"ననెను. ద్రౌపది మామగారిమాటలు విని సంతోషించి "ధర్మరాజునకు దాస్యమువదిలింపు"మని కోరెను. ధృతరాష్ట్రుఁడు మరల "తల్లీ! యింకొకవరముఁ గోరు" మనెను. ద్రౌపది నాభర్తలందఱదాస్యము వదలింపు"మనెను. ధృతరాష్ట్రుఁ డామెకింకను బ్రీతిమొనరింపఁ దలఁచి "యమ్మా! యింకొకవరము వేఁడు"మనెను. అంతట ద్రౌపది, "దేవా క్షత్రియాంగనలు రెండిటికన్న నెక్కువ వరములఁ గోరఁగూడ"దనెను. ధృతరాష్ట్రుఁ డామెధర్మబుద్ధికి మెచ్చి "నీకు మూఁడవవరము నీవుకోరకయె యిచ్చెదను. మీరాజ్యము మీకిచ్చెద" నని పిమ్మట ధర్మజాది పాండవులఁబిలిచి వారిరాజ్యము వారికిచ్చి సంతోషపెట్టి యెప్పటిలాగున రాజ్యముచేసికొనుఁడని యింద్రప్రస్థమునకుఁ బంపెను.

దుర్యోధనుఁడు తండ్రియొనరించినది చూచి సహింపఁజాలక "తండ్రి నీవు నేనొనరించినదంతయుఁ బాడుచేయు చుందువు. నీవు రాజ్యమిచ్చినావని భీముఁడు తనప్రతిజ్ఞ వదలునా? పాండవులుఁ దమపరాభవము మఱచెదరా ? వీరినుపేక్షచేయుటవలన మనకుఁ బ్రాణహానియగును. వారినిమరల జూదమునకుఁ బిలువనంపుము. తరువాతఁజూచెద" నని తండ్రి నొప్పించెను. ధృతరాష్ట్రుఁడింకొకమాఱు పాండవులఁ దీసికొని రమ్మని ప్రాతికామింబంపెను. పాండవులును పెదతండ్రిని విశ్వసించి హస్తినాపురమునకు వచ్చిరి. మునుపటివలెనే శకుని ధర్మజుని జూదమునకు రమ్మనిపిలిచెను. బలవంతముగ జూదమునకుఁ బిలిచినప్పుడు రాజైనవాఁడు రాకున్నా ? పాచికలు పట్టినపిమ్మట శకుని "ధర్మరాజా ! మీధనమును రాజ్యమును ధృతరాష్ట్రుఁడు మీకు దానమిచ్చినాఁడు. కావున నవి యొడ్డుటకుఁ దగవు. అందుచే మనమొకక్రొత్తపందెము పెట్టుకొందము. ఈజూదమున నోడిన నీవును నీతమ్ములరణ్యమునఁ బండ్రెండేండ్లుండి యటుపై నొకయేఁడజ్ఞాతవాసము చేయవలయును. నేనోడిన దుర్యోధనుఁడటులఁ జేయు" నని యేర్పఱచెను. పాచికలుద్రోచిరి. అకటా ! విధి ! ధర్మరాజోడిపోయెను.

పాండవులు ద్రౌపదియుఁ బ్రతిజ్ఞాప్రకార మరణ్యమునకుఁ బ్రయాణమైరి సర్వాభరణములుఁ బరిత్యజించి, నారచీరలు గట్టుకొని భీష్మాదికురువృద్ధులకు ధృతరాష్ట్రునకు గాంధారికి నమస్కరించి చిన్ననాఁటనుండియుఁ జదివికొని, పట్టాభిషేక

మై దిగ్విజయముచేసి యింతటివారు లేరని యందఱుం బ్రశంసిం ప సంచరించిన హస్తినాపురమును వదలి మహాశోకమున ఘో మ్యానుగమ్యమానులై వారు చనిరి.

“చ. తడిసిన యేకవస్త్ర పరిధానముతోడ విముక్తకేశియై
తొడరుచు దుఃఖభావమున ద్రోవదిపోయె మహాహవంబునం
బడినని జేశమిత్రహిత బంధుజనంబుల శోకవేదనం
గడుకొనియిట్లు లేగుదురు కౌరవభామినులంచుఁ దెల్పుచున్”

కుంతి విదురునింటనుండెను.

పదునొకండవ ప్రకరణము.

అరణ్యవాసము.

పాండవులరణ్యవాసమునకుఁ బోవుచున్నారని విని పౌ రులందఱు వారిని వెంబడించిరి. ధర్మనందను నధర్మదూ్యతము న నోడించి యరణ్యములకుఁ బంపుచున్న దుర్యోధను నేలుబ డి సహించి యుండుటకన్నఁ బాండవులతో నరణ్యములకుఁ బోయి కాయగూరలు తిని బ్రతుకుటమేలని వారికిఁ దోఁచెను. ఈవిధమునఁ దమవెంటఁ బడుచున్న జనులనందఱిఁజూచి ధర్మ రాజు, “మహాశయులారా! మీరు విచారింపవలదు. మేము మీదయచే మరలఁ బదమూఁడేండ్లకువచ్చి రాజ్యము చేసెద ము. మాయందుఁ గరుణయుంచి మరలిపొండని వేఁడుకొ

వారిని బంపెను. కొందఱుబ్రాహ్మణులు తక్క నందఱు వెను కకుఁబోయిరి.

ఇటులఁ బరమవిశ్వాసమునఁ దన్ననుగమించుచున్న బ్రాహ్మణులతోఁబాండవులు ద్వైతవనమునందు నిలువనిశ్చయిం చుకొనిరి. పాపమాద్విజులందఱుఁ గహనాంతరమునఁ గంద మూలములుఁ దెచ్చికొనఁ గష్టపడుచుండుటఁ జూచిన ధర్మరా జునకు మిగులదుఃఖము కలిగెను. ఇంద్రప్రస్థమునఁ బ్రతిదిన మనేకబ్రాహ్మణులకు సంతర్పణము చేయుచుండి నేఁడు పది మందికాహారము పెట్టలేనందులకతఁడెంతయుఁ జింతించెను. ఆవిచారముపట్టఁజాలకాతఁ డష్టోత్తరశతనామములతో సూర్య భగవానునారాధించి తనకు వీరినందఱఁబోషించు నుపాయము జూపుమని వేఁడెను. ఆతని భక్తికి మెచ్చి సూర్యుఁడాతనికొక తామ్రపాత్రనిచ్చి 'రాజా! యీగిన్నె ద్రౌపదికిమ్ము. ఆమె చేతనున్నంతకాల మది యక్షయాన్నము నిచ్చు''నని యంత ర్ధానముపొందెను ధర్మజుఁడటులె యాగిన్నెను ద్రౌపదికిచ్చె ను. బ్రాహ్మణులకుఁ దమకుఁ గావలయునన్న మాగిన్నెబోర్లిం చి నంతనె పుట్టుచుండెను. దానిసాహాయ్యమున వారు సుఖ ముగఁ గాలక్షేపము చేయుచుండిరి.

పాండవు లరణ్యమునకుఁబోయిరని విని శ్రీకృష్ణుఁడు వా రిఁజూడ నేతెంచెను. కాంపిల్యమునుండి ధృష్టద్యుమ్నుఁడు వ చ్చెను. వీరు పాండవులతోఁ గొంతకాలముండిరి. వారు దమ

యింద్లకుఁ బోవునపుడు సుభద్రను సుభద్రాకుమారుఁడగు నభి మన్యునిఁ గృష్ణుఁడు ద్వారకకుఁ గొనిపోయెను. ద్రౌపదికి నైదుగురు కుమారులుగలరు. వారిని ధృష్టద్యుమ్నుఁడు తనతోఁగొనిపోయెను. పాండవులును, ద్రౌపదియు బ్రాహ్మణులతోఁగలసి వనవాసము చేయుచుండిరి.

యుధిష్ఠిరుని హృదయ మనేకవిధములఁ బరితపించుచుండెను. ఆతని కేమియుఁ దోఁపక విచారమున నందఁదుఁ దిరుగుచుండెను. అరణ్యవాసమైన పిమ్మట నజ్ఞాతవాసము నిజముగ సమాప్తమైనను దుర్యోధనుఁడు తమకు రాజ్యమిచ్చునా? ఈయకున్న యుద్ధముతప్పదు! తమయన్నదమ్ము లైదుగురు కౌరవసేనల జయింపఁగలరా? ఈగతినాతఁడు సంతాపము చెందుచుఁ బిచ్చివానివలెఁ దిరుగుచున్న నొకనాఁ డతనికి వ్యాసుఁడు కానిపించి యతని నోదార్చి “నీవధైర్యము పొందనవసరము లేదు. ధర్మపరుఁడవుగాపున నీకు జయమగును. నాయొద్దఁ బ్రతిస్మృతియను నొకవిద్యకలదు. నీకు దాని నుపదేశించెదను. దానిని నీవర్జునున కుపదేశించి వానిని దానిచే దేవతల నారాధింపుమనుము. వానికి దేవతలవలన దివ్యాస్త్రలాభము కలుగును. మీరు శత్రువుల సుఖముగా జయించెదరు” రని చెప్పియతని కాదివ్యమంత్ర ముపదేశించి తనయాశ్రమమునకుఁ బోయెను.

వ్యాసుఁడేగిన పిమ్మట ధర్మరాజర్జునునకుఁ బ్రతిస్మృతి నుపదేశించి, భవాది దిక్పాలుర దానిచే నారాధించి దివ్యా

స్త్రములు సంపాదింపుమని యాజ్ఞాపించెను. సోదరునాజ్ఞ ననుసరించి యాతఁడు తపస్సుచేయుట కింద్రకీలపర్వతమునకుఁ బ్రయాణమయ్యెను. భర్తలందఱిలో ద్రౌపది కర్జును నందెక్కుడనురక్తి. అర్జునునకు నామెయందనురాగమె. అయినను వారు కార్యసాధనమునకై యొకరినొకరు కొంతకాల మెడఁబాసి యుండవలసెను. ద్రౌపది కన్నీళ్ళు నించుచు భర్తను సాగనంపెను.

గాండీవము నక్షయతూణీరములుఁ దనకు రక్షగా నర్జునుఁ డింద్రకీలపర్వత మెక్కి ముందునకు నిర్భయముగ నడచెను. కొంతదూర మేగినతరువాత వెనుకనుండి ''యాఁగు, యాగు'' మనియొకధ్వని యాతని చెవులఁబడెను. వెనుకకుఁజూడ నొక చెట్టుక్రింద వృద్ధమునియొకఁడు కానిపించి ''యాశరాసన మేమి? నీవేమి? యిచ్చటదానితో నీవుప్రవేశించుట యేమి? యనెను. అర్జునుఁడామునిమాటలువిని వినయముతో ''నయ్యా నేను తపోధనుఁడఁనుగాను. ఆత్మరక్షకై బాణాసనతూణీరముల బూనితి'' ననెను. అంతలో మునికిఁబదులుగ సహస్రాక్షులుం బర్వనిశానక్షత్రప్రభాభాసమానములై గానిపింప సురేశ్వరుఁడతనియెదుట నిలిచెను. అర్జునుఁడును సాష్టాంగముచేసి ''తండ్రీ! నాకు దివ్యాస్త్రములిమ్మని'' వేఁడెను. ఇంద్రుఁడు కుమారునాదరించి, ముందుగ నీశ్వరునిందిక్పాలురనాశ్రయించి వారిచే వరములనుగైకొనుము. అట్లైన నేనుఁ జేయునది చేసెద'' నని యంతర్ధానము చెందెను.

అర్జునుఁ డాచెట్టునీడనె నిలిచి యీశ్వరునిఁగూర్చి యుఁ దపము మొదలుపెట్టెను. ఈశ్వరుఁడతనిఁ బరీక్షింపఁదలఁచి మూకాసురుఁడను నొక రాక్షసునిఁ బంపెను.

చ. పశుపతి చోదితుండగుచు భాసిలి మూకుఁడు పందిరూపమై
దశదిశలన్నలంగుచును దానటనుండి ఘుర్ఘురించుచున్
దశనపురాపిడింబొడము దట్టపుటగ్నికణంబులన్ వనిన్
విశదమొనంగఁ జేయుచును వేఁజనె నర్జునుఁ జీల్చబోయునన్
(శ్రీకృష్ణభారతము)

తనపైకిఁగోపముతో వచ్చుచున్న యాపందిని నర్జునుఁ డేసెను. అంతలోనె యాంపైపునుండి మఱియొక బాణమాకిటి దేహమున నాటెను. అది చచ్చి నేలపైఁబడెను. వెనుకనుండి యొకకిరాతుఁడువచ్చి "నృపకుమారా! నేనుగొట్టఁబోయిన దాని నీవేలయేసితివి! నన్నవమానించెదవా? నాతో యుద్ధముచేయుమని యతనిఁ దాఁకెను. అర్జునుఁడు వెనుదీయక నిలచెను. వారిద్దఱు బాణవర్షములఁ గురిపించుకొనిరి. సామాన్యబాణముల కాకిరాతుఁడు లోఁగనందున నక్షయతూణీర ముపయోగింపఁదలఁచి చూచిన నందొక బాణమైన లేకపోయెను. గాండీవమెత్తి వానింగొట్టఁబోవ వాఁడది చుల్కఁగా లాగికొనెను. గాండీవము పోయినందునఁ గోపమువచ్చి ద్వంద్వయుద్ధము చేయఁబోవ వాఁడర్జునుని విల్లవానినెత్తికొనిన ట్లెత్తుకొనెను. ఆకిరాతుని బాహుపీడనమున నర్జునుఁడు మూర్ఛపోయి నేలపైఁబడెను.

అతఁడు తెలివివచ్చిచూచునప్పటికిఁ గిరాతుఁడు నవ్వుచు నిలుచుండెను. అర్జునుఁడు మెల్లఁగ లేచి శివపూజచేసి కిరాతుని మరలఁ దాఁకవచ్చెను. వానిదగ్గఱకుఁబోవఁ దాను బూజచేసినదళములును బూవులుఁ గిరాతునితలపైఁ గానిపించెను. కిరాతుఁడు కాఁడు శివుఁడని యర్జునుఁ డాతని ననేకవిధముల స్తుతించెను. శివుఁడు నర్జునునందు దయవచ్చి తన నిజస్వరూపముఁ జూపి దివ్యాస్త్రము లుపదేశించి యంతర్హితుఁడయ్యెను. తక్కినదిక్పాలురు నతని కనేకాస్త్రములిచ్చిరి. ఇంద్రుఁడును వచ్చి తనకుమారు నమరావతికిఁబిలుచుకొని పోయి దివ్యాస్త్రములుపదేశించి యతనిగాండీవమున నెన్నటికి నలిగిపోనిత్రాడును, తనువునకభేద్యమగుకవచమును, శిరమున సూర్యునివలెఁ బ్రకాశించు కిరీటమును, దేవదత్తమను శంఖమునిచ్చి కొన్నాళ్ళచ్చటనుంచుకొని మరలఁ దనదివ్యరథమున నతనిఁ దనసోదరులదగ్గఱకుఁ బంపెను. చిరకాలము తపస్సుచేసి దివ్యాస్త్రములు సంపాదించుకొనివచ్చిన సోదరుని జూచి వారు చాలసంతోషించిరి.

భీముఁడొకనాఁడు వేఁటకుఁబోయి రాత్రియైననింటికిరాఁడయ్యెను. ద్రౌపదిధర్మరాజునకది చెప్పియాతనివెదకుమనిప్రార్థించెను. అతఁడుఁదమ్ముని వెదకివెదకి యెందునుగానక తుదకొక కొండగుహలోనికిఁబోయెను. భీముఁడచ్చటఁ గొండచిలువచేఁ జుట్టఁబడి పడియుండెను. ధర్మరాజు తమ్ముఁడు చనిపో

యెననుకొనెను కాని భీముఁడన్నా! నన్ను విడిపింపుము. ఇఁకనా లసించినఁ బ్రాణము వోవునను. ధర్మరాజప్పుడాయజగరముతో "నహివల్లభా, వీఁడునాతమ్ముఁడు. వీనిని వదలిపెట్టుము నీకుఁ గడుపునిండనాహారముఁ దెచ్చిపెట్టెద" ననెను. పాము మాటాడక భీమునిశరీరమువరకు మఱింతగట్టిగఁ జుట్టుకొని "ధర్మజా! నీవు నేనడిగిన ప్రశ్నములఁ జెప్పెదవేని నీతమ్ముని వదలెదను. లేనిచో మ్రింగెద" ననెను. ధర్మరాజజగరప్రశ్నములకుఁ బ్రత్యుత్తరము లియ్యసమ్మతించెను.

అజగరమతని ననేకవిషయములడిగెను. యుధిష్ఠిరుఁడన్నిటికిఁ దగినట్లు ప్రత్యుత్తరములిచ్చెను. ఆపామతని వివేకముఁ గని మెచ్చి భీమునివదలిపెట్టెను. భీముఁడీవలికివచ్చునంతలోఁ బాముదివ్యతేజఃపటలవిరాజితుఁడగు నొక మహాపురుషుఁడై, యుధిష్ఠిరుముందునిలిచి, "కుమారా! నేనుమీవలెనె చంద్రవంశమునఁ బుట్టితిని. నాపేరు నహుషుఁడు. అనేకయాగములు చేసి ఘోరతపమొనరించి యింద్రుఁడనైతిని. నేనొకనాఁడు బ్రహ్మరథమునఁ బోవుచు, జరాభారమున నగస్త్యుఁడు మెల్లఁగ నడచుచుండఁ గోపించియతనిందన్నితిని. ఆమహర్షి నాగర్వముఁజూచి యజగరమవగుమని శపించెను. నేను దత్క్షణమె పల్లకి నుండి క్రిందఁబడితిని ఆశాపముసహింపనేరక శాపమోక్షణముం దయచేయుమని ప్రార్థింప నతఁడు కరుణామయుఁడై, నీకడకు ధర్మరాజువచ్చును. వానివలన నుత్తమజ్ఞానము తెలి

సికొని శాపమోక్షణము పొందు'' మనిచెప్పెను. నాయనా! నేఁడు నీవలన నాకు తత్త్వజ్ఞానముగలిగినది. నేనిఁక స్వర్గమునకుఁ బోయెద దయయుంచుమని నహుషుఁడమరలోకమున కేగెను. ధర్మజుఁడు తమ్ముని వెంటఁబెట్టుకొని తనకుటీరముఁ జేరెను.

పాండవులవృత్తాంతమంతయు దుర్యోధనుఁ డరణ్యము నుండి వచ్చినయొక బ్రాహ్మణునివలన వినెను. అర్జునుఁడు తను వుతోనె స్వర్గమునకుఁబోయి యింద్రునివలన దివ్యాస్త్రలాభ ముఁ బొందెనని విని మిగులదుఃఖించెను. అజ్ఞాతవాసమైన త రువాత వారు రాజ్యమిమ్మందు రేమోకదా ? అప్పుడు వారిని గెలుచుట కష్టము. ఇప్పుడె వారి నరణ్యములఁబట్టుకొని సంహ రించినమేలు. అదియుఁగాక పూర్వము సభయందుఁదన్నుఁజూచి నవ్విన ద్రౌపదినొకమాఱు హేళనము చేయుటకన్నఁ బరమా నందముకలదా? ఇదియంతయుఁదలఁచి దుర్యోధనుఁడు తన స్నేహితులతో నాలోచించెను.

వారందఱుఁ గలసి యొకయుపాయముఁబన్నిరి. ద్వైత వనమున ధృతరాష్ట్రుని పశువులు మేయుచుండెను. వానిఁజూ చివచ్చుటకనుజ్ఞ యిమ్మని ధృతరాష్ట్రు నడిగిరి. ధృతరాష్ట్రుఁడు ,,చాలు జాలు నివివఱకు సంభవించినయపకీర్తిచాలు. అచ్చటఁ బాండవులున్నారు. మీరు వారికపకారము చేయఁజూచెద''ర నెను. అంత దుర్యోధనుఁడు, మేము వారిపొంతకుఁబోవ''మని వాగ్దానముచేసెను. తర్వాత దుర్యోధనుఁడు కొందఱు సైనికు

లతోఁ గర్ణాదులు వెంటరా నరణ్యమునకు వచ్చెను. ఆవనమునం దొక గంధర్వకాసారము కలదు. ఆ చెఱువుగట్టునఁ జిత్రరథుఁ డను గంధర్వుఁడొకఁడువఱకె వచ్చిదిగెను. దుర్యోధనుఁ డాస మీపముననె విడిసెను.

పగలంతయు దుర్యోధనుఁడును వానిపరివారము నిష్టము వచ్చినటుల విహరించిరి. సాయంకాలమునకు దుర్యోధనుని భటులు కొందఱు చిత్రరథునిశిబిరముఁ జూచి తమరాజునకుఁ జెప్పిరి. దుర్యోధనుఁడు కొందఱుభటులను జిత్రరథునవ్వలకుఁ బొమ్మని చెప్పఁబంచెను. చిత్రరథుఁడామాటలకుఁ గోపించియాసైనికులఁ జెఱపట్టెను. దుర్యోధనుఁడు సేనతోవచ్చి గంధర్వులముట్టడించెను. ఆ రెండుసేనలకును ఘోరముగఁ బోరాటము జరిగెను. ఆ యుద్ధమున నిలువలేక కర్ణుఁడు పాఱిపోయెను. సేనయంతయుఁ జెల్లాచెదరయ్యెను. చిత్రరథుఁడు దుర్యోధనుని బట్టి తనరథమునఁ బెట్టుకొని యాకాశమున కెగిరెను దుర్యోధనుని యంతఃపురకాంతల గంధర్వులు చెఱపట్టిరి. వానిపరిజనులలోఁ గొందఱు ధర్మరాజుదగ్గఱకుఁ బోయి దుర్యోధనునిఁ గాపాడుమని వేఁడుకొనిరి. ఆసమయమున ధర్మరాజొకయజ్ఞము చేయుచు దీక్షయందున్నందునఁ దనతమ్ముల వారికి సాహాయ్యముచేయ నియమించెను. భీముఁడు "వారికేలసాహాయ్యము చేయవలయును? మనకుఁ జేసినయుపకారమునకా?" యనెను ధర్మరాజామాటలు విని "భీమసేనా! దుర్యోధనాదుల కాం

తలఁ జెఱపట్టిన భరతవంశమునకంతకు నవమానముకాదా? గృహకలహముఁ దలఁచియిట్టి పరాభవముగలుగఁ జూచుచుండ వలసినదేనా" యనిమందలించెను. అంత భీమార్జునులు గంధర్వులఁ దాఁకిరి. ఆకాశమార్గమునఁ బోవుచున్న చిత్రరథుని నర్జునుఁడనేకబాణములు వేసియరికట్టి చెఱపట్టెను. అంతఁ జిత్రరథుఁడు "పార్థా! మీరుమిమ్ము వెక్కిరింపవలయునని వచ్చినాఁడు. ఇంద్రుఁడది కనిపెట్టి వీనికి గర్వభంగముసేయ నన్నంపినాఁడు. వీనినిఁ గొనిపోని" మ్మనెను. అర్జునుఁడు "వీనిని విడిపింపుమని మాయన్నగారి యాజ్ఞ మనమిద్దఱమాయనయొద్దకుఁ బోవుదము. ఆయన చెప్పినటులఁ జేయవచ్చు"నననెను. అప్పుడా చిత్రరథుఁడు దుర్యోధనుని కాళ్లుచేతులుఁగట్టి యుధిష్ఠిరుముందరఁ బెట్టి "ధర్మరాజా! వీడుమిమ్ము వెక్కిరింపవచ్చినాఁడు. వీనిఁ గరుణింపవద్దని" చెప్పెను. యుధిష్ఠిరుఁడు "గంధర్వరాజా, నన్నానందింపఁ జేసెదవేని వీనిని వదలు మనెను. చిత్రరథుఁడును వానిని వదలిపెట్టెను. అంత దుర్యోధనుఁడు లజ్జావనతవదనుఁడగుచు మరలిచని కర్ణునిఁగలిసికొనెను. కర్ణుఁడాతనిఁ జేరి "దుర్యోధనా! నీపరాక్రమముఁ బొగడఁగలనా గంధర్వులనోడించివచ్చితి" వనెను దుర్యోధనుఁడా మాటలువిని "కర్ణా! నాపాటులేదని చెప్పెను. చిత్రరథుఁడు నన్నుఁ జెఱపట్టికొన నర్జునుఁడు విడిపింపవలసి వచ్చెను. పాండవుల వెక్కిరింపవలయుననివచ్చి నేనే పరాభవముపాలుగావలసెను. నాకు రాజ్యమువద్దు. నేనికఁ బ్రదుకఁ

జాను. ఇచ్చటనె ప్రాయోపవేశముచేసెద"నని కంట నీళ్లు పెట్టుకొనెను. అంతఁ గర్ణుఁడాతనినెమ్మదిగ బ్రతిమాలుకొని హస్తినాపురమునకుఁ గొనిపోయెను.

పండ్రెండవప్రకరణము.

అజ్ఞాతవాసము.

అరణ్యమునందుఁ బాండవు లనేకకష్టములు పడినను వారికి దానికిఁ దగినలాభము గలిగెను. వారికచ్చట మహామును లనేకులు కనఁబడిరి. వారలవల్లఁది ధర్మరాజు నానాధర్మము లు దెలిసికొనెను. పురాణేతిహాసము లెఱింగె. ఒకొక్కప్పుడు దేవసాక్షాత్కారమును వారికిలభించెను. ఇటుల మెల్లమెల్లఁ గ నరణ్యవాసవత్సరములు సమాప్తి కావచ్చెను.

అప్పుడు ధర్మరాజు బ్రాహ్మణులనందఱఁ దమతమ గృహములకుఁ బొమ్మని వేఁడుకొనెను. ధౌమ్యునిఁ దమయగ్ని హోత్రములు సంరక్షింపఁగోరెను. తక్కిన పరిచారకుల హస్తినాపురమునకుఁ బంపెను. ఇటులందఱుఁ జనినతర్వాత నతఁ డనుజులతోఁ దామెచ్చట నజ్ఞాతవాసము చేయఁదగునని యాలోచించెను. చూడఁజూడ మత్స్యదేశ మనుకూలముగ నున్న

ట్లుతోఁచెను. ఇఁక నెవ్వరెటులఁ దమ్మెవ్వ రెఱుఁగక యుండు లాగునఁ బ్రవర్తింపవలయునో నిశ్చయించుకొనవలయును.

ధర్మరాజు తాను బ్రాహ్మణవేషముఁ దాల్చి కంకుఁడను నామమున మత్స్యరాజుఁ గొల్చెదననెను. భీముఁడు, "నేను బాగుగ వంటచేయఁగలను. వలలుఁడని పేరు పెట్టుకొని విరటుని సేవించెద"ననెను. అర్జునుఁడు "నేనింద్రునితో స్వర్గమునకుఁ బోయినప్పు డచ్చట నూర్వశి నన్ను మోహించి నేనామె యందాసక్తిఁజూపనందునఁ గోపించి నపుంసకుఁడవు గమ్మని నన్ను శపించెను. ఇంద్రుఁడు నాయలౌల్యమునకు సంతోషించి యాశాపమజ్ఞాతవాసవర్షమున నుపయోగించునట్లనుగ్రహించెను. కావునఁ బేడినై విరటుని బిడ్డలకు నాటపాటల నేర్పుచుందును. నాపేరు బృహన్నలయని చెప్పెద"ననెను. నకులుఁడు నాకశ్వశిక్షయందుఁ బ్రజ్ఞకలదు. దామగ్రంథియను పేర విరటుని గుఱ్ఱములఁ గాచుచుండెద"ననెను. సహదేవుఁడు, "నేను పశుచికిత్సయందారి తేఱినవాఁడను. కావున నేను తంత్రీపాలుఁడను పేర నాతని పశువులఁ గాచుచుఁ గాలక్షేపము చేసెద"ననెను ద్రౌపది, "నేను సైరంధ్రివేషముఁ దాల్చి విరటుని రాణికిఁ బనులుచేయుచుందును. నాపేరడిగిన మాలిని యని చెప్పెద"ననెను.

ఇటుల వారందఱుఁ జేయదలచిన వృత్తులు నిశ్చయించుకొని విరాటనగరమునకుఁ బోయిరి. అటులఁబోయి నగరోత్త

రభాగమున శ్మశానవాటికయందొక పెద్దజమ్మిచెట్టుక్రిందికి వచ్చిరి. దానిశాఖ లల్లిబిల్లిగ నల్లుకొనిపోయెను సాతెగూళ్లు ముద్దలుముద్దలై వ్రేలాడుచుండెను. అందుఁబట్టపగలె దయ్యములు నాట్యమాడుచుండెను. అదిచూచి యర్జునుఁ "డన్నా! యీచెట్టు నెవరుఁజేరరారు. పగలె పిలిఁజూడ భయమగుచున్నది. మనయాయుధములిందు దాఁచికొనెద" మనెను. అందఱు నట్లుఁజేయ సమ్మతించి తమతమ యాయుధములఁదీసి కట్టకట్టి, యాసమీపముననె పడియున్న యొకచచ్చిన యెద్దును జూచి, దానిచర్మమొలిచి యాయుధములకుఁజుట్టి, దానినెవ్వరుఁ జేరకుండునటుల శవాకారముగఁజేసి కొమ్మలలోనడుమ వ్రేలఁగట్టిరి. దీని నింకను భీకర మొనరింపఁదలఁచి యాకట్టపై నొక జీర్ణశవమునుఁగూడ నంటఁగట్టిరి. అంతధర్మరాజు చెట్టునకుఁ బ్రదక్షిణముచేసి తమయజ్ఞాతవాసము నిర్విఘ్నమొనరింపుమని ధర్మదేవతకు నమస్కరించెను. ధర్మదేవతయు నాతని విన్నపమాలకించి ప్రత్యక్షముగ నభయమిచ్చెను.

నాఁడు విరాటరాజు మందిరబహిరంగణమునఁ గొలువుండెను. యుధిష్ఠిరుఁ డవనీసురవేషమున నచ్చటకువచ్చి, "రాజా! నేను సకలధర్మశాస్త్రములుఁ జదివిన బ్రాహ్మణుఁ డను. నీయొద్దనుండవలయునని వచ్చితి" ననెను. విరాటనృపాలుఁడాతని మృదురీతిఁజూచి యాదరముకలుగ 'నటులెయుండు' మనెను. ఇఁకఁ గొంతసేపటికి భీముఁడొక పెద్దగరిటె భుజమునఁ

బెట్టుకొనివచ్చి "రాజా! నేను బాగుగ వంటచేయఁగలను. న న్ను మీ సేవకులలోఁ జేర్చుకొనుఁడని" యడిగెను. విరటుఁడ తని మహాకృతిఁజూచి ప్రీతహృదయుఁడై వానినిఁ దనవంట యింటఁ బనిఁగొనవియమించెను. తర్వాత నొకమహాత్ముఁ డర్జునుఁడాసభకువచ్చెను. అతని సుందరరూపముఁజూచి యి ట్టివాఁడు నపుంసకుఁడయ్యెనని యచ్చటి వారందఱు దుఃఖించి రి. అతఁడు రాజముందఱకుఁబోయి నిల్చి, ‹దేవా! నేను బాలి కల కాటపాటలునేర్పఁగలను. నన్ను బృహన్నలయందురు. మీ కొమార్తెలను నాచేఁజదువు చెప్పించెదరేని వారిని నృత్యగీత ములందు గంధర్వులతో సమానలఁజేసెద" ననెను. విరటున కుత్తర యను నొకకూఁతురు కలదు. దానికిఁ జదువు చెప్పింపవ లయునని యాతఁడు తలపోయుచుండెను. కావున నర్జును నాతఁ డంతఃపురమున నుండనాజ్ఞాపించెను. పిమ్మట నకులసహదేవు లునువచ్చి విరటునొద్దఁ జేరిరి.

ద్రౌపది మలినవస్త్రముల ధరించి హీనకులసంజాతవ లెఁ బట్టణములోనికివచ్చి, రాజాంతఃపురమార్గమునఁబోవుచుం డెను. ఆజీర్ణపరిధానములందైన నామె సౌందర్యము మఱుగు పడక ప్రకాశించుచుండెను. పనిపాటులులేని కొందఱామె వె నుకఁ జప్పటలుచఱచుచు నడుచుచువచ్చిరి. ఆయల్లరిఁజూచి వి రాటుని రాణి తనదాసింబంపి ద్రోవదినిఁ దనదగ్గఱకుఁ బిలి పించెను. అంతద్రౌపది ‹‹దేవీ! నేను సైరంధ్రినై యుండ

పలసి. నా పేరు మాలిని. ఈనగరమున నెచ్చటనైనఁ గొలువు కుదురునేమోయని వచ్చినాను. నీకు దాసియక్కఱ లేదా'' యనెను. అంత సుధేష్ణ నవ్వుచు "నింతయందముగ నున్నదాని నెవ్వరు చేరనిచ్చెదరు? మగవా రందమైనయాఁడుదాని నుపేక్ష చేయరే'' రనెను. అంత ద్రౌపది "తల్లీ! నన్నైదుగురు గంధర్వులు పెండ్లిచేసికొనిరి. నన్నెవ్వరైనఁ దాఁకిరేని వారైదుగురువచ్చి పరిమార్చెదరు. కావున నాజోలికెవ్వరును రా'' రనెను. సుధేష్ణయు సంతోషించి ద్రౌపదిఁ దనయింటనుంచుకొనెను.

సుధేష్ణకుచితోపచారములు చేయుచు ద్రౌపది సురక్షితముగాఁ గాలముగడపుచుండెను. అజ్ఞాతవాసవత్సరము పూర్తికావచ్చెను. ఇఁకఁ బదునైదు దినములు మాత్రము మిగిలెను.

సుధేష్ణకు సింహబలుఁడను నొకతమ్ముఁడు కలఁడు. వాఁడింతవఱకు బరదేశములనుండెను. వాఁడింటికి వచ్చిన మన్నటనొకనాఁడక్కగారినిఁ జూడవచ్చినప్పుడా చేరువనున్న ద్రౌపది వానికంటఁబడెను. ఆమె లావణ్యమున కాతని హృదయము కరఁగెను. సుధేష్ణ యవ్వలకుఁ బోయిన సమయముఁ జూచి వాఁడు తనకోరిక నామె కెఱింగించెను. ద్రౌపది రోషకషాయితలోచనయై వానికిఁ దొలఁగిచనెను.

సింహబలుఁడు క్షత్రియుఁడు కాఁడు. క్షత్రియతుల్యుఁడు. వానినిఁ గీచకుఁడందురు. కీచకుఁడతిమోహమున మతిభ్రమిం

చి మారవికారము నాపుకొనలేక తన యక్కతోఁ జెప్పుకొని యెట్లయిన సైరంధ్రిని దనయింటికిఁ బంపుమని వేఁడుకొనెను. సుధేష్ణకుఁ దమ్మునియందు మక్కువ యెక్కువ. వాఁడే మడిగిన నిచ్చును. ఏమిచేయుమనినఁ జేయును.

సాయంకాలమామె ద్రౌపదిఁబిలిచి కీచకునకు ఫలాహారమును మద్యముఁ గొనిపొమ్మని యాజ్ఞాపించెను. ద్రౌపది తన దేవితోఁ, గీచకుఁడు తన కపకారము చేయఁదలఁచియున్నాఁడని చెప్పికొనెను. ఆ మాటలువిని సుధేష్ణ 'కీచకుఁడూరివారితో నెట్లున్నను మనయంతఃపుర దాసీజనుల జోలికిరాఁడు. భయములేదు పొమ్మనెను. ద్రౌపది మాటాడలేక తనకపాయము రాకుండఁ గాపాడుమని సూర్యునిఁ బ్రార్థించెను. సూర్యభగవానుఁ డావిలాపము నాలకించి యామె నపాయకాలమున రక్షింప నొకరాక్షసునిఁ దోడిచ్చెను. ద్రౌపది ఫలాహారమును సురయుఁ దీసికొని కీచకునింటఁ జొచ్చెను. కీచకుఁ డామెనుజూచినంతనే లేచి చేపట్టఁబోయెను. రాక్షసుఁ డామెకు సాయమువచ్చెను అప్పుడామె విదలించుకొని సభామందిరమునకుఁ బాఱిపోయెను. సింహబలుఁడును రాక్షసునిఁగూడఁద్రోసి యామెను వెంబడించెను. రాక్షసుఁడును లేచి వెనుకనుఁజనెను. అలో ద్రౌపది సభయందున్న విరాటునితోఁ దనకు జరిగిన పరాభవముఁ జెప్పికొనెను. సింహబలుఁ డనిన విరటునికి భయము. కావున నతఁడు డిగోదన యంతఃపురమున లేచినది. మాలో

మీరె సరిపటుచుకొనవలయునని నేను. అంత సింహబలుఁడు ను వానివెంట రాక్షసుఁడును వచ్చిరి. వారిద్దఱు నొకరినొకరు తలపడి పోరుచున్న సమయమున ద్రౌపది పాఱిపోయెను.

అటుల పాఱిపోయి యామె తిన్నఁగ భీము నొద్దకుఁ జని, "సింహబలుని జంపినఁగాని నేను నిలువలే" నని యేడ్చెను! అజ్ఞాతవాసమంతయు సమాప్తికానున్న సమయమునఁ గీచకుని మూలముగాఁ గార్యము చెడునట్లుతోఁచెను. భీముఁ డాలోచించి "నీకొక యుపాయము చెప్పెదను. కీచకుపొత్తునకు నీవనుమతించినటుల నటించి వానిని రేపురాత్రి నర్తనశాలకు రమ్మనుము. నీ బదులు నేనచ్చటనుండి వానిపొగరణఁచెద" ననెను ద్రౌపదియు సంతోషించి తన నెలవునకుఁ బోయెను.

మఱునాఁడు కీచకుఁడు సైరంధ్రి నొకమాఱు కన్నులారఁ జూడవలయునని యంతఃపురమునకు వచ్చెను. అప్పుడు ద్రౌపది మునిమునిసనవ్వులు నవ్వుచుఁ దెఱచియుఁ దెఱవని కన్నుల నల్లనఁ జూచుచు వానియందనురాగముకుదిరిన దానిలాగునఁ జూచెను. వాఁడిది చూచి "ప్రాణాలిసీ! నాయందెప్పుడు దయచేసెద" వనెను. ఆమెయు మెల్లన "సింహబలా! ఇంత తొందర చేసెదవేలు? రాత్రి నర్తనశాలకు రమ్మచ్చటఁ జెప్పెద" ననెను. కీచకుఁడు బర నందము చెంది తన యింటికిఁ బోయి యెప్పుడు చీకటిపడునా యని వేచియుండెను. ద్రౌపదియుఁ గీచకుఁడు నర్తనశాలకువచ్చునని భీమునితోఁ జెప్పెను.

సాయంకాలమైనతర్వాతఁ దనపనులన్నియుఁ జక్కఁబెట్టుకొని మెల్లఁగ మల్లయుద్ధావసర ప్రయత్నములుచేసికొని భీముఁడు నర్తనశాలలో నరుఁగుపైఁబరుండెను. సింహబలుఁడు నర్ధరాత్రమున సర్వాభరణభూషితుఁడై, సువాసనలు గుప్పుగుప్పున నెగయ నర్తనాగారముఁజొచ్చెను. ఆచీకటిలోఁ దడవికొనుచుఁ దిన్నగ భీముఁడున్న తిన్నెకువచ్చి, చేయిపెట్టి చూచి చేతికి శరీరముతగిలినందున సైరంధ్రివచ్చినదని మెచ్చి "ప్రియా! నన్ను నీకౌఁగిటఁజేర్పు" మనెను. భీముఁడును "మంచిది రమ్ము నాకౌఁగిలిమహాత్మ్యము చూచెదవులే"యని దిగ్గనలేచి వానితోఁబట్టుపట్టెను. సింహబలుఁడును గంధర్వుఁడు వచ్చెనని యూహించి వానిందాఁకెను. పైవారువచ్చిన నజ్ఞాతవాసము చెడునని భీముఁడు భయపడెను తనమర్యాదపోవునని సింహబలుఁడు భయపడెను. కావున వారిద్దఱు జప్పుడు కాకయుండునట్లు నిశ్శబ్దపద్ధతుల మల్లయుద్ధముచేసిరి. సింహబలుఁడలసి నేలకొఱిగెను. భీముఁడు వాని వీపువిఱచిచంపి చిత్రవధచేయనుత్సాహముపుట్టి కాళ్లనుఁజేతులుఁ దలయు సంచిలోఁగ్రుక్కునట్లు కడుపులోనికిఁబొడిచి వానినొక పెద్దముద్దచేసెను.

పిమ్మట భీముఁడు ద్రౌపదినిఁబిలిచి "నాకపకారముఁ దలఁచిన సింహబలుని నాగంధర్వులు చంపి" రనిగృహరక్షకులకుఁజెప్పుమనెను. అంత ద్రౌపదియు రక్షకులనుఁ బిలిచి

౮. నాపతులగుగంధర్వుల
చేఁబడిమృతిఁబొందెఁడీ సింహబలుం డీ,

పాపాత్ముని జూచుచుఁ దు మ,
ర్వ్యాపార ఫలంబు గాంచె నని పలుకుట యున్
అందఱు భయకంపితులై ముక్కున వ్రేలిడుకొని చూచుచుం
డిరి. ద్రౌపది తన శయనాగారమునకుఁ బోయెను.

పదిమూఁడవప్రకరణము.

అజ్ఞాతవాసావసానము

కీచకుని మరణవార్త దేశమందతిశీఘ్రముగ వ్యాపించె
ను. పరిసర దేశవాసులందఱు నిఁక దాము సురక్షితముగనుండవ
చ్చునని యానందించిరి. పురస్త్రీజనములు నాఁటనుండి వీధి
మొగము జూడఁగలిగిరి.

కీచకుఁడు చచ్చెనని వినినంతనె దుర్యోధనుఁడు గంధర్వుఁ
డను మిషతో భీముఁడు విరాటనగరమున గలఁడని నిశ్చయిం
చెను. ఇదిస్పష్టమైనచో నజ్ఞాతవాసభంగమగును. దానివలన
ధార్తరాష్ట్రులకు నిరంతరప్రాభవమును, పాండవులకు సంత
తవనవాసక్లేశమును గుదురును. కావున దుర్యోధనుఁడు
తనయనుమానము భీష్మాదివృద్ధులకుఁ జెప్పెను.

దుర్యోధను నాస్థానమున సుశర్మయను నొక సామంత
నృపాలుఁడుగలఁడు. అతఁడు త్రిగర్త దేశమునకు రాజు. పూర్వ
మొకపర్యాయము విరాట సేనలాతని దేశముఁ గొల్లఁగొనెను.

ఆక్షేపముఁ జేసికొన నిదిసమయమని తలఁచి యాతఁడు "రా జా! దుర్యోధనా! నేను సేనలతోఁబోయి దక్షిణవిరాటనగర మునఁ గలపశుగణములఁబట్టుకొనెదను. మీరుత్తరభాగమునఁ బట్టణము ముట్టడివేయుఁడు. పాండవులందుఁ గలరేని దప్పక వి రటునకు సాహాయ్యముఁ జేయువచ్చెదరు. అప్పుడు సమయభం గముఁదెలిపి మరల నరణ్యవాసము నజ్ఞాతవాసము చేయింప వచ్చు" ననెను. భీష్మాదులు నది న్యాయమేయనిరి.

అంత భాద్రపదబహుళాష్టమినాఁడు దుర్యోధను నాజ్ఞా ప్రకారము త్రిగర్తదేశాధీశ్వరుఁడు విరాటనగరము సమీపిం చి దక్షిణభాగమున నున్న పశువులఁ బట్టుకొనెను. విరటుఁడది విని సుశర్మమీఁదికిఁ బోయెను. యుధిష్ఠిరభీమనకులసహదే వులును సైన్యముతోఁజనిరి. అప్పుడీ రెండుసేనలకు మహాసం గ్రామమయ్యెను. సుశర్మ మహాకోపమునఁ బోరాటము సలు పుచుఁ జివరకు విరటుని విరథుఁజేసిపట్టి తనరథమునఁ బెట్టు కొని పోవుచుండెను. భీముఁడిదిచూచి సుశర్మపైకుఱికి వాని గుఱ్ఱములఁజంపెను. ధర్మరాజు సారథిని నఱకెను. ఇది సమ యముగ విరటుఁడు సుశర్మరథముపైనున్న గదంగొని సుశర్మం గొట్టెను. భీముఁడాతనికి సాయమువచ్చి సుశర్మం గాళ్లుఁ జేతులు గట్టి ధర్మరాజుదగ్గఱకుఁ గొనివచ్చెను. సేనానాయకుఁడిట్లు శత్రువులచేతఁ బడినంతనె త్రిగర్తసేనలు పలాయనంచిత్తయ్యెను. విరటుఁడు ధర్మరాజుపరాక్రమముఁబొగడి యాతనికిఁ దనరాజ్య

మిచ్చెదననెను కాని యాతఁడు వినయముతో ,,రాజా! నీవు మమ్ముఁ బోషించుచున్నావు. నీకై మాదేహములైన నీయవలయు నైన నేనొకటడిగెదను. సుశర్మను వదలిపెట్టు" మనెను ధర్మరాజుమాటలువిని విరటుఁడు సుశర్మను వదలిపొమ్మనెను.

విరటుఁడు సైన్యములుఁ బురదక్షిణఖండమున నిట్లు యుద్ధమునఁ బ్రవర్తించుచుండ నట మఱునాఁడు దుర్యోధనుఁ డపారసేనాసమేతుఁడై వచ్చి యుత్తరగోసమూహముల బట్టెను. పట్టణమున నావార్త తెలియునప్పటికి దుర్గమున నెవ్వరును లేరు. విరటుని కుమారుఁ డుత్తరుఁడొక్కఁడె యుండెను. వాఁడైనం జిన్నవాఁడు. ఇదివఱకెన్నఁడు యుద్ధమన నెట్టిదో యెఱుఁగఁడు. వాఁడంతఃపురకాంతలచెంత ,,నాకు రథముతోలుట కెవరైననున్నచోఁ గౌరవసేనల నవలీలగెలిచి పశువులవిడిపించి తెచ్చెదననెను. ద్రౌపది యామాటలువిని ,,యుత్తరా! మన బృహన్నల రథము తోలఁగలఁడు పూర్వము ఖాండవదహనావసరమున నర్జునున కీతఁడె రథముతోలెను. ఆతనిఁ బిలిపింపు" మనెను.

ఉత్తరుఁ డర్జునుఁబిలిపించి ,,బృహన్నలా! మేము కౌరవసేనతో యుద్ధమునకుఁ బోవలెను. నీవుపూర్వమర్జునునకు ఖాండవదహనావసరమున రథముతోలితివని సైరంధ్రి చెప్పినది. నీవు మాఱుమాటాడక రావలయు"ననెను. అర్జునుఁడును గొంతతడవు హాస్యకారణమగు నటులనటించి, యుత్తరునితోఁ బోవన

దున్నతించెను. అదియుఁగాక కడచిన నాఁటితో నజ్ఞాతవాస సంవత్సరముఁ బూర్తియయ్యెను.

అర్జునుఁడు రథమునడప నుత్తరుఁడు కౌరవసేనలున్న దిక్కునకుఁబయలు దేరెను. పురబాహ్యమునశమీసమీపమునకు వచ్చునప్పటికి శత్రుసేనలన్నియు బాగుగఁగానిపించెను. ఉత్తరున క్రాభీష్మాదికురువీరులఁజూడ నొడలు గడగడ వడఁకెను. చలిచెమటపెట్టెను. వాఁడు భయమున వణఁకుచు ,,బృహన్నలా! నేను తెలియకవచ్చితిని. ఈమహాశూరుల నే నొక్కఁడ నెదిరింపలేను. ఇంటికిఁబోదము రమ్మ''నెను. అర్జునుఁడాబాలునిమాటలు సరకుఁగొనక ముందునకుఁ దోలుచుండెను. అంత నుత్తరుఁడు రథముడిగి పాఱఁజొచ్చెను. అర్జునుఁడును వానిని వెంబడించిపట్టుకొని యదలించి తిరుగ రథమునెక్కించి ,,నీవు యుద్ధముచేయకున్న నేను చేసెదను. నీవు రథము తోలు''మనెను. ఈపాత్రముంగని కౌరవసేన లమందముగ నవ్విరి.

ఇట్లుత్తరకుమారుని రథమెక్కించి శమీసమీపము నకువచ్చి వానికిఁ జెట్టునశవాకృతినున్న యాయుధములఁజూపి ,,కుమారా! పాండవులు తమయాయుధములిచ్చటఁ బెట్టినారు. చెట్టెక్కి యాకట్టఁ దెమ్మ''ని చూపెను. ఉత్తరుఁడాశ్చర్యము చెంది ,,బృహన్నలా! యాయుధములిచ్చటఁబెట్టి వారెక్కడ కుఁజనిరి''? యని యడిగెను. అంత నర్జునుఁడు ,,కంకుఁడు

ధర్మరాజు; వలలుఁడు భీముఁడు; నకులుఁడు దామగ్రంథి; సహదేవుఁడు తంత్రీపాలుఁడు; నే నర్జునుఁడను; మీామాలిని ద్రౌపది. గంధర్వుఁడను పేర భీముఁడు మీామామనుఁ జంపినాఁడు. ఈరహస్యములు నాయనుమతి లేనిదె యెవరికిం జెప్పకు" మనెను. ఉత్తరుఁడును మహానందముతో "నిశ్చయముగాఁ గౌరవుల గెల్చినాము. నందేహమువదలి రథమునడపెద" నని గాండీవమును దానితూఁణీరములను దెచ్చి యర్జునున కిచ్చెను. అంత వారిద్దఱు రథమెక్కిరి. అర్జునుఁడొకమాఱు శమీావృక్షమునకుఁ బ్రదక్షిణముగ రథముఁదోలించెను. అంతలో నాతనిశిరమునఁ గిరీటము మొలచెను. శరీరమునఁ గవచమువచ్చెను. అమరదత్తమైన దేవదత్తము చేతిలో నమరెను. అప్పుడర్జునుఁడు "జయ ! పరమేశ్వరా" యని దేవదత్తముఁ బూరించెను. ఆమహారావమున దిక్కులు పిక్కటిల్లెను. రథవారణములు మొఱలిడెను. ఉత్తరుఁడు మూర్ఛపడెను. కౌరవబలములు భీతిల్లెను. దుర్యోధనుఁ "డతఁడర్జునుఁడు. సమయభంగమైన" దనెను. భీష్ముఁడు "కాదు. అజ్ఞాతవాసము నిన్నటితో ముగిసినది. చిరాయాసమున నాగ్రహోదగ్రుఁడై యర్జునుఁడు వచ్చుచున్నాఁడు కాచికొనుఁడ" నెను. అశ్వత్థామ కర్ణుంజూచి "కర్ణా ! యర్జును నేమా చేసెదనని బీరములాడు చుండుదువు. ఏమి నేసెదవొ చూపు" మనెను.

దేవదత్తరవమున సకలసత్త్వములు దిగ్భ్రాంతములై యున్నంత గాండీవనిర్ముక్తకాండప్రకాండము లకాండధారా

ధరజలధారలఁబోలెఁ గౌరవసైన్యములఁగప్పెను. ఆసైన్యమంతయు రెండుపాయలయ్యెను. అర్జునుఁడు తనరథమడ్డముగఁ బోలి పశుపాలకులను విడిపించెను. వారు శీఘ్రముగఁ బశువులఁదోలుకొని పట్టణములోనికిఁబోయిరి. అర్జునుబాణవర్షమునఁ గౌరవసేన కలఁగిపోవుచుండెను. కర్ణుఁడువచ్చి యర్జును నడ్డగింపఁజూచెను. వాని మొగమునను శరీరమున ననేకబాణములు నిండెను. ఆబాధనోర్వఁజాలక కర్ణుఁడు పాఱిపోయెను. ద్రోణాచార్యుఁడు మూర్ఛిల్లెను. భీష్మునిగుఱ్ఱములు నాశనమయ్యెను. సారథి చచ్చెను. ఆతనివిల్లుఁగూడ విఱిగెను. అంత నాతఁడు వెనుకకుఁజూడక పఱవసాగెను. వీరందఱు నిట్లుపోవుటఁ జూచి దుర్యోధనుఁడతిదైన్యమున "నాగతియేమి? కొంచెము నిలువఁబడు" డని వారిం బ్రార్థించెను. అర్జునుఁ డతనిముందఱకువచ్చి "దుర్యోధనా! యిది దొంగజూదమనుకొంటివా? పౌరుషము నిలుపు" మనెను. అర్జునుఁడు దుర్యోధనుని మీఁదికేవచ్చినాఁడని పాఱిపోవుచున్నవారందఱు నాతనికడ్డమువచ్చిరి. అర్జునుఁ డనేకబాణముల వారలఁ జీకాకుపఱచి తుదకు సమ్మోహనాస్త్రము ప్రయోగించెను. దానిబలమున బలగమునందలి యేనుఁగులన్నియుఁ గునికిపాట్లుపడెను. గుఱ్ఱములు నిద్రపోవుచు నిల్వఁబడెను. యోధులాయుధముఁలువదలి పడియుండిరి.

అందఱాగతి నిద్రావివశులై యున్నసమయమున నర్జునుఁడు దుర్యోధనాదికుమారుల వధింపననువుగానున్నను దన

సోదరులప్రతిజ్ఞలందలపోసి యూరకుండెను. మఱియుఁ గొంత సేపటికి వారు మేలుకొని తమపరాభవమునకుసిగ్గుపడి హస్తినా పురమునకుఁబోవమరలిరి. అర్జునుఁడును వారినిగొంతవఱకుఁ దఱిమి భీష్మద్రోణులకు వినఁబడునట్లుగాఁ బోయివచ్చెద' నని చెప్పి దుర్యోధనునితోఁ జెప్పునట్లుగ మకుటాగ్రరత్నముల రెండుబాణములచేఁ బడగొట్టి వెనుకకుఁ దిరిగెను.

మరల శమీవృక్షముదగ్గఱకువచ్చి రథమాపి, దివ్యకిరీట కవచదేవదత్తముల నంతర్ధాన మొందించి గాండీవతూణీరముల ను బదిలముగఁజెట్టుమీఁద నెప్పటియటుల దాఁచియింటికివచ్చు చు నర్జునుఁడుత్తరునితోఁ "కుమారా! కౌరవబలములను నీవే గెలిచినట్లుచెప్పుము. క్రమక్రమముగ నిజము తెలియును లే" యనెను. ఉత్తరుఁడు నటులె "చేసెద" ననెను.

వీరిద్దఱిచ్చటఁ గొంత రాటము నడపుచుండ, సుశర్మనోడిం చి విరటుఁడు పురప్రవేశముచేసెను. అంతఃపురమునకువచ్చిన తోడనె యుత్తరుఁడాహవ మొనరింపఁబోయెనని చెప్పిరి. పా పమావృద్ధభూవరుఁడు కుమారుఁడేమయ్యెనో యని తహతహ పడుచుండెను. ఎటులైనఁగాలముఁ గడపఁదలఁచిధర్మరాజు నాతఁ డు జూదమాడుచుండిరి. అంతలో నొకఁడువచ్చి యుత్తరుని విజయ మువసీకునకుఁజెప్పెను. విరటుఁడానందపతరంగితాంతరం గుఁడై నగరమున నుత్తరువిజయము బ్రకటింపనాజ్ఞాపించెను. ఆ మాటలువిని ధర్మరాజు! "రాజా! యుత్తరుఁడా సేనజయింపలే

డు. బృహన్నల జయించెను బృహన్నలవిజయముఁ జాటింపుమ ను" మనెను. విరటుఁ డామాటలకుఁ గోపము రాఁగా ధర్మరాజుం బాచికలతోఁ గొట్టెను. పాపమాతని ముఖమున రక్తము వచ్చునట్లు గాయము పడెను. అనమీాపమున నెయున్న ద్రౌపదివచ్చి రక్తము క్రిందపడకుండఁ దనచీరచెఱఁగుతో నొత్తెను.

అంతలో ద్వారపాలకుఁ డుత్తరబృహన్నలలు వచ్చినారనిచెప్పెను. ధర్మరా జామాటలువిని బృహన్నల నావలనుంచి యుత్తరునిలోనికిఁ బిలుచుకొనిరమ్మనిచెప్పెను. ఆతఁడు తనకుఁ దగిలిన గాయముఁ జూచిన నర్జునుఁడు విరటు నేమిచేయునోయని భయపడెను. ఉత్తరుఁడు లోనికివచ్చినంతనె విరటుఁడు వానిఁ గౌఁగిలించికొని నాయనా! నావంశపావనమైనదిరా! నీ వొక్కఁడవెట్లు కౌరవవీరుల జయించితివని యానందబాష్పముల బాలకునిశిరము దడిపెను. అంతనుత్తరుఁడు "తండ్రి! నేనేమియుఁ జేయలేదు. పురబాహ్యమున నొకదివ్యపురుషుఁడు నాకుసాయము వచ్చి యవలీలఁ గౌరవులఁ బాఱదోలినాఁ"డని యంతలో ధర్మరాజునకుఁ దగిలినగాయముఁ జూచి యులికిపడి "కంకున కేలగాయము పడిన"దనియడిగెను' అంతవిరటుఁడు "నేను నీజయముఁ బ్రకటింపుచునఁగ నీతఁడు నిన్నలఁతిగాఁ బలికెను. నాకుఁ గోపమువచ్చి సారెతోఁ గొట్టితి"నవెను. ఉత్తరుఁ డాతనిపలుకు విని "తండ్రి బ్రాహ్మణుల నిట్లువనమాూవించెదవా? క్షమింపవేఁడికొను" మనెను. విరటుఁడు పశ్చాత్తాపముఁ జెందిఁ తన్ను క్షమింప యుధిష్ఠిరుని బ్రతిమాలెను.

మఱునాఁడు పాండవులందఱుఁ దమతమ నిజరూపము లతో విరటునికన్న ముందఱ సభకువచ్చిరి. ధర్మరాజు విర టుని సింహాసనమున గూర్చుండెను. తమ్ము లుచితాసనముల నుండిరి. కొంత సేపటికి విరటుఁ డచ్చటకువచ్చి నిర్భరముగ సిం హాసనమున నున్న ధర్మరాజుం జూచి నవ్వుచు, "కంకుభట్టు! నీకు మతిచెడినాయేమి? నాసింహాసనమునఁ గూర్చుండి నేను వచ్చిన తర్వాతనైన లేవవేమి"? యనెను. అంతనర్జునుఁడు.

ఉ. ఈతఁ డజాతశత్రుఁడు మహిం దగ దిగ్విజయంబుసేసె వి
ద్యాతిశయార్థి వాసవు మహాసనమైనను నెక్కనర్హుఁ డు
ద్ధ్యోతితమూర్తి కౌరవకులోద్వహుఁ డార్యనికాయసంతత
ఖ్యాతచరిత్రుఁ డీజగతిఁ గద్దియనుం దగఁడే నరేశ్వరా?

యనెను. విరటుఁడు నిశ్చేష్టుఁడయ్యెను. మెల్లగఁ జెప్పి తెల్లి "యీతఁ డజాతశత్రుఁడైన నీతనితమ్ములును ద్రౌపదియు నిచ్చటనున్నా" రనెను. అంత నందఱు నాతనిముందఱ నిల చిరి. వారినిఁజూచి విరటుఁడు, "మీవృత్తాంత మిదివఱకెఱిఁగిన మీకు నారాజ్యమంతయునైన నీయనా? తానుస్వయముగ నృత్యగీతములుచెప్పి విద్యగఱపిన యుత్తర నర్జునునకిచ్చి వివా హము చేసెదను. మీరు సమ్మతింపవలయు" ననెను. అర్జునుఁ డాతని వారించి, "విద్యాబుద్ధులు చెప్పితిని కాన నది నాకుఁ గుమారివంటిది. మాయభిమన్యునకు నీయఁదగు" నని చె ప్పెను. విరటుఁడును సంతోషించెను.

వెంటనే, యభిమన్యుని సుభద్రను, దీసికొనిరమ్మనియు నభిమన్యునకు నుత్తరనిచ్చెదరని శ్రీకృష్ణబలరాములకుఁ దెలియఁ జేసిరి. మఱియు నానామిత్రధాత్రీపతులకు వివాహాహ్వానపత్రికలనంపిరి. అంత నొకశుభముహూర్తమునఁ బాండవులుశమీవృక్షముదగ్గఱకుఁబోయి, ధర్మదేవతనుఁబూజించి, తమయాయుధములఁ దెచ్చుకొనిరి. శ్రీకృష్ణబలరామాది యాదవులు సుభద్రను నభిమన్యుని వెంటఁబెట్టుకొనివచ్చిరి. పాండవులునుఁ బెండ్లికి వారిపక్షమున వచ్చినబంధువులు నుపప్లావ్యనగరమున విడిదిచేసిరి. విరటుఁడు వారికిఁ గావలసిన భోజనగంధమాల్యాద్యుపచారములు నడపుచుండ వారచ్చట సుఖమునుండిరి. అంత నొక సుముహూర్తమున నభిమన్యువివాహమహోత్సము గావించిరి.

పదునాల్గవప్రకరణము.

సంధిప్రయత్నములు.

అభిమన్యువివాహమునకుఁ బరిసరదేశాధీశులందఱు వచ్చిరి. వీరందఱుఁ బాండవుల ధర్మప్రవర్తనముఁ బ్రకటించి వారికి వీరియందభిమానముఁ గలిగించుట మంచిదని శ్రీకృష్ణబలరాములు తలఁచిరి. జూదమునాఁ డొప్పికొనినటులఁ బదు రెండేఁడ్లరణ్యవాసముచేసి తర్వాత నొకయే డజ్ఞాతవాసము చేసి ధర్మరాజు తనప్రతిజ్ఞ నెఱవేర్చికొనెను. అయినను దు

ర్యోధనుఁ డాహ్వానము చేయక పోరి రాజ్యము వీరికిచ్చునా? రాజులందఱు సభయందు నిట్టి పలుకులను, బలరామాదులు చర్చించిరి. ఆసందర్భమున బలరాముఁడు కార్యసాధనమునకు దండ మధమోపాయమని యుపన్యసించి, యిప్పు డందు సంధిప్రయత్నము చేయుట న్యాయమని చెప్పెను. శ్రీకృష్ణుఁడును సమ్మతించెను. రాజులందఱు నవసరము కూడినచోఁ బాండవులకు సాహాయ్యము చేసెదమనిరి. అంత ద్రుపదుఁడు మధురవచనరచనాసమర్థుఁడైన తనపురోహితుని ధృతరాష్ట్రునిపాలికిఁ బంపి "పాండవులు మాట చెల్లించిరి కావున నిఁక ధృతరాష్ట్రుఁడు వారిరాజ్యము వారికీయవలయునని చెప్పు"మనెను.

ఆబ్రాహ్మణుఁడు హస్తినాపురమునకుఁ బోయెను. ధృతరాష్ట్రుఁడు వాని నెంతయు నాదరించెను. భీష్మద్రోణకృపాశ్వత్థామ కర్ణ సౌబలవిదురాదులసమక్షమున నాతఁడు "పాండవులు తమప్రతిజ్ఞఁ జెల్లించిరి కావున వారిరాజ్యము వారికీయవలయు"నని చెప్పెను. దుర్యోధనుఁడు సూదిమోపఁదగినంత నేలనైన నీయననెను. కర్ణుఁడు "నేనుండఁగఁ బాండవులను నీవు జయించుట కేమిసంశయమని హెచ్చరించెను. భీష్ముఁడప్పుడు లేచి "కర్ణా! నీదుర్మంత్రమునఁ గౌరవవంశము నశించుచున్నది. నీవు పెద్దమాటలు చెప్పి సమయమువచ్చినప్పుడు పాఱిపోదువు. గంధర్వయుద్ధము జ్ఞాపకముచేసికొ"మ్మనెను. అంతఁ గర్ణునకుఁ గోపమువచ్చి భీష్ముఁడు బ్రతికియున్నంతవఱకు నేనాయుధములు ముట్టనని సభనుండి లేచిపోయెను. దుర్యోధనాదికుమారులు

నాతని వెనుకఁజనిరి. సభ కలకలాకులమయ్యెను. ధృతరాష్ట్రుఁ డీసభాసమంతయుఁజూచి, యావిప్రునితో "నయ్యా! నేను దనవాత మాయభిప్రాయముఁ జెప్పెదను. ప్రస్తుతము మీరు పాండవులదగ్గఱకుఁ జనుఁ"డనెను. పిమ్మట ధృతరాష్ట్రుఁడు సంజయునుపప్లావ్యమునకుఁబంపెను. ఆతఁడు సామాన్యముగ, నరణ్యవాసక్లేశమునకు నజ్ఞాతవాసాసిధారావ్రతమునకును బాండవులను బాగుగ నోదార్చి పోయెనంతేకాని, రాజ్యము మాటఁదలపెట్టఁడయ్యెను.

అయినను ధర్మరాజునకు యుద్ధమునం దిష్టము లేదు. ధార్తరాష్ట్రులు నూర్గురుఁ బాండవులైదుగురుఁగలసి నూటయైదుగు రన్నదమ్ములై సుఖముగనుండుటయె యతనికభిమతము. చివరకైదూళ్లయిన నిచ్చిన సంతుష్టిపడెదనని యాతఁడనెను. శ్రీకృష్ణుఁ డీరాయబారము నడపఁబూనెను. అతఁడాకార్తిక మాసమున హస్తినాపురమునకుఁబోయి ధృతరాష్ట్రునకుఁ దన వార్త నెఱిఁగించెను. భీష్మాదులందఱు ధర్మరాజెంతయు ధర్మాత్ముఁడని పొగడిరి. భూమండలమంతయు జయింపఁగలిగిన సోదరులుండియు నతఁడింతస్వల్పముగ నడుగుచున్నపుడు త్రోసివేయఁగూడదనిరి. దుర్యోధనుఁడు మాత్ర మెప్పటివలెనె "నైదూళ్లుగాదు. ఒకసైననీయను. సూదిమోపుటకైనఁ దావీయ"నెను.

నాఁడు శ్రీకృష్ణుఁడు విదురునింట భోజనము చేసెను. మఱునాఁడాతఁడు మరలసభకువచ్చినప్పుడు దుర్యోధనుఁడాతనిఁ జెఱపట్టవలయుననితనస్నేహితులతో నాలోచించుకొనెను.

ఈలోఁ నాఁటిసభయందు నడచినవృత్తాంతమంతయు విని వ్యాసుఁడచ్చటికువచ్చెను. ఆమునిసత్తముఁడు గాంధారి దగ్గఱకుఁబోయి "తల్లీ! నీవైనఁ గుమారుని మందలింపుము. ధృతరాష్ట్రా! నీవుపేక్ష చేసిన నేమనుకొనుచున్నావు? కుల నాశనమగుఁజుమీ!" యనెను. ధృతరాష్ట్రుఁడాతనివైపునకుఁ దిరిగి, "మునివర్యా! నేనంధుఁడను; కుమారులను శిక్షింప లేను కార్యమా పాకముతప్పినది. ఇఁక నామాటలువినవు"మనెను. గాంధారి "మునిశ్రేష్ఠా! మీరుండఁగ వానినిఁ బిలిపింతు జూడుఁడ"ని దుర్యోధనునిఁబిలిచి "నాయనా! నామాటవిను. పాండవులకు దేవసహాయముగలదు వారితో సంధిచేసి కుల నాశనము తప్పింపు"మనెను. దుర్యోధనుఁడు సమాధానముఁ జెప్పక, నిలువునిలుచుండి తలిదండ్రులకైన నమస్కరింపక, మునినాథునినైనఁ జూడక గబుక్కున మరలెను.

మఱునాఁడు మరల సభయయ్యెను. అందఱువచ్చిరి, దుర్యోధనుఁడు తనస్నేహితులతో శ్రీకృష్ణునిఁ జెఱపట్ట సిద్ధముగవచ్చెను. శ్రీకృష్ణుఁడది కనిపెట్టి "మూర్ఖా! దుర్యోధనా! నేనొంటరిగా వచ్చితిని కదా యని నన్నుఁ బట్టుకొనఁ జూచుచున్నావా? ఇదిగోఁ గన్నులఁదెఱచి చూడు"మనెను. అంతలో నాతనిపార్శ్వమునఁ బాండవులు కనఁబడిరి. ఆతనిశరీరమున బ్రహ్మమహేశ్వరాది దేవతలును, బరమమునులును, గానిపించిరి. ధృతరాష్ట్రునకును దివ్యదృష్టివచ్చి యావిశ్వరూపము

జూచి "కృష్ణా! దేవా! నాకుమారు లల్పజ్ఞులు తెలియక నీకవమానము చేయదలంచిరి. శాంతింపుము శాంతింపు"మని నమస్కరించెను. శ్రీకృష్ణుఁడప్పుడు తననిజరూపముఁ దాల్చి సభామందిరమును వదలి తనత్రోవ నేగెను.

తిన్నగ నాతఁడు విదురునింటికిఁ బోయి నాటి సభావృత్తాంతమంతయుఁ గుంతికిఁ జెప్పెను. కుంతి "యన్నా! పాండవులనిఁక వచ్చి తమ క్షత్రియజన్మము సార్థకము చేసికొనుమను" మని చెప్పెను. అతఁడామెను వీడ్కొని గమనోన్ముఖుఁ డయ్యెను. శస్త్రసన్యాసము చేసి యిటనున్న కర్ణుఁడాతనిఁ గొంత సాగనంపెను. శ్రీకృష్ణుఁడు వాఁడు కుంతికుమారుఁడగుటఁ జెప్పి పాండవులతోఁ జేరుమనెను. కర్ణుఁడామాటవిని "యింతకాలము నన్ను దుర్యోధనుఁడు పోషించెను. ఆపత్సమయమున నతనివిడుచుట ధర్మము కాదు. నన్నునమ్మి యతఁడాహవోన్ముఖుఁడయ్యెను పాండవులను గెల్చుట కష్టమని నేనెఱుఁగుదు"ననెను. శ్రీకృష్ణుఁడు వాని ధర్మబుద్ధికి మెచ్చి "కర్ణా! నేనుఁ బోయివచ్చెదను. మహాకలియుగము వచ్చుచున్నది. ఈసమయమునఁ జచ్చిన వారిది పుణ్యమని భీష్మాదులకుఁ జెప్పు"మని వానిఁ బంపి తా నుపప్లావ్యమునకు వచ్చెను.

పదునయిదవప్రకరణము.

మహాసంగ్రామము.

శ్రీకృష్ణుఁ డుపప్లావ్యమునకు వచ్చి సంధిపొసఁగు నాశ లేదని చెప్పెను. ధర్మరాజును యుద్ధము చేసెదననెను. భీమార్జునులు తమ బాహుబలములకుఁ దుష్టియగునని సంతోషించిరి. అర్జునుఁ డుత్సాహమున నాబాణములచేఁ గౌరవబలమంతయు నొక దినములో నాశనముఁ జేసెదననెను. భీముఁడు ,,అర్జునా! నన్నుఁ గూడఁ గొంచెము చూడుము, దుర్యోధన దుశ్శాసనులను మాత్రము నాకు వదలుమనెను.

విరాటుఁడు తన సేనలన్నిటిని పాండవులకిచ్చెను. ద్రోణాచార్యునికొఱకు జనించిన ధృష్టద్యుమ్నుఁ దోడ్కొని ద్రుపదుఁడు వచ్చెను. యాదవబలములతో సాత్యకి వచ్చెను. శ్రీకృష్ణుఁడరుదెంచి, యర్జునునకు రథముఁ దోలఁబూనెను. తక్కిన రాజులు కొందఱు పాండవులను గొందఱు కౌరవులను జేరిరి. కౌరవులకు పదునొకండక్షౌహిణులును పాండవులకేడును సమకూడెను. పాండవసేనకు ధృష్టద్యుమ్నుని సేనాధిపతిఁ జేసికొనిరి. కౌరవులు భీష్ముని పెద్దఁ జేసిరి.

ఉభయసైన్యములు హస్తినాపురసమీపమున నున్న కురుక్షేత్రమునందుఁ జేరి యుద్ధమారంభించిరి. ఆభీకరసంగ్రామమున దినమునకెందఱో చనిపోయిరి. ఒక్కొక్కప్పుడు కా

రవులై యోడిపోవునటులుండెను. ఒకమాఱు పాండవులు నిరాశ చెందుచుండిరి. కౌరవసేనయందు భీష్మద్రోణకర్ణశల్యులున్నంతవఱకుఁ బాండవులకు జయముకలుగదని నిశ్చయమయ్యెను అందును భీష్ముని ముందట నెవ్వరు నిలువలేకుండిరి. అర్జునుఁడును వెల్లఁబోయెను. ఈవిధముగ నొకనాఁటితరువాత నొకనాఁడు భీష్ముఁ డరిసంఘములఁ దునుమాడఁగఁ దొమ్మిదిదినములు గడచెను.

భీష్మున కొకవ్రతముగలదు. యాఁడుదానితోడను, నపుంసకుని తోడను, జననకాలమందుఁ గాక నడుమ మగతనము వచ్చినవానితోడ నాతఁడు యుద్ధముచేయఁడు. పాండవులిది తెలిసికొనిరి.

పాండవసేనయందు శిఖండియను నొకరాజకలఁడు. వాఁడు తొలుత నాఁడుపుట్టువునఁ బుట్టి యీశ్వరానుగ్రహమున మగవాఁడయ్యెనందురు. పదియవనాఁ డర్జునుఁ డాతనిఁ దనముందఱఁ బెట్టికొని భీష్మునెదిరించెను. భీష్ముఁడు తన వ్రతభంగముకలుగునని శిఖండిఁ గొట్టుట మానెను అర్జునుఁడు శిఖండివెనుకనుండి బాణములవారిగఁ దాతపైఁ గురిపించెను. భీష్మునిశరీరమునందు వ్రేలెడెడమైన లేకుండ బాణములు గ్రుచ్చుకొనెను సాయంసమయమునకు భీష్ముఁడలసి నేల కొఱిగెను. అతని నిండనున్న బాణములు పఱుపవలెనుండ నాతఁడందుండెను. భీష్ముఁడు పడినంతనె కౌరవబలములన్నియుఁ బాఱఁజొచ్చెను.

అర్జునుఁడు పితామహుఁడు పడినను విచారమునఁ బాఱిపోవు
వారిని దళనాయకులును మఱలి నిశ్చేష్టులై నిలఁబడెను.

రాజులందఱునతని చుట్టుఁ జేరి. దుర్యోధనాదికుమా
రులును పాండవులును నతనిదగ్గఱకు బోయిరి. అతఁడందఱకును
దగునీతులుపదేశించెను. కర్ణుని క్షమించెను. తెల్లఁదెల్లఁబోవు
చున్న యర్జునుఁజూచి "నాయనా! నీవు క్షత్రియధర్మము
నెరవేర్చితివి, విచారింపవలదనెను. అప్పుడు దక్షిణాయనము.
కార్తికమాసము గావచ్చును.

గంగాదేవి తనకుమారుఁడు దక్షిణాయనమునఁ జనిపో
వునేమోయని సందేహించి హిమవత్పర్వతనివాసులగు గొం
దఱమునులను భీష్మునియొద్దకుఁబోయి యాతని నుత్తరాయ
ణమువచ్చు వఱకు నిలుపుమని చెప్ప బ్రతిమాలుకొనెను. ము
నులును మానసౌక స్వరూపధారులై వచ్చి యాకాశమున
శారదాభ్రబృందములవలె సంచరించుచు మృదుస్వరముల
'భీష్మా! కురుశ్రేష్ఠా! ఇది దక్షిణాయనము. ప్రాణములు విడు
వకు' మనిరి. భీష్ముఁడును "మానసౌకములారా! నేనెఱుఁగుదు
ను. ఉత్తరాయణము వచ్చినఁగాని ప్రాణములను విడువ"ననె
ను. హంసములును దిరోధానము నొందెను.

అటులఁ బడియున్న భీష్ముని రాత్రులయందుఁ గ్రూర
జంతువులు బాధింపకుండు నట్లొక యావరణము చేసి, కొందఱువా
రలఁ గావలియుంచిరి. భీష్మశరీరము నేలనంటక యున్నందున

నతని తల క్రిందికి వ్రేలుచుండెను. ఆతఁడు తనకొక తలగడ తెమ్మని దుర్యోధనునడిగెను. దుర్యోధనుఁడు చక్కని తూలి కామయోపధానమొకటిఁ దెప్పించెను. భీష్ముఁడది చూచినవ్వి „యర్జునా! నీవు నాకొక తగిన తలగడ పెట్టవే”యనెను. అప్పుడర్జునుఁడు మూఁడు బాణములు తాతతలక్రిందవైచి వాని మడిములు శరతల్పముతో సమానముగనుండునట్లు నాటించెను భీష్ముఁడు తనతల దానిపై నాపికొనెను. కొంతసేపటికి తనికి దాహమయ్యెను ఆతఁడు „శరతల్పముననున్న నాకు శరసంభూతములుగాని నీళ్లు త్రావరా”యనెను. దుర్యోధనాదులేమిచేయవలయునో తెలియఁజాలక నిలుచుండిరి అర్జునుఁడొక బాణము సంధించి భూమిలోనికిఁ గొట్టెను భూవివరమునుండి, తళతళలాడుచుఁ బాతాళధారలు దేరెను భీష్ముఁ డానీటిఁ ద్రావి దాహముఁ దీర్చుకొనెను. ఆతనికి వలయు నుపచారము లాచరింపఁదగు వారి నియోగించి కౌరవులును బాండవులుఁ దమతమ శిబిరములకేగిరి.

భీష్మునన తరము ద్రోణుఁడు సేనాధిపతియయ్యెను. కర్ణుఁడును వచ్చెను. ద్రోణుఁడు సైన్యాధికారాభిషేకసమయమున దుర్యోధను నొకవరము కోరుమనెను. దుర్యోధనుఁడు „బ్రాహ్మణోత్తమా! యుధిష్ఠిరుని బంధించి తె”మ్మనెను ద్రోణుఁడు వాని హృదయమెఱుఁగదలఁచి „యతని నేమిచేసెద”వని యడిగెను. దుర్యోధనుఁడు „యుధిష్ఠిరునిఁ జంపినఁ బాం

డవులు మనల బ్రతుకనీయరు. వానినిగట్టి తెచ్చి మరల జూద మాడించి శాశ్వతవనవాసమునకుఁ బంపిన మేలగు" ననెను.

ద్రోణుఁడు ధర్మరాజుం బెజఁపట్టెదనని ప్రతిజ్ఞ చేసెను. దుర్యోధనుఁడామాట శిబిరమందుఁ జాటించెను. పాండవులు నది వినిరి. అర్జునుఁడు "నాప్రాణములుండగ ధర్మజునెవ్వరుఁ బట్టలేరని ప్రతిజ్ఞ చేసెను. అర్జును పూనికవిని కౌరవబలమునం దుఁ బదివేవురు రాజకుమారు లర్జునుఁ జంపనైనఁ జావనైనఁ జచ్చెదమని శపథము పట్టిరి.

ఈవిధముగ, బ్రతిజ్ఞవెం ప్రతిజ్ఞ చేసి ప్రాణములపై నాస్థవదలి యుద్ధము చేయుచుండఁ బోరు ఘోరముగనుండెను. అర్జునునికుమారుఁ డగు నభిమన్యుఁడు మృతినొందెను. ఎందర జోరాజులువచ్చిరి. ద్రోణునిఁ దప్పించుకొనుటయె కష్టముగ నుండెను. ఇఁక జయించుటెట్లు?

శ్రీకృష్ణుఁ డర్జునునిఁజూచి "యాచార్యుని జయింపఁద రముకాదు. ఏదైన దుఃఖవార్తవినిన నాతఁడు పోరువదలును అశ్వత్థామ చచ్చెనను" మనెను. అర్జునుఁ డసత్యమాడనననెను. ఆసమయముననె మాళవరాజు నేనుఁగొకటిచచ్చెను. దానిపే రశ్వత్థామ. భీముఁ డానెపమున నశ్వత్థామ చచ్చెనని గట్టిగన బచెను. ద్రోణుఁడదివినెను. ఆతనిహృదయము పగిలెను. అయినను యుద్ధము చేయుచు నొకభటుని యుధిష్ఠిరుదగ్గఱకుఁ బోయి నిజము దెలిసికొని రమ్మనిపంపెను. శ్రీకృష్ణుఁడును

యుధిష్ఠిరునొద్దకుఁ బోయి మాళవాధీశునేనుఁగు చచ్చుటయు దానిపేరశ్వత్థామ యగుటయుఁ జెప్పియశ్వత్థామ చచ్చెనని యనెను. ధర్మరాజప్పు డశ్వత్థామ చచ్చెననెను.

ద్రోణుం డామాటవిని శస్త్రములవదలి రథముపైఁ గూర్చుండి ప్రాణములు వదలఁదలఁచి ప్రాణాయామముఁ బట్టెను. ప్రాణములు వదలుచున్న సమయమున ధృష్టద్యుమ్నుఁడువచ్చి యాతని నీడ్చి తలనఱికెను. ద్రోణుఁడు చచ్చినతోడనె కౌరవ వ్యూహము చెదరి పాఱిపోయెను.

ద్రోణునిమరణానంతరమున కర్ణుఁడు సైన్యాధిపతి యయ్యెను. కర్ణుఁడు పరాక్రమశాలియైనను వానికెన్నియో శాపములుగలవు. బ్రాహ్మణుఁడనని చెప్పి యసత్యముగ నస్త్రము లభ్యసించినందులకుఁ దనయస్త్రము లవసరమునకు స్ఫురింపకుండునట్లు పరశురాముఁడు శపించెను. బాణవ్యాసంగము చేయుచున్నపుడొక బ్రాహ్మణుని ధేనువున కొకబాణముతగి యది చచ్చినందున నాతఁడు కోపించి మహాయుద్ధమున రథము నేలలో దిగఁబడునటుల శపించెను. అన్నిటికిఁ దోడాతనికి రథమునడపుచున్న శల్యుఁడు నిరంతరమర్జునుం బాండవుల బాగడుచు వానికి నిరుత్సాహముఁ గలిగించుచుండెను.

ఇన్నియవరోధములున్నను, గర్ణుఁ డెచ్చటకుఁ బోయిన నచ్చటఁ భీమునకుఁ బెంటలు కుప్పతిప్పలయ్యెను. అర్జునుఁడెన్ని మాఱులో వాని బారినుండెను గాని కర్ణునికి సమయస్ఫూర్తి

నశించెను. వారిద్దఱు నొకరికొకరు తీసిపోవక పోరుచున్న సమయమునఁ గర్ణుని రథచక్రములు నేలలోదిగఁబడెను. కర్ణుఁడు రథముదిగి “అర్జునా! నారథచక్రము క్రుంగిపోయినది. నేను దీనినెత్తువఱకు బాణముల నాపుము. ఇది ధర్మయుద్ధపద్ధతి గనుక నడిగితిని కాని నీకు భయపడికా”దనెను. ఆమాటల కర్జునుఁడు మెత్తపడునేమోయని శ్రీకృష్ణుఁడు “కర్ణా! నీవును ధర్మము చేరెత్తెదవా? ద్రౌపదిని విగతవస్త్రంజేయ వచ్చునంటివి. ఘోషయాత్రనెపమునఁ బాండవుల హింసింప దుర్యోధనునిఁ బురికొల్పితివి. అప్పుడీనీతు లేమైన”వనెను. అర్జునునకాసమయములన్నియు జ్ఞాపకమువచ్చి మహోగ్రహోదగ్రమూర్తియై రథచక్రమెత్తుకొనుచున్న కర్ణు నొకబాణముతో శిరశ్ఛేదముఁ జేసెను.

కర్ణార్జును లిటుపోరుచుండ భీముఁడర్జునునకు సాయము చేయ వచ్చుచుండెను. త్రోవలో దుశ్శాసనుఁడు వానికడ్డము వచ్చెను భీముఁడతనిగుఱ్ఱములఁగూల్చి సారథినిఁజంపి యాతనిం గ్రిందికిలాగెను వారిద్దఱుఁ గొంతవడిపోరిరి. దుశ్శాసనుఁడు క్రిందఁబడెను భీముఁడిదేసమయముగఁ దనకత్తితో వాని గుండెలలోఁబొడిచి, యాచేసినెత్తుటిం ద్రావి వానితలనఱికెను. యుధిష్ఠిరుఁడు శల్యునిఁజంపెను. ఇటులఁ బ్రధానయోధులందఱుఁ జచ్చిరంతఁ గౌరవసేన పరుఁవడమొదలుపెట్టెను. పాండవానీకము వారిని వెన్నంటి తఱిమెను. ఆసంకుల సంగ్రా

మమువ సంద అన్నిదిశలకుఁ బాఱిరి. యుయుత్సుఁడను నొకఁడు తక్క దుర్యోధనుని తమ్ములందఱు నంతమొందిరి. దుర్యోధనుఁడు రణరంగము వదలి తలదాచుకొన బరుగెత్తెను. నాఁటి సంగ్రామమునఁ గౌరవబలము పదునొకండక్షోహిణులలో నొక్క సైనికుఁడైన మిగులలేదు. కృపకృతవర్మాశ్వత్థామలు మాత్రము యుద్ధములోఁ దప్పించుకొనఁ గలిగిరి.

పదునారవ ప్రకరణము.

దుర్యోధను నంత్యదశ.

రణరంగమునుండి పాఱి దుర్యోధనుఁ డొంటరిగఁ జాలదూరము పోయెను. ప్రాణము లెంత తీపు! ఎప్పుడు నేనుఁగు నెక్కి కాని బయటికి రాని వాఁడు పరిచారకులు లేని దె కదలని వాఁడు వందిమాగధులు లేక యుండని వాఁడు నగధీశుఁడనిపించుకొనినవాఁడు నేఁ డా దుర్యోధనుఁడు క్షుద్రసర్పము మానవులఁ గాంచి కలుగు వెదకునట్లు మార్గమున ద్వైపాయనమను నొక మడువుఁ జూచి జలస్తంభవిద్యాశరణ్యుఁడై దానిలో దాగెను

దుర్యోధనుని కొఱకుఁ బాండవు లెంతయు వెదకిరి. ఎంత వెదకినను నతఁడు కనబడలేదు. యుధిష్ఠిరుఁడు వాఁ డెచ్చట నున్నదియుఁ గనుఁగొనిన వారికిఁ బెద్దబహుమానమిచ్చెదనని చాటించెను.

కృపకృతవర్మాశ్వత్థామలును దుర్యోధనుని వెదకుచుం డిరి. మఱియుఁ గ్రోధము నన్యాయముగఁ జంపిన పాంచాలుర యంతముఁ జూడ నశ్వత్థామ దీక్షవహించి యుండెను. వారును దిరిగితిరిగి ద్వైపాయన హ్రదముఁ జేరి "దుర్యోధనా" యనియనిన దుర్యోధనుఁడు లోపలినుండి పలికెను. వీరిమాటలనవిూపమునను పాండవసైనికులు కాహారార్థము నేఁటకు వచ్చిన కొందఱువిని భీమునితోఁ జెప్పిరి. భీముఁడు యుధిష్ఠిరునకుఁ జెప్పెను.

పాండవులంత ద్వైపాయనహ్రదమునకువచ్చిరి. యుధిష్ఠిరుఁడాతీరమున నిలిచి, దుర్యోధనుఁ బిలిచి, 'పౌరుషహీనముగ నిటులేలదాఁగెదవు? రమ్ము మాతో యుద్ధముచేయుము, చచ్చిన స్వర్గమనుభవించెదవు, బ్రతికిన సామ్రాజ్యమేలెద' వనెను. దుర్యోధనుఁడా మాటలువిని "యుధిష్ఠిరా! నాసహజన్ములందఱు మృతిఁబొందిరి. నాకు లేనిరాజ్యము నాకడవి వంటిది. నీవారందఱు క్షేమముగనున్నారు. ఈ రాజ్యము నీకిచ్చెద, నీవేయేలుము'' మనెను. యుధిష్ఠిరుఁడప్పుడు 'దుర్యోధనా! రాచపుట్టువుపుట్టి నీవలన దానము పట్టెదనా? యుద్ధమునకువచ్చినప్పుడు వీరందఱుఁ జచ్చెదరని తెలియదా? రమ్ము! మాలో నొకనితో ద్వంద్వయుద్ధము చేయుము. నీవుగెలిచిన రాజ్యమంతయుఁ గైకొనుము. మావాఁడు గెలిచిన మాకి'' మ్మనెను.

యుధిష్ఠిరుని ధర్మవాక్యముల కలఁగి దుర్యోధనుఁడు

నీటనుండి బయటికి వచ్చెను. వచ్చునప్పుడాతఁడు తనగదఁగూడ దెచ్చుకొనెను.

ఈవిధముగ నీటనుండివచ్చి యాతఁడు పాండవులతో శమంతపంచకమునకుఁబోయి యచ్చటఁ జిన్ననాఁటనుండియుఁ దనకసూయాస్పదుఁడైన భీమునిఁ దనతో గదాయుద్ధ మొనర్పుమనెను. అందఱు నందుసమ్మతించిరి. భీముఁడు దుర్యోధనునితోఁ దలపడెను. తక్కినవారందఱా చెఱువుల గట్టున వీరింజూచుచుఁ గూర్చుండిరి. బలరాముఁడు వీరి యుద్ధముఁ జూడం దపముమానివచ్చెను.

ఆశమంతపంచకమున భీమదుర్యోధనులు భీకరముగఁ బోరిరి. గదావిన్యాసమునఁ జిత్రములనేకములు చూపిరి. దుర్యోధనుని దెబ్బలకు భీముఁడడలిపడెను దెబ్బలకుఁజితికి వాని మేనినుండి రక్తధారలు గారుచుండెను. యుధిష్ఠిరుని గుండెలలో ఱాయిపడెను. అంత నర్జునుఁడు లేచి, "గెలుచును. మనభీముఁడే గెలుచు" నని తొడలుఁగొట్టెను. ఆచప్పుడువిని నంతనె భీమునకుఁ దానొనరించిన ప్రతిజ్ఞ జ్ఞాపకమువచ్చి దుర్యోధనుం దొడలపైఁ గొట్టుటకుసిదానించుచుండెను. ఆసమయమున దుర్యోధనుఁడు తన విరోధి శిరోధి నగిలింపఁ దటాలున నెగిరెను. ఆయెగురునప్పుడు వానితొడలు బయల్పడెను. భీముఁడు తిన్నఁగఁ దనగదతో వానిపై బెట్టెను. తొడలువిఱిగి దుర్యోధనుఁడు నేలఁగూలెను

నీటనుండి బయటికి వచ్చెను వచ్చునప్పుడాతఁడు తనగదఁగూడ తెచ్చుకొనెను.

ఈవిధముగ నీటనుండివచ్చి యాతఁడు పాండవులతో శమంతపంచకమునకుఁబోయి యచ్చట జిన్ననాఁటనుండియుఁ దనకసూయాస్పదుఁడైన భీమునిఁ దనతో గదాయుద్ధ మొనర్పుమనెను. అందఱు నందుకు సమ్మతించిరి. భీముఁడు దుర్యోధనునితోఁ దలపడెను. తక్కినవారందఱు చెఱువుల గట్టున వీరింజూచుచుఁ గూర్చుండిరి. బలరాముఁడు వీరి యుద్ధముఁ జూడం దపముమానివచ్చెను.

ఆశమంతపంచకమున భీమదుర్యోధనులు భీకరముగఁ బోరిరి. గదావిన్యాసములఁ జిత్రములనేకములు చూపిరి. దుర్యోధనుని దెబ్బలకు భీముఁడదరిపడెను దెబ్బలకుఁజితికి వాని మేనినుండి రక్తధారలు గారుచుండెను. యుధిష్ఠిరుని గుండెలలో తాయిపడెను. అంత కృష్ణుండు లేచి, "గెలుచును. మనభీముఁడే గెలుచు" నని తొడలుగొట్టెను. ఆచప్పుడువిని నంతనె భీమునకుఁ దానొనరించిన ప్రతిజ్ఞ జ్ఞాపకమువచ్చి దుర్యోధనుం దొడలపై గొట్టుటకు సంధానించుచుండెను. ఆసమయమున దుర్యోధనుఁడు తన విరోధి శిరోధి నగిలింపఁ దటాలున నెగిరెను. ఆయెగురునప్పుడు వానితొడలు బయల్పడెను. భీముఁడు తిన్నఁగఁ దనగదతో వానిపై బెట్టెను. తొడలువిఱిగి దుర్యోధనుఁడు నేలఁగూలెను

గదాయుద్ధమునఁ దొడలపైఁ గొట్టఁ గూడదు. ఈ శాస్త్రవిరుద్ధపని చేసిన భీముని జంపెదనని బలరాముఁడు ముందుపడి లేచెను. శ్రీకృష్ణుఁ డన్నను బాహువులఁ జుట్టి పట్టుకొని, భీముఁడు రాజసూయాహసనమునందు దుర్యోధనుతొడలు విఱుగఁగొట్టెదనని శపథము చేసెను. ఆప్రతిజ్ఞ నెఱవేర్చెనే కాని శాస్త్రవిరుద్ధముగఁ గొట్టలేదని తెలిపెను. బలరాముఁడును శాంతించెను. పాండవులు విజయోత్సాహమునఁ దమ శిబిరమున కేగిరి.

సాయంకాలమయ్యెను. చలిగాలి కొట్టుచుండెను. తొడలువిఱిగిపడియున్న దుర్యోధనుఁ డేకాకియై బాధవలన మూలుఁగుచుండెను. నక్కలు, తోడేళ్ళు వానిచుట్టుఁ జేరి వాని గాయముల నాకవలయునని మూఁజూచుచుండెను. ఎంతయో కష్టముతోడ దుర్యోధనుఁడు వానినాపుకొనుచుండెను. అంతలో నశ్వత్థామయుఁ గృపాచార్యకృతవర్మ లచ్చటకు వచ్చిరి. అశ్వత్థామ దుర్యోధనునిజూచి తనతండ్రిమరణముఁ దలఁచి మహాకోపముతోఁ బాండవుల శిక్షించెదనని బయలు దేరెను.

అతఁడటులఁ దిన్నగఁ బోయి యర్ధరాత్రమునఁ బాండవశిబిరముఁ జొచ్చెను. అందఱునిద్దురపోవుచుండిరి. అటులనిద్రించువారి నాతఁడు వరుసవరుసనఱికెను. ద్రౌపదీకుమారులైదుగురి నిఁజంపి ద్రుపదునిఖండించి ధృష్టద్యుమ్ను నతికౄరవధ చేసెను. పిమ్మట నింకను నేడ్వురఁ జంపి యాతఁడు దుర్యోధను దగ్గఱకుఁ బోయి

గదాయుద్ధమునఁ దొడలపైఁ గొట్టకూడదు. ఈ శాస్త్రవిరుద్ధపన్నునకు భీముని జంపెదనని బలరాముఁడు మండిపడి లేచెను. శ్రీకృష్ణుఁ డన్నను బాహువులఁజుట్టి పట్టుకొని, భీముఁడు రాజసభాసదనమున దుర్యోధనుతొడలు విఱుగఁగొట్టెదనని శపథము చేసెను. ఆప్రతిజ్ఞ నెరవేర్చనే కాని శాస్త్రవిరుద్ధముగఁ గొట్టలేదని తెలిపెను. బలరాముఁడును శాంతించెను. పాండవులు విజయోత్సాహమునఁ దమ శిబిరమున కేగిరి.

సాయంకాలమయ్యెను. చలిగాలి కొట్టుచుండెను. తొడలువిఱిగిపడియున్న దుర్యోధనుఁ డేకాకియై బాధవలన మూలుఁగుచుండెను. నక్కలు, తోడేళ్ళు వానిచుట్టుఁ జేరి వాని గాయముల నాకవలయునని మూఁజూచుచుండెను. ఎంతయో కష్టముగా దుర్యోధనుఁడు వానినాపుకొనుచుండెను. అంతలో నశ్వత్థామయుఁ గృపాచార్యకృతవర్మ లచ్చటకు వచ్చిరి. అశ్వత్థామ దుర్యోధనునిజూచి తనతండ్రిమరణముఁ దలఁచి మహాకోపముతోఁ బాండవుల శిక్షించెదనని బయలుదేరెను.

అతఁడటులఁదిన్నగఁబోయియర్థరాత్రమునఁబాండవశిబిరముఁజొచ్చెను. అందఱునిద్దురపోవుచుండిరి. అటులనిద్రించువారి నాతఁడుతరుసవరుసనఱికెను. ద్రౌపదీకుమారులైదుగురినిఁజంపి ద్రుపదుని ఖండించి ధృష్టద్యుమ్ను నతికౄరవధ చేసెను. పిమ్మట నింకన నేకుల జంపి యాతఁడు దుర్యోధను దగ్గఱకుఁబోయి

తాను జేసినదంతయు వానికిఁ జెప్పెను. దుర్యోధనుఁడు మిక్కిలి సంతోషించి "గురుకుమారా! నీవు నన్ను సంతోషపెట్టినట్లు భీష్ముఁడు ద్రోణుఁడుఁ గూడ సంతోషపెట్టలే"దని యంతలోనె ప్రాణములు వదలెను. అశ్వత్థామయు శాంతించి గంగాతీరమునఁ దపమొనరింపఁ బోయెను.

మఱునాఁడు పాండవులు తమ శిబిరముఁ జూచుకొనునంత నందఱుఁ జచ్చియుండిరి. ద్రౌపది తనకుమారులు చచ్చిరని విని పాండవులశ్వత్థామనుఁ జంపి వానిశిరోరత్నముఁ దెచ్చినఁగాని తానగ్నిప్రవేశము చేసెదనని ప్రతిజ్ఞ చేసెను. కావున మిగిలినబలములతో నర్జునుఁడు గంగాతీరమునకుఁ బోయి యచ్చటఁ దపమొనరించుచున్న యశ్వత్థామంగాంచి, "యీ దొంగజపములకేమి లే! రమ్మని" కవ్వించెను. అంత నశ్వత్థామయు లేచి శరాసనము ధరించి సైన్యమంతయు బెదరునట్లు పోరెను. అర్జునుఁడు నశ్వత్థామయుఁ జివరకొక మహాస్త్రమొకరిపై నొకరు వైచికొనిరి. ఇద్దఱుఁ జచ్చునట్లుండెను. అప్పుడు నారదుఁడును, వ్యాసుఁడును వచ్చి వారిని దమయస్త్రములనుపసంహరింపుఁడనిరి. అర్జునుఁ డుపసంహరించెనుగాని యశ్వత్థామయట్లుఁ జేయశక్తిచాలక దానిం బాండవాంగనాగర్భములకుఁ ద్రిప్పెను. అంత శ్రీకృష్ణుఁడు "గురునందనా! నీవందఱగర్భములు నిర్మూలము చేసినను నేనొక్కనిబ్రతికించితిని. నీవీశిశుహత్య చేసినాఁడవు గావున మూఁడువేలేండ్లు దిక్కుమాలిపరిభ్రమింపుము"ని శపించెను. అశ్వత్థామయుఁ

దన పరాజయ మొప్పుకొని శిరోరత్నము నిచ్చెను. అది చూచి ద్రౌపది తనప్రతిజ్ఞ మానుకొనెను.

యుద్ధమింతటు ముగిసెను. దుర్యోధనాదికుమారులు చచ్చిరని విని ధృతరాష్ట్రుఁడు మిక్కిలి శోకించెను. గాంధారి మొదలగు నంతఃపురకాంతలుఁ గరుణాకారులై మందిరమంత యు దుఃఖార్ణవముల మాఱుమ్రోగునటుల నేడ్చిరి. అంత ధృతరాష్ట్రుఁడు గాంధారియుఁ గోడండ్రును శోకార్ణవములతో మలినపరిధానములతో విముక్తవేణీభారములతోఁ దన వెంట రా మృతబంధుజనుల కంత్యసంస్కారము లొనరింప నాహవ భూమికి బయలుదేరెను. నాఁడు మహాపతివ్రత ద్రౌపదిపడిన యుసురిట్లు పరిణమించెను.

శ్రీకృష్ణుఁడును పాండవులు నతనిఁజూడఁబోయిరి. యుధిష్ఠిరునిఁ గౌఁగిలించుకొని ధృతరాష్ట్రుఁడేడ్చెను. తర్వాత నాముసలిరాజు భీముఁడెక్కడయని యడిగెను. శ్రీకృష్ణుఁడాతని తొందరఁజూచి యినుపబొమ్మ నొకదాని నచ్చటఁబెట్టించెను. ధృతరాష్ట్రుఁడును వచ్చి దానినిగట్టిగఁ గౌఁగిలించుకొనెను. ఆ నందిటిబల మేమొకాని యినుము తుత్తుమురయ్యెను. ధృత రాష్ట్రుఁడామహాప్రయత్నమున నామ్మసిలి భీముఁడుచచ్చెనని తలఁచి "హా! భీమసేనా"-యని నేలఁబడెను. కొంతవడి కాతఁడు లేచెను. అంత శ్రీకృష్ణుఁడు "రాజా! నీకింతమోహ మేల? నీకుమారుని దుర్ణయమున నింత పుట్టినది" యనెను. ధృతరాష్ట్రుఁడామాటలువిని నేను పుత్రశోకప్రమాదమునఁ

బడి యిటులఁ జేసితి. నేనొనర్చినది తప్పు. నన్ను క్షమింపవలయు ననెను. అతని దైన్యమును జూచి యుధిష్ఠిరుఁడు మిగుల దయా సంచలితమానసుఁడయ్యెను. పిమ్మట వారుచితరీతి సంగ్రామమునఁ జచ్చిన బంధుజనులకుఁ బారలౌకికక్రియలొనర్చిరి.

అంత దుర్యోధనాదికుమారులను నిహాపములొనఁగు నవసరమున గాంధారి మహాశోకరోషరసావేశకలుషితాంతరంగముతోఁ దన నేత్రపట్టము నొకయింత పైకిఁబట్టి పాండవవిజయసంధాత కావున శ్రీకృష్ణుని నిలువున దహింపఁ దలఁచి యతనిపాదములపైఁ దన కన్నుల నిల్పెను. అంతలో నామె పతివ్రతాగ్నితేజమునఁ బాదములు చుఱుక్కుమన శ్రీకృష్ణుడు వెనుకకు లాగికొని "తల్లీ! శ్రీవ్యాసమహర్షి సముఖమున నీకుమారుఁడొల్లుపత్రి న్రింపెనో తలఁచుకొను"మనెను. గాంధారియు నద్దికొని "కృష్ణా! నీవు సమర్థుడవయ్యు మావంశము వారిపోరు మాన్పక చూచుచు నూరకుంటివి. కావున నీ వంశమువారు నీకుతె యొండొరులఁ జంపికొనుచుండఁ జూచుచు నేమియుఁ జేయలేక పోయెదవు కాక. నేటినుండి ముప్పదియాఱవయేట నీవరణ్యమున దిక్కుమాలి చత్తువు గాక" యని శపించెను.

పదునేడవప్రకరణము.

వెద్దల పరమపదప్రాప్తి.

దుర్యోధనాదికుమారులకు నర్వబంధువులకుఁ బరలోక క్రియలుచేసిన తర్వాతఁ బాండవులు ధృతరాష్ట్రునితో హస్తినాపురమునకు వచ్చిరి. అచ్చట శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్ర విదుర కృపాచార్య సమక్షమున ధర్మరాజునకుఁ బట్టాభిషేకముచేసెను. పాండవులును ధృతరాష్ట్రునియందనురాగము గలిగి యతఁడు పుత్రశోకము మఱచునట్లుఁ బ్రవర్తించుచుండిరి.

యుద్ధరంగమునఁ బడియున్న భీష్ముఁడింకనుఁ జావలేదు శ్రీకృష్ణుఁడొకనాఁడు ధర్మరాజుం జూచి «భీష్ముఁడుమహాజ్ఞానసంపన్నుఁడు. అతఁడుపోయిన నతనిజ్ఞానమంతరించును. కావున నాతని నాశ్రయించి నీవాజ్ఞానము సంపాదింపుమనెను. ధర్మరాజుం దనతాత నాశ్రయించి యేఁబదియాఱుదినములాతని ధర్మోపన్యాసములువినెను. అంత నుత్తరాయణమువచ్చెను. భీష్ముఁడు ప్రాణములువదలెను. ధృతరాష్ట్రుఁడతని కుచితవిధములనసేకదానధర్మములతోఁ బరలోక విధులొనర్చెను.

భీష్మనిర్యాణానంతరము ధర్మనందనుఁడు పదునైదేండ్లు ప్రజాపాలనము జేసెను. అతని రాజ్యమున నీతిబాధలనల్లయక ప్రజలు సుఖించుచుండిరి.

ధృతరాష్ట్రుని క్షేమమును లోపము లేక దినము లేగుచుండెను. యుధిష్ఠిరుఁ డొనరించు ప్రతిపత్తిచే ధృతరాష్ట్రునకుఁ బుత్రులు లేని విచారము కొంత యుపశమించెను. కాని భీమునకు మాత్రము పెదతండ్రియందు కోపము శాంతింప లేదు. యుధిష్ఠిరుఁ డున్నపుడు మాటాడక పోయిన నాతని వెనుక నంధభూపతి నేడైన వినునట్లు వాఁడు "నన్ను జంపఁ దలఁచి నా భార్య నవమానించి యడవులకుఁ బంపి నన్నేక బాధలు పెట్టినవ్వా డని నేనెట్లు మఱవఁగలను? నాకష్టములన్నిటిఁ బెట్టిన" వనుచుండెడి వాఁడు. ధృతరాష్ట్రుఁడీమాటలాకింత కతనముగఁ దోఁచుచుండెను.

అదియుఁగాక వార్ధకమున నరణ్యమునఁ గాలక్షేపము చేయుట పూర్వరాజ భూపాలుర కాచారము! కావున ధృతరాష్ట్రుఁడరణ్యమున వానప్రస్థాశ్రమమునఁ గాలక్షేపముఁ జేయఁ దలఁచి తనకోర్కె ధర్మజునకుఁ జెప్పెను. ధర్మజుఁడాతని వయస్సును, గ్రుడ్డితనముఁ దలఁచి యరణ్యవాసము వలదని వేఁడుకొనెను. కాని ధృతరాష్ట్రుఁడు తినవ్రానిక మానసందునఁ దుదకునమ్మతించెను. అప్పుడాయంధభూపతి పురవాసులందఱిఁ బిలిపించి యొక పెద్దసభ చేసి తన యభిప్రాయము సభాసదుల కెఱిఁగించెను. ఆసభయందు పురవాసులపక్షమున శంభుఁడను నొక బ్రాహ్మణుఁడు వచ్చి "ధృతరాష్ట్రుని యందు మాకందఱకు ననురాగమే కాని మఱియొకటి లేదు. ఆయన ప్రభుత్వమున సుఖముగ నుంటిమి. కురుక్షేత్రయుద్ధ మాయన కేమియు చెలి

యదు. ఆయన కే పాపమును లేదు. వానప్రస్థాశ్రమమున నాయు
న కతఁడు పుణ్యలోకము ప్రాప్తించుఁగాక" యని యుపన్యసిం
చెను. ధృతరాష్ట్రుఁడు నొకపూర్ణిమనాఁడు కడసారిగ మృతి
బంధుజనులకందఱకుఁ దిలోదకము లిచ్చి గోదాన భూదాన హి
రణ్యదానములు చేసి యరణ్యమునకుఁ బోయెను. అతనితో
గాంధారియుఁ గుంతియు సంజయుఁడును విదురుఁడును గూడ నేగిరి.

అటులఁ జని వారు కురుక్షేత్రసమీపమున శతయూపుఁడ
ను నొకరాజర్షి యాశ్రమమునకుఁ బోయి యచ్చట వన్యఫ
లాశనులై తప మొనరించుచుండిరి. కొన్నిమాసములైన పిమ్మ
ట ధర్మరాజు వారిం జూడఁబోయెను. అతఁడు వచ్చునంతకు వి
దురుఁ డవసానావస్థయందుండెను. ధర్మరాజుం జూచినంతనె
విదురుఁడు దూరముగఁ బరువెత్తెను. ధర్మజుఁడు నాతని వెంబ
డించెను. తుదకతఁడొక చెట్టునకుఁ జేరఁబడి నిలిచెను. అంత వాని
శరీరమునుండి దివ్యతేజ మొకటి ధర్మజుని జేరెను. విదురుని
శరీరము నేలఁ బడెను. ధృతరాష్ట్రాదులు విదురునకుఁ బర
లోకక్రియలు చేసిరి. ధర్మరాజు హస్తినాపురమునకుఁ బో
యెను. ధర్మరాజు హస్తినాపురమునకుఁ బోయిన తరువాత
ధృతరాష్ట్రుఁడు తక్కినవారును గంగాద్వారమునకుఁ జనిరి. అ
చ్చట వారుకొంత కాలము నిలచిరి. పిమ్మట కురుక్షేత్రమునకుఁ
బ్రయాణమై వచ్చుచుండిరి. మార్గమందొకనాఁడు పెనుగాలి
వీచి యడవి యంటుకొనెను. నిరంతరోపవాసములఁ గృశించియు
న్న వా రాయగ్నినుండి వెలువడ నేరక యొకచోఁ గూర్చుండి

అర్జునుఁ డాయాదవాంగనలతోఁ గొంతదూరము పోవ నచ్చటఁ గొందఱు కిరాతు లతని నడ్డగించి స్త్రీలఁ జెఱపట్టిరి. అర్జునుడు దస్యులఁ జంపఁదలఁచి గాండీవ మెత్తెను గాని దాని ని వంపఁజాలఁడయ్యె. అకటా! కాలమహిమ! వార్ధకమున వా నిబల మంతయు నశించెను. తన్ను శరణుజొచ్చినయాఁడువారి నాతఁడు రక్షింపలేక పోయెను.

చోరు లెత్తుకొనిపోవ మిగిలినవారితో నతఁడు హస్తి నాపురసమీపమునకు వచ్చెను అచ్చట నతనికి వ్యాసుఁ డెదు రయ్యెను. అతఁ డామునికిఁ దనకుఁ గలిగినపరాభవము చెప్పుకొని విలపించెను. వ్యాసుఁ డాతని విచారము గాంచి కుమారా! మీ రొకనిమిత్తము భూలోకమున నవతరించి నారు. మీరు చేయఁదగిన చర్యపూర్తియైనది. ఇక మీరు సన్యసింపవలయు" ననెను.

హస్తినాపురమునకు వచ్చి యర్జునుఁ డామునిమాట లన్నతోఁ జెప్పెను. యుధిష్ఠిరుఁ డామాటలు విని యాశ్రమ వాసము చేయఁదలఁచి తనయభిప్రాయము భీమాదులకుఁ జెప్పెను. వారు నతని ననుగమింపఁ గృతనిశ్చయులైరి.

వెనుక నశ్వత్థామ పాండవనారీగర్భములు హరించె ననియుఁ గృష్ణుఁ డం దొకకాంతగర్భము గాఁచెద నని ప్రతి జ్ఞ చేసె ననియు వింటిమి. పిమ్మట నొకరితరువాత నొకరు పాండవకాంతలు ప్రసవించి మృతశిశువులఁ గనిరి. అభిమన్యు నిభార్య యగు నుత్తరయు నొకమృతశిశువుం గనెను. కృష్ణు

డాకుమారినిఁ బునర్జీవితుం జేసెను. వాఁడిప్పుడు యౌవనము వచ్చి యౌవరాజ్యాభిషేకమునకు సిద్ధముగ నుండె వాఁడె పరీక్షిత్తుఁడు.

యుధిష్ఠిరుడు తానరణ్యమునకుఁ బోవఁదలఁచెను గాన రాజ్యమంతయు నభిమన్యుకుమారున కిచ్చెను. వానికిఁ గృపాచార్యు నాచార్యునిఁ జేసెను. యుయుత్సునకు సైన్యాధిపత్య మిచ్చెను. ఇంద్రప్రస్థభాగము వజ్రుఁ డనుయాదవున కిచ్చి వానిని యాదవాంగనలందఱిఁ గాపాడ నాజ్ఞాపించెను. అంత నొకసుముహూర్తమున ధౌమ్యాది బ్రాహ్మణులకనంతదక్షిణ లిచ్చి, గార్హస్థ్యాగ్న్యుద్వాసనముఁ జేసి యరణ్యమునకు బ్రయాణమయ్యెను. భీమార్జునకులసహదేవులును ద్రౌపదియు నతని వెంట వచ్చిరి.

హస్తినాపురము వదలి వెడలునపుడు పరీక్షితుఁడును బురవాసులు వారలఁ గొంతదూరము సాగనంపి తమతమ యిండ్లకుఁ బోయిరి పురవాసులందఱుఁ జనినపిమ్మట వారితో వచ్చినసారమేయ మొకటి పాండవులవెంటఁబడి కొట్టినను బోకుండెను. ధర్మరాజు తనతమ్ములతో దానిఁ గొట్టవల దని "యిది మనల నాశ్రయించి వచ్చుచున్నది. రానిండనెను" ఇటుల వారు తూర్పుగఁ బోయి సముద్రతీరమునకు వచ్చిరి. ఒక నాఁ డచ్చట వారి కొకదివ్యతేజము ప్రత్యక్షమై యంభోద మహారవగంభీరవాక్యముల వారాశితరంగగర్జాయమానవచో గుంభనముల "నర్జునా! నేనగ్నిదేవుఁడను. వెనుక ఖాండవ

దహనావసరమున నీ కిచ్చినవిల్లును దొనలు వరుణదేవునివి. వాని నొప్పగింపు' మనెను. అర్జునుఁ డాదేవుని యాజ్ఞఁ జేకొని గాండీవము గిరగిరఁ ద్రిప్పి వార్ధిలోనికి వీచెను. అప్పుడు సాముద్రగహ్వరముల నివసించియున్న వరుణుఁడు తనబాహువు లెత్తి దాని నందుకొనెను. ఇటు లఱువదియైదేండ్లు పార్థుని బాహువుల నంటుకొనియున్న యాదివ్యశరాసన మంతర్ధానము చెందెను.

పాండవు లప్పటనుండి కడలి పశ్చిమతీర్థయాత్రలు సేవించి హిమాలయాభిముఖముగ నడచిరి. ఆకాశము గొడుగుగా నలరు నాహిమాలయపర్వతముల నతిక్లేశమున దాఁటి యావల నున్న మరుభూమినిఁ గడచి, మేరుపర్వతముఁ జేరిరి. దాని చుట్టుఁ బరమమునులనేకులు తపము చేయుచుండిరి. దాని శిఖరముననే దేవతలు నివసింతురు. వా రామునులను దాఁటి తిరిగిచూడక పర్వతము నెక్కసాగిరి. కొంతదూర మరుగునంతలో ద్రౌపది నేలఁ గూలెను. భీముఁ డది చూచి "యన్నా! ద్రౌపది నేలఁ గూలినది. ఇది మహాపతివ్రత. ఏమిపాపము చేసిన" దనెను. యుధిష్ఠిరుఁడు తిరిగి చూడక, "భర్త లందఱి నర్జునునందు దీని కభిమాన మెక్కువ. ఆదోషమున నిది చచ్చిన" దనెను. మఱియుఁ గొంత పోవ సహదేవుఁ డాపర్వతకర్కశప్రదేశమున జాఱెను, భీముఁడు విచారముతో "యన్నా! సహదేవుఁడు దివ్యజ్ఞానయుతుఁడు. వీఁ డేలపడె" ననెను. యుధిష్ఠిరుఁ డెప్పటివలెనే నడచుచు, "వాని కదే గర్వము. ప్రపంచమునఁ

దనయంతటి జ్ఞానసంపన్నుఁడు లేఁ డనుకొనుచుండును. ఆపాప
మున వీఁడు కూలె" ననెను. ఇఁకఁ గొంతదూర మేగిన తర్వాత
నకులుఁడు క్రిందఁబడెను. భీముఁడు కన్నీళ్లు నించుచు, "యన్నా!
నకులుఁడును బడినాఁడేమి" యనెను. యుధిష్ఠిరుఁడు "వీనికిఁ
దనయంత యందమైనవాఁడు లే డని గర్వము. దానివలన
వీఁడు చచ్చె" ననెను, పిమ్మట వా రెప్పటివలెనె నడువసాగిరి.
మఱికొంతనడిక నర్జునుఁడు పడెను. భీమునికి గుండె పగిలిన ట్ల
య్యెను. "అన్నా! మనయర్జునుఁ డేమితప్పు చేసెను? ఇటులఁ
గూలినాఁ" డనెను. యుధిష్ఠిరుఁడు వీనికిఁ దనయంతటి విలుకాఁ
డు లేఁ డని గర్వము. కౌరవబలమంతయు నొకదినమునఁ జం
పెద నని చెప్పి యటులఁ జేయలేకపోయెను, ఆదోషమున వీఁ
డు చచ్చె" ననెను. ఇంకను గొంతదూరము పోవునరికి భీముఁ
డు క్రిందఁబడెను. అటులఁబడి యాతఁడు దైన్యమున నన్నను
జూచి "యన్నా! నే నేమి తప్పుచేసితి" ననెను. యుధిష్ఠిరుఁడు
"భీమసేనా! నీవు భోజనప్రియుఁడ వయ్యు నితరులకుఁ బెట్టవల
యు నని యెన్నఁడు ననుకొనలేదు. ఆ దోషమున నీవు కూలితి"
వనెను.

ఇటుల భార్యాసహోదరవిహీనుఁడై ధర్మరాజు సార
మేయద్వితీయుఁ డగుచు మేరుశిఖర మెక్కఁ దొడఁగెను. అం
తలో నింద్రుఁడు ధగధగాయమాన విమాన మెక్కి యతని
యెదుటఁ గానిపించి, "ధర్మనందనా! నిన్ను స్వర్గమునకుఁ గొని
పోవ వచ్చితిని. విమాన మెక్కు" మనెను. ధర్మరాజు "ఇంద్రా!

ముందఱఁ దమస్వల్పపుణ్యము స్వర్గమున ననుభవించి నరకము నకుఁ బోయెదరు. నీ వారన్నో యల్పపాపముల ముం దనుభ వించి పిమ్మట శాశ్వతస్వర్గ మనుభవించెదరు. రాజులం [illegible] నెంతపుణ్యశాలులైన నరకముఁ జూడక తప్పదు కావు [illegible] నిచ్చట కీమిష చేసిపంపితిని రమ్ము. ఇఁక స్వర్గమున నీబంధు లందఱితోఁ సుఖించెదవు. ముం దీమందాకినియం దవగా[illegible] మొనరింపు మనెను. ధర్మరాజును సంతోషించి [illegible] మున స్నానముచేసెను. తోడనె యాతని కీమ[illegible] వదలి దివ్యరూపము వచ్చెను. అంత నతఁ డను[illegible] భార్యతోడ నింద్రునిరథ మెక్కి స్వర్గమునకుఁ [illegible] ట బాండురాజుఁ గుంతీమాద్రీసమేతుఁడై [illegible] సనమున నుండెను. భీష్ముఁడు వసువులతోఁ [illegible] మన్యుఁడు చంద్రునిచెంతఁ బ్రకాశవంతుఁడై [illegible] గంధర్వులతోఁ గలసి ధృతరాష్ట్రుఁడు కన[illegible] సేవ్యమానుఁడై దుర్యోధనుఁడు తనసహ[illegible] వద సౌమ్యాకృతితో రాజిల్లెను. కర్ణు డాదిత[illegible] సూర్యునివలె వెలుఁగుచుండెను మఱి [illegible]రవపాం డవవీరు లందఱుఁ దనుతమ క్రూర[illegible] లుజ్జగించి, ద్వంద్వాభావదివ్యాకృతులతో నందు [illegible] ఁడవులు నక్షత్రములలో నక్షత్రములు గలసి [illegible] లఁ గలసి వెలుఁగొందిరి.

శ్రీ బాలభారతము సర్వము [illegible]